మా కలం - సామాన్యుడి బలం
# నంది పత్రిక
జాతీయ తెలుగు దిన పత్రిక
GSTIN 37AMRPM5719R1ZX
RNI-APTEL/2023/88162
ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 36 | గురువారం 05 - 02 -2026 | పేజీలు : 12 | వెల-3



## హిందూ ద్రోహి వైసీపీ..

జనసేన నేత నాగబాబు కీలక వ్యాఖ్యలు



## బిజెపి అభ్యర్థులకు బూస్ట్

### ప్రచారం చేయనున్న పవన్ కళ్యాణ్



2లో

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ త్వరలో తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. ఈనెల 7,8 తేదీల్లో బీజేపీకి మద్దతుగా పవన్ ప్రచారం చేయనున్నారు. ఈ మేరకు బిజెపి నేతలకు హామీ ఇచ్చారు. మంగళవారం కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ తెలంగాణ శాఖ


# రాష్ట్రంలో జంగిల్ రాజ్యం నడుస్తోంది

2లో

- అంబటి, జోగి రమేష్ ఇళ్లపై దాడులే నిదర్శనం
- ఏడాదిన్నర కాలంగా ప్రజలను మభ్యపెడుతున్న బాబు
- తిరుమల నెయ్యిలో జంతువు కొవ్వు అంటూ దుష్ప్రచారం
- దేవుడంటే భయం, భక్తి లేకుండా రాజకీయాలు
- కులమతాలను రెచ్చగొట్టేలా ఫ్లెక్సీల ఏర్పాటు అభ్యంతరకరం
- అంబటి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ సీఎం జగన్



సీఎం చంద్రబాబు ఏడాదిన్నరగా కావాలనే ప్రజలను మభ్యపెట్టే కార్యక్రమం చేపట్టారని సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మండిపడ్డారు. తిరుమల లడ్డు నెయ్యిలో జంతువుల కొవ్వు ఉందని రకరకాలుగా ప్రచారం చేశారని, చివరికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా అసత్య ప్రచారం చేశారని అసహనం వ్యక్తం చేశారు. దేవుడంటే ఏమాత్రం భయం, భక్తి లేకుండా రాజకీయాలు చేశారని ఫైర్ అయ్యారు. అంబటి రాంబాబు, జోగి రమేష్, విడదల రజని మీద దాడులు చేశారని.. వారు చేసిన తప్పేంటి? అని ప్రశ్నించారు. ఇదే ప్రభుత్వం ఎప్పుడూ ఉండదని, వచ్చే మూడేళ్లలో తమ ప్రభుత్వం వస్తుందని వైఎస్ జగన్ అన్నారు. టీడీపీ నేతల దాడిలో ధ్వంసమైన మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటికి వెళ్లి.. ఆయన కుటుంబ సభ్యులను జగన్ పరామర్శించారు.వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ? 'రాష్ట్రంలో జంగిల్ రాజ్యం నడుస్తుంది. భయానక వాతావరణంలో పాలన జరుగుతుంది. అంబటి, జోగి రమేష్ ఇళ్లపై దాడులు చూస్తే జంజిల్ రాజ్యం ఏ స్థాయిలో ఉందో తెలుస్తుంది. అంబటి, జోగి, కాకాణిలు చేసిన తప్పేంటి?. ప్రశ్నిస్తున్నారని మా వాళ్ళపై దాడులు చేస్తున్నారు. సీఎం చంద్రబాబు కుట్ర పూరితంగా జంతువుల కొవ్వు అని తప్పుడు ప్రచారం చేసాడు. ఆవు, పంది, చేప కొవ్వు అంటూ ఉద్దేశ్య పూర్వకాలంగా దేవుడి ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేసారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ గారికి దేవుడంటే భయం భక్తి లేవు. దుర్మార్గంగా తప్పుడు ప్రచారం చేశారు. కేంద్ర ల్యాబ్లు ఎలాంటి జంతువుల కొవ్వు లేదని రిపోర్ట్ ఇచ్చాయి.



## ఐదు నిముషాలకే లోక్‌సభ వాయిదా

- నరవణె పుస్తకంపై భయపడుతున్న ప్రభుత్వం
- కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ విమర్శలు

2లో

# చంద్రబాబుతో పవన్ కళ్యాణ్ భేటీ

2లో

- తాజా రాజకీయ పరిస్థితులపై సుదీర్ఘంగా చర్చ
- వైకాపా కుట్ర రాజకీయాలను తిప్పికొట్టడంపై దృష్టి



# ఆర్థిక నష్టాల నుంచి బయటపడుతున్న విశాఖ స్టీల్



### ప్లాంట్‌ను మరింత బలోపేతం చేసేందుకు సహకారం ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం చంద్రబాబు

ఆర్థికంగా నష్టాల నుంచి లాభాల వైపు విశాఖ స్టీల్ ఉత్పత్తి సాధిస్తున్నదని సిఎం చంద్రబాబు అన్నారు. అన్ని విభాగాల్లో కొత్త విధానాలు ప్రవేశ పెట్టి ప్లాంట్ ను మరింత బలోపేతం చేయాలని సీఎం సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి విశాఖ ఉక్కుకు పూర్తి స్థాయి సహాయ సహకారాలు

ఉంటాయని హామీ ఇచ్చారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పురోగతిపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బుధవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష

# ముస్లింల ఓట్ల కోసం కాంగ్రెస్ ఆరాటం



- ఎస్సీఎస్టీ నిధులు మైనార్టీలకు బదలాయింపు
- నిజాం నిరంకుశంపై అంకుశం దింపిన గడ్డ
- ఎన్నికల హామీలను తుంగలో తొక్కిన సిఎం రేవంత్
- మహబూబ్‌నగర్ ప్రచారంలో బిజెపి అధ్యక్షుడు నితిన్ నబిన్

2లో

తెలంగాణలో రాజకీయాలు చాలా దయనీయంగా ఉన్నాయని.. మనదేశ సంస్కృతి సంప్రదాయాలపై సీఎం రేవంత్ రెడ్డి దాడి చేస్తున్నారని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సిన్హా విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ పార్టీ అంటే ముస్లింల పార్టీ అని స్వయంగా ముఖ్యమంత్రే ప్రకటించారని గుర్తు చేశారు. బుధవారం నాడు మహబూబ్ నగర్‌లోని ఎంవిఎస్ కాలేజీ

# కేసీఆర్.. నువ్వెలా జాతిపిత అవుతావు?

- పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని దోచుకున్నారని మండిపాటు
- మొగుడు పెళ్లాం మాట్లాడుకున్నా ఫోన్ ట్యాపింగ్ చేశారని ఆగ్రహం
- బీఆర్ఎస్ నాయకులు దోపిడీదారులు అంటూ విమర్శలు

2లో



"భార్యాభర్తలు మాట్లాడుకుంటే దొంగచాటుగా విన్న సన్నాసివి, నువ్వెలా జాతిపిత అవుతావు?" అని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ కేసును ఉద్దేశించి ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడలో బుధవారం జరిగిన 'ప్రజా పాలన ప్రగతిబాట' భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా కేసీఆర్ కుటుంబంపై, బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు.

# మణిపూర్ సిఎంగా యమునాం ఖేమ్‌చంద్ ప్రమాణం

మణిపూర్ ముఖ్యమంత్రిగా యుమునాం ఖేమ్‌చంద్ సింగ్ ప్రమాణ స్వీకారం చేశారు. బుధవారం నాడు రాజధాని ఇంఫాల్‌లోని రాజ్‌భవన్‌లో ముఖ్యమంత్రిగా ఖేమ్‌చంద్ సింగ్ చేత..



2లో

# బడ్జెట్ కసరత్తులో ఆర్థిక మంత్రి పయ్యావుల



2లో

- వివిధ శాఖల అధికారులతో ప్రీ-బడ్జెట్ సమాలోచనలు
- ఐదుశాఖలకు చెందిన మంత్రులతో రసు భేటీలు
- 14న బడ్జెట్ సమర్పణకు ముమ్మరంగా కసరత్తు

ఈనెల 14వ తేదీన 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్‌ను మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ కసరత్తు ముమ్మరంగా సాగుతోంది. ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ నేతృత్వంలో ఆ శాఖ అధికారులు ఈ పక్రియను వేగవంతం చేశారు. బడ్జెట్ కసరత్తులో భాగంగా ఆర్థిక మంత్రి వరుసగా ప్రీ-బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు ఐదు శాఖలకు చెందిన మంత్రులతో సమావేశాలు పూర్తయ్యాయి. మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, గొట్టిపాటి రవి కుమార్, నిమ్మల రామానాయుడు, అచ్చెన్నాయుడు,

# చంద్రబాబుతో పవన్ కళ్యాణ్ భేటీ

ఏపీ సీఎం చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ భేటీ ముగిసింది. సుమారు రెండున్నర గంటలపాటు వారిద్దరూ సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో చోటుచేసుకుంటున్న తాజా రాజకీయ పరిణామాలపై చంద్రబాబు, పవన్ మధ్య ప్రధానంగా చర్చ జరిగినట్లు సమాచారం. కుల రాజకీయాలను వైకాపా రెచ్చగొడుతోందని.. ఆ కుట్రలను ఎదుర్కొనేందుకు, ఆ పార్టీ ట్రాప్‌లో పడకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని నేతలిద్దరూ నిర్ణయానికి వచ్చారు. దీనికోసం అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించారు. కిందిస్థాయిలో తెదేపా, జనసేన క్యాడర్ మధ్య చిచ్చుపెట్టేలా వైకాపా చేస్తున్న కుట్రలకు చెక్ పెట్టేలా పలు నిర్ణయాలు తీసుకున్నట్లు సమాచారం. త్వరలో ఖాళీ కానున్న 4 రాజ్యసభ స్థానాలపైనా చంద్రబాబు, పవన్ ప్రాథమికంగా చర్చించినట్లు తెలుస్తోంది. పెండింగ్‌లో ఉన్న నామినేటెడ్ పదవుల భర్తీపైనా సమావేశంలో చర్చ జరిగినట్లు సమాచారం. బుధవారం ఉదయం సీఎం నివాసానికి చేరుకున్నాక ఇద్దరి మధ్య సమావేశం మొదలైంది. ప్రస్తుత రాజకీయ పరిణామాలు, సున్నితమైన అంశాలపై విపక్షం రెచ్చగొట్టే ప్రయాత్నాలు, తదితర అంశాలపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. అలాగే రాజ్యసభ ఎన్నికలు, నియామక పదవులు, కూటమి పక్షాల సమన్వయం, వైసీపీ విషప్రచారాన్ని తిప్పికొట్టడంపై చర్చించనున్నట్లు సమాచారం.తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారంపై ఈ సమావేశంలో చర్చ జరుగనున్నట్లు తెలుస్తోంది. తిరుమలకు ప్రపంచవ్యాప్తంగా భక్తులు ఉన్న నేపథ్యంలో.. వారి మనోభావాలను గౌరవించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఎన్‌డీడీబీ ఇచ్చిన నివేదిక ఆధారంగానే గతంలో సీఎం మాట్లాడటం, విచారణకు ఆదేశించడం, అలాగే ఈ అంశంపై సుప్రీం కోర్టుకు పలువురు వెళ్లగా సీబీఐ నేతృత్వంలో సిట్ ఏర్పాటై ఈ వ్యవహారంపై విచారించడం జరిగింది. నెయ్యి కల్తీ జరగడం వాస్తవమని తేలడంతో.. ఇందులో ఎవరు సూత్రధారులు అనేదానిపై కేబినెట్‌లో చర్చించడంతో పాటూ కల్తీకి ఆస్కారం ఇచ్చిన వారంతా బాధ్యులే అని సమావేశంలో నిర్ణయించినట్లు సమాచారం.

## ఆర్థిక నష్టాల నుంచి బయటపడుతున్న విశాఖ స్టీల్

నిర్వహించారు. కేంద్ర స్టీల్ సెక్రటరీ సందీప్ పౌండ్రిక్, వైజాగ్ స్టీల్ ప్లాంట్ సీఎండీ మనీష్ రాజ్ గుప్తా, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే విజయానంద్, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. విశాఖ ఉక్కు ఉత్పత్తిని పెంచేందుకు సహకరించిన యాజమాన్యం, కార్మికులు, ప్రభుత్వ అధికారులకు సీఎం అభినందనలు తెలిపారు. 2024-25 సెకండ్ క్వార్టర్ లో కేవలం రోజుకు 9,215 టన్నుల మాత్రమే ఉత్పత్తి చేసిన విశాఖ ఉక్కు మూడు బ్లాస్ట్ ఫర్నేస్ లు పనిచేస్తుండడంతో హాట్ మెటల్ ప్రొడక్షన్ లో రోజుకు 19,401 టన్నుల ఉక్కు ఉత్పత్తి కి చేరుకుంది.

## మణిపూర్ సిఎంగా యమునాం ఖేమ్‌చంద్ ప్రమాణం

ఆ రాష్ట్ర గవర్నర్ అజయ్ కుమార్ భల్లా ప్రమాణ స్వీకారం చేయించారు. బీజేపీ ఎమ్మెల్యే నెమ్చా కిప్‌జెన్, నాగా పీపుల్స్ ఫ్రంట్ ఎమ్మెల్యే ఎల్.డిఖో డిప్యూటీ సీఎంలుగా ప్రమాణ స్వీకారం చేశారు. గతేడాది మణిపూర్‌లో విధించిన రాష్ట్రపతి పాలనను ఇవాళ(ఫిబ్రవరి 04న) ఎత్తివేస్తూ రాష్ట్రపతి ఆదేశాలు జారీ చేశారు. ఆ వెంటనే ముఖ్యమంత్రిగా యుమునాం ప్రమాణ స్వీకారం చేశారు. కాగా, బీజేపీ శాసనసభాపక్ష నేతగా ఖేమ్‌చంద్ సింగ్‌ను ఎమ్మెల్యేలు మంగళవారం నాడు ఎన్నుకున్నారు. 2023లో మే మాసంలో జాతుల మధ్య ఘర్షణల కారణంగా మణిపూర్ రాష్ట్రం అట్టుడికింది. దాంతో 250 మందికి పైగా ప్రజలు మరణించారు. వేలాది మంది రాష్ట్రం విడిచి దేశంలోని వివిధ ప్రాంతాలకు తరలిపోయారు. ఆ తర్వాత అంటే.. ఈ ఘర్షణలు చోటుచేసుకున్న దాదాపు తొమ్మిది నెలల అనంతరం బీరెన్ సింగ్.. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. దాంతో మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన విధిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇంకోవైపు ప్రస్తుత సీఎం ఖేమ్‌చంద్ సింగ్.. 2017 నుంచి 2022 వరకు మణిపూర్ అసెంబ్లీ స్పీకర్‌గా వ్యవహరించారు. ఆ తర్వాత బీరెన్ సింగ్ ప్రభుత్వంలో మంత్రిగా కీలక బాధ్యతలు చేపట్టారు. రాష్ట్రంలోని మైతేయిలు, కుకీలు, నాగాలతో ఖేమ్‌చంద్‌కు సన్నిహిత సంబంధాలున్నాయి. దీంతో ఆయనను ముఖ్యమంత్రిగా ఎంపిక చేయాలని బీజేపీ అగ్రనాయకత్వం నిర్ణయించినట్లు తెలుస్తోంది.

## బడ్జెట్ కసరత్తులో ఆర్థిక మంత్రి పయ్యావుల

అనితలతో వరుస సమావేశాలు జరిపారు. ఈ సమావేశాల్లో ఆయా శాఖలకు నిధుల కేటాయింపులు, ప్రాధాన్యతలపై విస్తృతంగా చర్చలు జరిగాయి. వివిధ శాఖల మంత్రులు తమ ప్రతిపాదనలను ఆర్థిక మంత్రికి సమర్పించారు. సంక్షేమం, అభివృద్ధికి సమపాళ్లలో నిధులు కేటాయించేలా ఆర్థిక శాఖ కసరత్తు చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను దృష్టిలో ఉంచుకుని బడ్జెట్‌ను రూపొందిస్తున్నారు. ఈసారి బడ్జెట్‌లో ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఉత్తరాంధ్ర-రాయలసీమ ప్రాంతాల అభివృద్ధి ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా రాజధాని అమరావతి నిర్మాణానికి అవసరమైన నిధులను కేటాయించేలా బ్జడెట్ కూర్పు సాగుతోంది. పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక కేటాయింపులు జరిగే అవకాశం ఉంది. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పారిశ్రామిక ప్రోత్సాహకాల చెల్లింపులకు ఎస్క్రో ఖాతాలు తెరుస్తామని స్పష్టం చేశారు. ఈ బ్జడెట్‌లో సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు సమాచారం. తల్లికి వందనం, దీపం-2.0, అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వంటి పథకాలకు ప్రత్యేక నిధులు కేటాయించే అవకాశం ఉంది. వివిధ వర్గాలకు అందించే సంక్షేమ పథకాలకూ రాష్ట్ర ప్రభుత్వం నిధులను కేటాయించనున్నట్లు తెలుస్తోంది. రోడ్ల అభివృద్ధిపైనా ఈ బ్జడెట్‌లో ప్రత్యేక దృష్టి సారించనున్నారు. పాత హోల్స్ రోడ్లు, కొత్త రోడ్ల నిర్మాణానికి ఫోకస్ పెట్టే అవకాశం ఉంది. హార్టికల్చర్ రంగ అభివృద్ధికి ప్రత్యేక కేటాయింపులు, లాజిస్టిక్స్ సెక్టార్ వృద్ధిపై సర్కార్ ప్రత్యేక ఫోకస్ పెట్టనుంది. అంతేకాకుండా, జల్ జీవన్ మిషన్ పథకాన్ని వేగవంతం చేసేందుకు తగిన ప్రణాళికలు, నిధుల కేటాయింపులు జరిగేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే బ్జడెట్ కేటాయింపులపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మంగళవారం (ఫిబ్రవరి 3) చర్చలు జరిపారు. అలాగే మిగిలిన శాఖల మంత్రులతోనూ త్వరలో సమావేశాలు జరిగే అవకాశం ఉంది.

# కేసీఆర్.. నువ్వెలా జాతిపిత అవుతావు?

కొంతమంది 'జాతిపిత'ను విచారిస్తారా అని అడుగుతున్నారని, అసలు "ఎవరికిరా నువ్వు జాతిపిత? నీ జాతికి నువ్వు పిత కావొచ్చు.. మాకు కాదు" అని రేవంత్ రెడ్డి అన్నారు. "ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ మొత్తం కనుమరుగైనా తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియమ్మ తెలంగాణ తల్లి అవుతుంది. తెలంగాణ కోసం సర్వం త్యాగం చేసిన ప్రొఫెసర్ జయశంకర్ జాతిపిత అవుతాడు. లులి, సన్నాసి, దొంగ అయిన నువ్వెలా జాతిపిత అవుతావు?" అంటూ కేసీఆర్‌ను ఉద్దేశించి తీవ్ర పదజాలంతో విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ అంశంపై మాట్లాడుతూ.. "అన్నం తినేవాళ్లు ఎవరైనా భార్యాభర్తలు మాట్లాడుకుంటే వింటారా? సిగ్గుతో తలదించుకోవాలి. నిజానికి కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ముఖాలకు ముసుగులు తొడిగి పోలీసులు విచారణకు తీసుకురావాల్సింది" అని వ్యాఖ్యానించారు. తాము జాతిపిత అయితే కేసీఆర్ ఎర్రవల్లి ఫామ్‌హౌస్, కేటీఆర్ జన్వాడ ఫామ్‌హౌస్, హరీశ్‌రావు మొయినాబాద్ ఫామ్‌హౌస్‌లతో పాటు వేల కోట్ల ఆస్తులను తెలంగాణ ప్రజలకు రాసిస్తారా అని సవాల్ విసిరారు. తెలంగాణ ఉద్యమకారుడు శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మకు కనీసం చిన్న పదవి కూడా ఇవ్వలేదని ఆరోపించారు.

**స్థానిక నేతపై విమర్శలు, అభివృద్ధి పనులకు శ్రీకారం** సభకు ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిర్యాలగూడలో రూ.200 కోట్లతో నిర్మించ తలపెట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావును 'నమ్మకద్రోహి', 'నక్క జిత్తుల వ్యక్తి' అని అభివర్ణించారు. "జానారెడ్డి చెప్పులు, నీళ్లసీసాలు మోసిన భాస్కర్‌రావు, ఎమ్మెల్యేగా గెలిచాక ఆత్మగౌరవాన్ని ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్ పాదాల దగ్గర పెట్టాడు. అలాంటి వ్యక్తికి మళ్లీ ఓటేస్తారా? గంగిరెద్దుల్లా ఓట్లు అడగడానికి వస్తే కర్రు కాల్చి వాత పెట్టండి" అని ప్రజలకు పిలుపునిచ్చారు. **ప్రభుత్వ పథకాలే గెలిపిస్తాయి** తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి మున్సిపల్ ఎన్నికల్లో తీర్పు ఇవ్వాలని ప్రజలను కోరారు. "పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. మేము లక్షలాది కార్డులిచ్చి సన్న బియ్యం అందిస్తున్నాం. ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రైతులకు ఎకరానికి రూ.6 వేల రైతు భరోసా, రూ.500 బోనస్‌తో పాటు రుణమాఫీ చేశాం. 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం" అని ప్రభుత్వ విజయాలను వివరించారు. ఓటు వేసే ముందు ఈ పథకాలన్నింటినీ గుర్తు చేసుకోవాలని కోరారు. మున్సిపల్ శాఖ తన వద్దే ఉందని, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే పట్టణాలను అద్దంలా తీర్చిదిద్దే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# వీరేష్ కు ఓటేద్దాం అభివృద్ధికి బాటేద్దాం.



**కేసముద్రం, ఫిబ్రవరి 04(నంది పత్రిక):** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న బీ ఫార్మసీ చదివిన విద్యావంతుడు తరాల వీరేష్ యాదవ్ కు ఓటు వేసి అభివృద్ధికి బాటలు వేసుకుందామని 12వ వార్డు ప్రజలు చర్చించుకుంటున్నారు. తరాల వీరేష్ 12వార్డులో ఇప్పటికే అనేక సేవా కార్యక్రమాలను చేపట్టి ప్రజలకు మరింత చేరువయ్యారని, ఆపదలో ఎవరు తన వద్దకు వచ్చినా వారికి భరోసా ఇచ్చే వాడని మేధావులు చర్చించుకుంటున్నారు. 12వ వార్డు కౌన్సిలర్ గా గెలిపించి మున్సిపాలిటీలో కూర్చోబెడితే నిరుపేదలకు న్యాయం చేస్తాడని వార్డు ప్రజలు ఆలోచిస్తూ, నాయకుడంటే సేవకుడని వీరేష్ ను చూస్తే అర్థమవుతుందని ఓటర్లు అంటున్నారు. వీరేష్ వెంటే మేమందరం అంటూ 12వ వార్డులో జోరుగా ప్రచారం చేపట్టారు. జనాల తండోపతండాలను చూస్తే వీరేష్ గెలుపు ఖాయం అయినట్లు వార్డు ప్రజలు అనుకుంటున్నారు.

# ఉప్పరపల్లి మున్నూరుకాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక.







**కేసముద్రం, ఫిబ్రవరి 04(నంది పత్రిక):** కేసముద్రం మండలంలోని ఉప్పరపల్లి గ్రామ మున్నూరు కాపు సంఘం నూతన అధ్యక్షుడిగా కంది వెంకన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం సాయంత్రం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా గంట రవి, కార్యదర్శిగా కంది సోమయ్య, సహాయ కార్యదర్శిగా గై ప్రవీణ్, కోశాధికారిగా నల్లగొండ రవి, ఆర్గనైజర్లుగా బండి హరీష్, గుండె కార్తీక్, ముఖ్య సలహాదారులుగా పందిరి రాజు, కంది కనకయ్య, నల్లగొండ వెంకన్న, గంట చంద్రయ్య, నల్లగొండ సారయ్య లను ఎన్నుకున్నారు. ఈ కమిటీ రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుందని అధ్యక్షులు కంది వెంకన్న తెలిపారు.





# సర్పంచ్ గా అభివృద్ధి చేశాను, కౌనిలర్ గా ఆదరించండి.

### కేసముద్రం మున్సిపల్ లో 5వ వార్డు అభ్యర్థిగా లింగాల రాజమణి ఇంటింటి ప్రచారం.



**కేసముద్రం, ఫిబ్రవరి 04(నంది పత్రిక):** కేసముద్రం మున్సిపాలిటీ లోని అమీనాపురం గ్రామ 5వ వార్డు బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి (లింగాల రాజమణి) కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. గతంలో గ్రామ సర్పంచ్ గా పలు అభివృద్ధి కార్యక్రమలు చేశానుని, అలాగే ఎస్ఐ కాలనీలో అంతర్గత రోడ్లు, మురికి కాలువల నిర్మాణం, త్రాగు నీరుతో పాటు మిషన్ భగీరత నీరు తదితర సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. 5వ వార్డు ప్రజలు కారు గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలి అని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో వెలుగొండ ఆనందం, గొండ ఆనందం, దండు కొమురయ్య, సిపిఐ పార్టీ మండలం సహాయ కార్యదర్శి మంద భాస్కర్,మంద పగిడిద్దా, దండు యాక్కయ్య, కుక్కముడి సురేష్, దండు శ్రీను, గడిపల్లి వెంకన్న, ప్రేమ్ కుమార్, జన్ను చంటి, అనుష్, బంగారం, హరీష్, భాష, కవిత, సుదమని, రాధా, ప్రణయ్, అజయ్, యుగేందర్, పవన్,మరియు కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తిరుగువారం రోజున కొనసాగిన భక్తుల రద్దీ.

**ములుగు జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 4, ( నంది పత్రిక ):** శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరబుధవారం తిరుగువారం సందర్భంగా వన దేవతల సన్నిధిలో భక్త జనసందోహం తో కోలాహలంగా మారింది.వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు మొదట గా జంపన్న వాగు లో పుణ్య స్నానాలు ఆచరించి వన దేవతలకు బంగారం,ఓడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.భక్తుల రద్దీ కొనసాగుతున్నా తరుణం లో అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.జాతర పరిసర ప్రాంతాలలోని వ్యర్థాలను పారిశుధ్య కార్మికుల ద్వారా తొలగిస్తూ వ్యాధులు ప్రబలకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.తిరుగువారం సందర్భంగా వన దేవతల పూజారులు కన్నేపల్లి ఆలయం లో శుద్ధి కార్యక్రమం నిర్వహించి వన దేవతలకు దీప దూప నైవేద్యాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అమ్మవార్ల పూజ సామాగ్రి,పట్టు వస్త్రాలను పూజారులు భద్రపరుస్తారు.



# రాష్ట్రంలో జంగిల్ రాజ్యం నడుస్తోంది

సీబీఐ అదే విషయాన్ని సుప్రీం కోర్టుకి రిపోర్ట్ ఇచ్చింది. తప్పు చేసి ఉంటే వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి పేర్లు సీబీఐ ఎందుకు చేర్చలేదు. సీబీఐ వాళ్లకు క్లీన్ చిట్ ఇచ్చింది. అసలు సీబీఐ విచారణ కావాలని సుప్రీమ్ కోర్టును కోరిందే వైవీ సుబ్బారెడ్డి. చంద్రబాబు, లోకేష్, పవన్లు చెంపలేసుకుని క్షమాపణ కోరాలి. క్షమాపణ చెప్పకుండా మళ్లీ అదే దుర్మార్గపు అపార్థాలను ప్రచారం చేస్తున్నారు' అన్ని ÷ర్ అయ్యారు.'సిగ్గు లేకుండా ప్లెక్సీలు వేయిస్తున్నారు. కుల మతాలను రెచ్చగొట్టే ప్లెక్సీలు పెట్టడం రాజ్యాంగ విరుద్ధం కాదా. ఇలానే మేము సూపర్ సిక్స్ అమలు చెయ్యలేదని ప్లెక్సీలు వేస్తే ఒప్పుకుంటారా. ప్లెక్సీలు పెట్టి ప్రజల్లో బావోగ్వేదాలు రెచ్చగొట్టేలా చెయ్యడం తప్పు కాదా?. ఇలాంటి దుర్మార్గాలను ప్రశ్నిస్తే మా వాళ్ళపై దాడులు చేయిస్తారా?. సీఎం చంద్రబాబుకి మంచి బుద్ది ప్రసాదించాలని దేవుణ్ణి కోరి గుడి నుండి వస్తుంటే దాడులు చేసారు. అంబటి రాంబాబుని పోలీసుల సమక్షంలో కర్రలు పట్టుకుని కారుపై దాడికి పాల్పడ్డారు. కారులో ఉన్న రాంబాబుని దారుణమైన భూతులు తిడుతూ దాడి చేసారు. ఒక్కడే ఉండటం వల్ల అంబటి ఆగ్రహానికి గురయ్యారు. అలాంటి సమయంలో నోట్లో నుండి రెండు తిట్లు వచ్చాయి. ప్రాణం మీదకి వచ్చినప్పుడు వచ్చిన తిట్లే తప్ప ఉద్దేశ్య పూర్వకంగా తిట్టలేదు. సంస్కారం ఉన్న వ్యక్తి కనుక ఆ మాటలు రావడంపై బాధపడి.. వివరణ ఇచ్చాడు. తిట్లు వచ్చినందుకు చింతిస్తూ వెనక్కి తీసుకున్నాడు. అలాంటి సంస్కారం ఉన్న అంబటిని చేతనైతే పొగడాలి.. కానీ దుర్మార్గంగా హత్య చెయ్యడానికి ప్రయత్నించారు. ఏకంగా 8 గంటల పాటు హత్యకు ప్రయత్నించారు. ఎమ్మెల్యే గల్లా మాధవి ఆధ్వర్యంలో పోలీసుల సమక్షంలో దాడి చేశారు. ఇంట్లో మహిళలను ఇష్టం వచ్చినట్లు తిడుతూ ఫర్నీచర్ పగలగొట్టారు. కార్లు ధ్వంసం చేసి.. ఆఫీస్ కి నిప్పు పెట్టారు. పోలీసులు బాధ్యతగా వ్యవహరించి ఉంటే ఇలాంటి దాడులు జరిగేవా?. డీజీపీ ఆఫీస్ కూతవేటు దూరంలో ఉంది.. పక్కనే బెటాలియన్ ఉంది.. కంట్రోల్ చెయ్యలేరా?. అధికారులకు ఫోన్లు చేసినా ఒక్కరు ఎత్తలేదు.. పక్కా ఎ÷-లాన్ ప్రకారం హత్యాయత్నం చేసారు' అని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బిజెపి అభ్యర్థులకు బూస్ట్

అధ్యక్షుడు రామచందర్‌రావు.. పవన్ కల్యాణ్‌ను కలిశారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మున్సిపల్ ఎన్నికలు సహా పలు కీలక అంశాలపై ముగ్గురు నేతలు చర్చించారు. ఈ సందర్భంగా బీజేపీ తరఫున ప్రచారంలో పాల్గొనాలని కిషన్ రెడ్డి, రామచందర్ రావు.. పవన్‌ను కోరారు. ఇందుకు పవన్ కల్యాణ్ సానుకూలంగా స్పందించారు. ఈ విషయాన్ని రామచందర్ రావు స్వయంగా వెల్లడించారు. మంగళవారం ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో కలిసి పవన్ కల్యాణ్ గారిని కలవడం గౌరవంగా భావిస్తున్నా. తెలంగాణలో త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలతో సహా ముఖ్యమైన అంశాలపై విస్తృతంగా, అర్థవంతమైన చర్చలు జరిపాము. పవన్ కల్యాణ్ గారు భారతీయ జనతా పార్టీకి పూర్తి మద్దతు ప్రకటించారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ తరఫున ప్రచారం చేయడానికి అంగీకరించారు' అని తెలిపారు. కాగా, రాష్ట్రంలోని ఏడు కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీల పరిధిలో ఫిబ్రవరి 11న ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఆ తర్వాత 13న ఫలితాలను వెల్లడించనున్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243, తెలంగాణ మున్సిపాలిటీల చట్టం 2019 ప్రకారం ఈ ఎన్నికల ప్రక్రియ కొనసాగనుంది. ఈ ఎన్నికల్లో మొత్తం 52.43 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ సారి మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ, జనసేన కలిసి పోటీ చేసే అవకాశం కనిపిస్తోంది. బీజేపీ, జనసేన స్నేహపూర్వక పోటీ అంటూ ఈ మేరకు జనసేన పార్టీ ట్వీట్ చేసింది.

# ఐదు నిముషాలకే లోక్‌సభ వాయిదా

పార్లమెంటు బ్జడెట్ సమావేశాల్లో యూరోపియన్ యూనియన్, అమెరికాతో చేసుకున్న ఒప్పందాల వివరాలను పార్లమెంటు ముందుంచాలని ప్రతిపక్ష సభ్యులు డిమాండ్ చేశారు. దీంతో బుధవారం కూడా లోక్‌సభ ప్రారంభం అవ్వగానే ప్రతిపక్ష సభ్యులు ఈ ఒప్పందాలపై చర్చ పెట్టాలని డిమాండ్ చేశారు. దీంతో సభలో గందరగోళం నెలకొంది. ఈ పరిణామాలతో సభ ప్రారంభమైన ఐదు నిమిషాలకే మధ్యాహ్నం 12 గంటల వరకు స్పీకర్ వాయిదా వేశారు. మరోవైపు రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపై తీర్మానంపై ప్రధాని మోడీ మాట్లాడడనున్నారు. ఇకపోతే భారత సైన్యం మాజీ అధిపతి ఎం.ఎం.నరవణె పుస్తకంలోని ఓ అంశంపై వివాదం కొనసాగుతోంది. దీనిపై తాజాగా కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ స్పందించారు. ఆ పుస్తకం చదివితే చైనా మన సరిహద్దుల్లోకి వచ్చినప్పుడు మన దేశ నాయకత్వం దానిపై ఎలా స్పందించిందనే విషయం బయటపడిపోతుందని ప్రభుత్వం భయపడు తోందన్నారు. అందుకే తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని ఈ విషయంపై పార్లమెంటులో మాట్లాడనీయ కుండా చేస్తున్నారని ఆరోపించారు. పార్లమెంటు ప్రాంగణంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రియాంక ఈ వ్యాఖ్యలు చేశారు. భాజపా నాయకులు మాట్లాడేటప్పుడు కూడా పుస్తకాలు, పత్రికల గురించి ప్రస్తావిస్తార న్నారు. ఈ సందర్భంగా గతంలో ప్రభుత్వమైనా, ప్రతిపక్షమైనా తమ అభిప్రాయాలను నిర్భయంగా వ్యక్తం చేసేవి. కానీ, ఇప్పుడు ఓ వ్యక్తి అభిప్రాయాన్ని మాత్రమే ముందుకు తీసుకొస్తున్నారని విమర్శలు చేశారు. వారికి సంబంధించి ఏ విషయాలు బయటపడతాయోనని ప్రభుత్వం భయపడు తోందన్నారు. అందుకే ఆ పుస్తకం ప్రచురణకు అనుమతించడం లేదని ఆరోపించారు. ఇంకా ప్రచురణ కాని నరవణె రాసిన పుస్తకాన్ని విపక్ష నేత రాహుల్ గాంధీ పార్లమెంటు ప్రాంగణంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. నేడు ప్రధాని మోదీ లోక్‌సభకు వస్తారని తాను అనుకోవడం లేదన్నారు. ఒకవేళ మోదీ వస్తే.. తానే స్వయంగా ఆయన వద్దకువెళ్లి ఈ పుస్తకాన్ని అందజేస్తానన్నారు.

# ముస్లింల ఓట్ల కోసం కాంగ్రెస్ ఆరాటం

గ్రౌండ్‌లో బీజేపీ విజయ సంకల్ప సమ్మేళనం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రసంగించిన నితిన్ నబీన్.. ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన బడ్జెట్ నిధులను మైనార్టీలకు బదలాయించారని ఆరోపించారు. రాష్ట్రంలో 77 వేల ఎకరాల భూమి వక్ఫ్ బోర్డుకు ఉందని గుర్తు చేశారు. ముస్లింల ఓట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు ముస్లిం ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ నేతలు ఆరాటపడుతున్నారని నితిన్ నబీబ్ విమర్శించారు. నిజాం నిరంకుశానికి వ్యతిరేకంగా ఈ గడ్డ నుంచి పోరాడారు. హైదరాబాద్ విముక్తి కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో విఫలమైంది. ఎన్నికల హామీలను ప్రభుత్వం తుంగలో తొక్కింది. రైతు భరోసా, రుణమాఫీ, వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. ఎస్సీలు, ఆదివాసీలు, బీసీలను ప్రభుత్వం మోసం చేసింది. అభివృద్ధి పనులు, బిల్లుల మంజూరుకు ఆర్ఆర్ ట్యాక్స్ కట్టాల్సిన దుస్థితి ఏర్పడింది. అవినీతి, కమిషన్ల ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే భాజపాను గెలిపించాలి.రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అనేక హిందూ దేవాలయాలను కూల్చారంటూ మండిపడ్డారు నితిన్ నబీన్. ఆలయాలపై రాజకీయం చేస్తే.. బీజేపీ చూస్తూ ఊరుకోదన్నారు. అవసరమైతే తాము ప్రాణ త్యాగానికైనా సిద్ధమని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన విధానాలు మార్చుకోకపోతే.. ఎక్కువ రోజులు ఉండబోదంటూ హెచ్చరించారు. ప్రధాని మోదీ.. మహిళలను లక్షాధికారులను చేయాలని చూస్తే.. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం మహిళలను పూర్తిగా మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు అధికమయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలపై జరుగుతున్న అన్యాయాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని కార్యకర్తలకు నితిన్ నబీన్ సూచించారు. తెలంగాణకు సముచిత స్థాయిలో కేంద్రం నిధులు మంజూరు చేస్తోంది. రాష్ట్రంలో రైల్వేకు రూ.5,400 కోట్లకుపైగా కేటాయించింది. తెలంగాణకు మూడు హైస్పీడ్ రైల్ కారిడార్లు కేటాయించింది. రాష్ట్రంలో రెండు పారిశ్రామిక కారిడార్ల నిర్మాణం జరుగుతోంది. ప్రపంచ వ్యాప్తంగా మోదీ ప్రభుత్వం పట్ల ఆదరణ పెరుగుతోంది. ఈయూతో ఒప్పందం చేసుకుని దేశాభివృద్ధికి కృషి చేస్తోంది. కొన్నివర్గాలను సంతృప్తి పరచడానికి కాంగ్రెస్ నేతలు ప్రయత్నిస్తున్నారు. ముస్లిం ఓటు బ్యాంకు కోసం ఆరాటపడుతున్నారు. కాంగ్రెస్ పాలనలో బలహీనవర్గాలకు ఎలాంటి న్యాయం జరగలేదు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాల నిధుల్లో ప్రభుత్వం కోత పెడుతోంది. వక్ఫ్ బోర్డును బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ సర్కారు యత్నిస్తోంది. హిందూ దేవాలయాలపై దాడులు జరుగుతున్నా నోరు మెదపట్లేదు. హిందువుల మనోభావాలు దెబ్బతీస్తూ ఆలయ భూములు ఆక్రమిస్తున్నారు. రాష్ట్రంలో సనాతన ధర్మం మీద జరుగుతున్న దాడులను సహించం' అని నితిన్ నబీబ్ అన్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, ఎంపీలు డీకే అరుణ, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పలువురు భాజపా నేతలు పాల్గొన్నారు. అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని.. ఒక్క ఉచిత బస్సు ప్రయాణం తప్ప అని కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పాలనలోనే కాదు.. బీఆర్ఎస్ పాలనలో సైతం పాలమూరుకు అన్యాయం జరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటుతాయని.. చేతలు మాత్రం గడప కూడా దాటవని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో అవినీతి జరిగిందని చెప్పిన రేవంత్ రెడ్డి ఏ ఒక్కరి మీద చర్య తీసుకున్నారో చెప్పాలంటూ డిమాండ్ చేశారు. కేసీఆర్, రాహుల్ గాంధీ మధ్య ఒప్పందం కుదిరిందని కేంద్రమంత్రి ఆరోపించారు. అందుకే చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.

# 'దోమలు దండూ' గా అధికారులు దండగ



మల నివారణ చర్యలు శూన్యం
డ్రెయిన్లే దోమలకు ఆవాసాలు.
క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య
నిర్వహణ అధ్వానం.
దోమల నివారణకు చర్యలు శూన్యం.
నంద్యాల పట్టణంలో నిద్రలేని
రాత్రులు గడుపుతున్న ప్రజలు.
నంద్యాల పట్టణంలో ప్రజలకు
నిద్ర కరువైంది.
పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారడంతో
మురుగు ఆవాసాలుగా దోమలు ప్రబలి
దండయాత్ర చేస్తున్నాయి.
రాత్రుళ్లు కునుకు తీస్తే ఒట్టు
అన్నట్టుగా పరిస్థితి మారింది.
పగలూ కుట్టి పెడుతుండటంతో పట్టణ
ప్రజలకు ప్రశాంతత కరువైంది.

**నంద్యాల రూరల్ ఫిబ్రవరి 04 (నంది పత్రిక):** నంద్యాల పట్టణాన్ని దోమల బెడద నుండి ప్రజలను కాపాడడంలో మున్సిపల్ అధికారులు విఫలమయ్యారు. వాకింగ్ యంత్రాలు ఉన్నా ఏ మాత్రం ఉపయోగంలేదు. కాలువలు సైతం చెత్తాచెదారాలతో కొన్ని ఏరియాలలో పొంగిపొర్లుతున్నాయి. ఇవి దోమల ఉత్పత్తికి ఆవాసాలుగా మారుతున్నాయి. దోమలు అధికమై పట్టణ ప్రజలపై దండయాత్ర చేస్తున్నాయి. వీటితో ప్రజలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. పగలు సైతం కుట్టిపెడుతున్నాయంటే దోమల విజృంభణ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. దోమల ధాటికి ప్రజలు డెంగీ, చికున్‌గున్యా, మలేరియా, టైఫాయిడ్ జ్వరాల బారిన పడుతున్నారు. మరోవైపు కొన్ని ప్రాంతాల్లో చెత్తను తొలగించకపోవడంతో అంటురోగాలు ప్రబలుతున్నాయి. మరికొన్ని పంట కాలువల్లో సిల్ట్‌ను తొలగించకపోవడంతో వాటిల్లో చెత్తాచెదారం నిల్వ చేరి నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడుతోంది. దీంతో కాలువలకు ఇరువైపులా ఉండే నివాసాల్లోకి మురుగు ప్రవహిస్తోంది.

**తప్పుడు లెక్కలతో నిధుల స్వాహా** అధికారులు మాత్రం నిత్యం ప్రతి కాలువను శుభ్రం చేస్తున్నట్లు రికార్డుల్లో పొందుపరుస్తున్నారని తెలుస్తోంది. నంద్యాల పట్టణ పరిధిలో చెత్తనీ తొలగించడంతో పాటు వీధులు, కాలువలను శుభ్రం చేసేందుకు పారిశుధ్య కార్మికులున్నారు. వీరితో పాటు శానిటరీ సూపర్‌వైజర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, హెల్త్ అసిస్టెంట్లు, వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీలు, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలూ ఉన్నారు. నిత్యం ఇంటింటి నుంచి తడి, పొడి చెత్తను సేకరిస్తూ డంపింగ్ యార్డుకు తరలిస్తారు. మరో వైపు రోడ్లు ఊడుస్తూ కాలువలను శుభ్రం చేస్తారు. అయితే పరిస్థితి అందుకు భిన్నంగా ఉంటోందని పరువురు ఆరోపిస్తున్నారు. ప్రతిరోజు బ్లీచింగ్, ఆయిల్ బాల్స్ వినియోగిస్తున్నట్లు రికార్డుల్లో రాసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వాస్తవానికి ఎక్కడా దోమల నివారణకు చర్యలు చేపడుతున్న దాఖలాల్లేవు. మొక్కుబడి చర్యలు, ప్రచారార్భాటాలు మాత్రమే కనబడుతున్నాయి. దోమల నియంత్రణ పేరుతో భారీనే ఖర్చు చేస్తున్నట్లు లెక్కలు రాసుకొని, కాసులను నొక్కేస్తున్నారనే ఆరోపణలూ లేకపోలేదు. నంద్యాల నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న సాక్షాత్తు మంత్రి ఇలాకాలోనే దోమలు దండయాత్ర చేస్తుండటం విశేషం.

**అనారోగ్యంతో ప్రజలు విలవిల** పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారడంతో పట్టణ ప్రజలు అనారోగ్యంతో విలవిల్లాడుతున్నారు. మురుగు నీరు నిల్వ చేరడంతో దోమల ఉత్పత్తి అధికమైంది. దీంతో దోమలు ఇళ్లల్లో కి చేరడంతో వాటి కాటుతో ప్రజలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. అనేక మంది దోమకాటుతో డెంగీ మలేరియా వంటి విషజ్వరాల బారిన పడి పలు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. మరోవైపు దోమల నుంచి తప్పించుకునేందుకు ప్రజలు జెట్ కాయిల్స్, ఆలౌట్, గుడ్‌నైట్ వంటి లిక్విడ్స్ వాడకం కోసం నిత్యం వందలాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు. అయినా ఆశించిన ఫలితం కానరావడంలేదు.

**పట్టణ మున్సిపాలిటీ కార్యాలయంలోనే స్వైర విహారం** నంద్యాల పట్టణ మున్సిపాలిటీ కార్యాలయంలోని చైర్మన్ చాంబర్ వద్ద ఉదయం 10.30 గంటల సమయంలో దోమలు దండయాత్ర చేస్తున్నాయి. దీంతో కార్యాలయ సిబ్బంది వాటిపై బ్యాట్‌తో దండయాత్ర చేస్తున్నారంటే నగరంలో దోమల బెడద ఏ స్థాయిలో ఉందో ఇట్టే అర్థమవుతోంది. ఇక్కడే ఈ పరిస్థితి ఉంటే ఇక మారుమూల వార్డుల్లో ఎంత దారుణంగా ఉంటుందో ఊహించుకోవచ్చు. పట్టణ పరిధిలోని ప్రతి ఏరియాలో దోమల తీవ్రత ఎక్కువగా ఉందని నగర ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నంద్యాల పట్టణంలో ప్రజలను దోమల నుంచి, రోగాల నుంచి విముక్తి కలిగించాలని కోరుకుంటున్నాను



## సిమెంట్ రోడ్డు పరిశీలన



**బండిఆత్మకూరు నందిపత్రిక ఫిబ్రవరి 4:**బండిఆత్మకూరు లో జరుగుతున్న సిమెంట్ రోడ్డు పనులను బుధవారం పంచాయితీ రాజ్ అధికారులు పరిశీలించారు. డి ఈ అయాజ్, ఏ ఈ బెంకటరాముడు తదితరులు జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. డ్రైనేజి కాలువలకంటే సిమెంట్ రోడ్డు ఎత్తుగా ఉందని సిమెంట్ రోడ్డుకు సమానంగా డ్రైనేజి కాలువలను పెంచాలని సూచించారు. సిమెంట్ రోడ్డు నాణ్యతా ప్రమాణలతో నిర్మించాలని, రోడ్డు పనులను నిత్యం పరిశీలిస్తూ ఉండాలని ఇంజినీరింగ్ సచివాలయ సిబ్బందిని పంచాయతీ శాఖఅధికారులు ఆదేశించారు.

## ఉత్తమ కమీషనర్ అవార్డు గ్రహీతను సన్మానించిన శ్రీ సరస్వతి శిశు మందిర్ హై స్కూల్ కమిటి.



**బేతంచెర్ల ఫిబ్రవరి 4 ( నందిపత్రిక ).** బేతంచెర్ల పట్టణం నందుగల శ్రీ సరస్వతి శిశు మందిర్ హైస్కూల్, కమిటీ ప్రెసిడెంట్ ఇ.ఎస్.మారుతి కృష్ణన్ మరియు కార్యదర్శి సముద్రాల మద్దిలేటి స్వామి ఆధ్వర్యంలో జరిగిన ఓ కార్యక్రమం లో, 77 వ గణ తంత్ర దినోత్సవము రోజున,నంద్యాల జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియా చేతుల మీదుగా ఉత్తమ కమీషనర్ గా అవార్డు అందుకున్న, బేతంచెర్ల నగర పంచాయితి కమీషనర్ డి.హరిప్రసాద్ ను శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల కమిటీ సభ్యులు మరియు అధ్యాపక బృందం కలిసి బుధవారం సన్మానించారు. అనంతరం సైన్స్ క్విజ్ విజేత లకు బహుమతులు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతి శిశు మందిర్ హై స్కూల్ కమిటీ సభ్యులు మరియు స్కూలు అధ్యాపక బృందం పాల్గొన్నారు.



## బేతంచెర్ల పట్టణంలో పలువురు వైసిపి వీడి టిడిపి లో చేరిక.



**బేతంచెర్ల ఫిబ్రవరి 4 ( నందిపత్రిక ).** ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న కోట్ల కుటుంబ నాయకత్వంపై విశ్వాసం ప్రకటిస్తూ, వైసీపీని వీడిన బేతంచెర్ల పట్టణానికి చెందిన బుగ్గన చంద్రారెడ్డి సతీమణి బుగ్గన విజయలక్ష్మి, వారి కుమారుడు బుగ్గన ఉదయ్ కిరణ్ రెడ్డి మరియు తాసిల్ పేటకు చెందిన నజీర్, మక్బుల్ కుటుంబ సభ్యులతో పాటు, సంజీవ్ నగర్‌కు చెందిన రామదుర్గం మధు, చనుగొండ్ల ఎర్రమల, సంజీవ్ నగర్ ప్రాంతానికి చెందిన పలువురు మహిళలు స్వచ్ఛందంగా టిడిపిలో బుధవారం నాడు చేరడం జరిగింది. ఈ సందర్భంగా డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ నూతనంగా పార్టీలో చేరిన వారందరికీ కండువా కప్పి, టిడిపిలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బేతంచెర్ల మండల టిడిపి కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య, పట్టణ టిడిపి అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మి టిడిపి నాయకులు,బుగ్గన ప్రభాకర్ రెడ్డి, బుగ్గన ఆనంద రెడ్డి, మరియు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తెలుగు రాష్ట్రాల్లో భారీగా ఎయిడ్స్ మరణాలు.. ఐటీ రంగంలో విస్తరిస్తున్న హెచ్ఐవీ

ఏపీ, తెలంగాణల్లో ఎయిడ్స్ మరణాలు ఆందోళనకర స్థాయిలో ఉన్నాయి. గత ఐదేళ్లలో హెచ్ఐవీ బారిన పడి మరణించిన వారి సంఖ్య ఆందోళన కలిగిస్తోంది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన గణాంకాల ప్రకారం... 2020-2024 మధ్య కాలంలో దేశ వ్యాప్తంగా 1.81 లక్షల మంది హెచ్ఐవీ కారణంగా చనిపోయారు. వీరిలో తెలుగు రాష్ట్రాల్లో మరణించిన వారి సంఖ్య 44,140గా ఉంది. ఏపీలో 32,642 మంది చనిపోగా... తెలంగాణలో 11,498 మంది మృతి చెందారు. మరో షాకింగ్ విషయం ఏమిటంటే... ఐటీ రంగంలో హెచ్ఐవీ వైరస్ విస్తృతంగా వ్యాపిస్తోంది. ఈ విషయాన్ని జాతీయ ఎయిడ్స్ నియంత్రణ వ్యవస్థ వెల్లడించింది. విదేశీ తరహా జీవనశైలికి అలవాటు పడటం ఐటీ రంగంలో హెఐవీ వ్యాప్తి కావడానికి కారణమవుతోందని తెలిపింది. ఈ రంగంలో హెచ్ఐవీ పరీక్షల సంఖ్యలను పెంచాల్సి ఉందని సూచించింది.

## ఆనందోత్సాహాల మధ్య ఆదర్శ పాఠశాల వార్షికోత్సవం




**మర్రిపాడు ఫిబ్రవరి 04నంది పత్రిక :** నందవరం పీ.ఎం.శ్రీ..ఆదర్శ పాఠశాల వార్షికోత్సవాన్ని విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆత్మకూరు డివిజనల్ విద్యాశాఖ అధికారి జానకిరామ్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించి,ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గంగాధర్ రావు మాట్లాడుతూ విద్యార్థులపై సెల్ ఫోన్,సోషల్ మీడియా ఎంతగానో ప్రభావితం చూపుతున్నాయని,విద్యార్థులు వాటికి దూరంగా ఉండి చదువుపై దృష్టి సారించి జీవితంలో గొప్పగా స్థిరపడాలని అన్నారు. డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువును మించిన ఆయుధం లేదని,దానిద్వారా ఏమైనా సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు రవి కుమార్ ఆధ్వర్యంలో రూపొందించబడిన పాఠశాల మ్యాగజైన్ ను అతిధుల చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఎన్.ఎం.ఎం.ఎస్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు,6 నుంచి 12 తరగతులలో విద్యాపరంగాను,హాజరు మరియు వివిధ క్రీడా పోటీలలో మొదటి రెండు స్థానాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ,మండల విద్యాశాఖ అధికారి ధనలక్ష్మి,మర్రిపాడు సబ్ ఇన్స్పెక్టర్ కాసుల శ్రీనివాసులు,డీ.సీ.పల్లి టొబాకో బోర్డ్ సూపరింటెండెంట్ రాజశేఖర్,పోలిరెడ్డిపల్లి క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు మస్తాన్,నందవరం ఉన్నత ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్,చిలకపాడు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మారుతి,కంపసముద్రం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి,రిసోర్స్ పర్సన్ రాజేంద్రకుమార్,పాఠశాల ఉపాధ్యాయ మరియు అధ్యాపక బృందం,ఇతర సిబ్బంది,తల్లిదండ్రులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఏపీ విత్తన ధ్రువీకరణ సంస్థ సభ్యునిగా ఎన్నికైన రామ మద్దిలేటికి సన్మానం



**సిరివెళ్ల (నంది పత్రిక)** నంద్యాలలోని ఒక ఫంక్షన్ హాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విత్తన ధ్రువీకరణ సంస్థ పాలక మండలి సభ్యునిగా నూతనంగా ఎన్నికైన మంజీరా సీడ్స్ అధినేత రామ మద్దిలేటిని అఖిల భారత రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అఖిలభారత సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సుబ్రహ్మణ్యం రజక మాట్లాడుతూ, రాష్ట్రస్థాయి పదవికి రామ మద్దిలేటి ఎంపిక కావడం హర్షణీయమని పేర్కొన్నారు. అలాగే విత్తనాభివృద్ధిలో నంద్యాల హబ్ గా ఉందని మంచి పేరు సంపాదించిందని నకిలీ విత్తనాలు లేకుండా మార్పు తీసుకురావాలని నకిలీ విత్తనాలు అమ్మితే సహించేది లేదని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోస్పాడు మండల అధ్యక్షుడు మద్దిలేటి రజకతో పాటు భూపాల్, శేఖర్, సుబ్బరాయుడు, సునీల్, నాగరాజు, తిరుపాలు మరియు ఇతర రజక సోదరులు పాల్గొని రామ మద్దిలేటిని పట్టు శాలువాలు, పూలమాలలతో ఘనంగా గౌరవించారు. వివిధ రంగాల ప్రముఖులు హాజరైన ఈ వేడుకలో రజక సంఘం సభ్యులు తమ సంఘీభావాన్ని చాటుకున్నారు.

## రూ.15 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన జీహెచ్ఎంసీ అధికారి

జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోన్ ఎస్ఈ చిన్నారెడ్డి అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ)కు చిక్కాడు. రూ.15 లక్షలు లంచం తీసుకుంటూ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఏసీబీ అధికారులు ఈరోజు జీహెచ్ఎంసీ కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో తనిఖీలు చేపట్టారు. కార్యాలయంలోని పత్రాలను పరిశీలిస్తున్నారు. చిన్నారెడ్డి ఆస్తులు, ఇతర అంశాలపై ఏసీబీ ఆరా తీస్తోంది. బిల్లులు మంజూరు చేయడానికి తనకు 15 లక్షల లంచం ఇవ్వాలని ఒక కాంట్రాక్టర్‌ను డిమాండ్ చేసినట్లు తెలుస్తోంది. దీంతో ఆ కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. కార్యాలయంతో పాటు చిన్నారెడ్డి నివాసంలోనూ ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు.

# స్థానిక సంస్థల్లో బి సి లకు 42 శాతం రిజర్వేషన్ అవలు సమగ్ర కుల గణన చేపట్టాలని
# సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వి వీరశేఖర్ డిమాండ్.



**బద్వేల్ ఫిబ్రవరి 04నంది పత్రిక:** బద్వేల్ స్థానిక జే వి భవన్లోని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఏరియా సమితి ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు వి. వీరశేఖర్ మాట్లాడుతూ..మన రాష్ట్రంలో దాదాపు 143 వెనకబడిన కులాలు ఉన్నాయి గత స్థానిక అస్తవస్థలలో బీసీలకు కేటాయించిన స్థానాలు తగ్గించడం వలన వేల సంఖ్యలో స్థానిక సంస్థకు చెందిన పదవులు బీసీలు కోల్పోయారు తెలంగాణలో ప్రభుత్వ జనాభా లెక్కల సందర్భంగా కులగరణ చేపట్టి అందుకు అనుగుణంగా ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాలకు స్థానిక సంస్థలో సీట్లు కేటాయిస్తూ అసెంబ్లీలో రెండు బిల్లులు ఆమోదించింది. అదేవిధంగా మన ఆంధ్రప్రదేశ్లో కూడా జనగణలో కులగనన చేపట్టి కులాల ప్రాతిపదికన బీసీలకు స్థానిక సంస్థలో సీటు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. పౌరులందరికీ సామాజిక ఆర్థిక రాజకీయ న్యాయం హోదాల్లోనూ అవకాశాల్లోనూ సమానత్వం ఇవి భారత రాజ్యాంగంలో మొదటి పేజీలో మనకు మనం రాసుకున్న మూల సూత్రాలు ఈ మహోన్నత లక్ష్యాలతో ఒక న్యాయపూర్వక సమాజాన్ని నిర్మించాలని సంకల్పించి 76 సంవత్సరాలు కావస్తున్న ఈ లక్ష్యసాధనకు అవసరమైన సమగ్ర కుల గణన ఇప్పటికీ జరగలేదంటే ఎవరు ఎంత వెనుకబడి ఉన్నారు ఎవరికి ఎంత అన్యాయం జరుగుతుంది మన రాజ్యాంగ లక్ష్యాలు ఎంత దూరంలో ఉన్నాయి ప్రశ్నలకు సమాధానాలు మనకు డేటా లేకపోవడం వలన తెలియడం లేదు కులాల వారీగా సామాజిక ఆర్థిక స్థితిగతులు సంపద పంపిణీ మరియు అవకాశాల అసమానతలు స్పష్టంగా తెలియకుండా పోయాయి ఫలితంగా వెనుకబడిన వర్గాల బీసీ జాబితాలో ఉన్న కులాలు రాజకీయ శక్తి విద్య ఉద్యోగాలు మరియు ఆర్థిక వనరుల్లో తమకు రావలసిన హక్కులను కోల్పోతున్నాయి కులగనన జరగక పోవడం వల్ల ఏర్పడుతున్న నష్టాలు అపారమైనవి కులగణనను కేవలం జనాభా లెక్కలను పరిమితం చేయకుండా కులాల వారీగా ఆర్థిక రాజకీయ మరియు సామాజిక స్థితిగతులు సంపద పంపిణీ మరియు అవకాశాల సమానత్వాన్ని తెలుసుకునే విధంగా సమగ్రంగా జరిపించాలని ఆయన కోరారు ఈ అంశాల పైన కోసం అవగాహన కల్పించడం కోసం ఈనెల 8వ తేదీన కడప నగరంలోని బీసీ భవన్ లో సదస్సు నిర్వహించడం జరుగుతున్నది ఈ యొక్క సదస్సుకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాద్ రెడ్డి హాజరవుతున్నారు మరి బద్వేల్ నియోజకవర్గంలో ఉన్నటువంటి బీసీ నాయకులు అందరూ ఈ సదస్సులో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ పట్టణ కార్యదర్శి బాలు ఏరియా సహాయ కార్యదర్శిలు పివి రమణ ఇమ్మానియేల్ జిల్లా సమితి సభ్యులు పడిగా వెంకటరమణ పొంగూరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ అవగాహన కార్యక్రమం

**డాక్టర్ ముఖేష్: ఆంజనేయులు నాయక్**



**శిరివెళ్ళ:(నంది పత్రిక)** 4వ తేదీ బుధవారం నాడు స్థానిక కెజిబీవీ పాఠశాల నందు డాక్టర్ ముకేశ్ మరియు డాక్టర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో ప్రేయర్ సమయంలో నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆర్ .వెంకటరమణ సార్ మరియు ఆర్ బి ఎస్ కే జిల్లా నోడల్ అధికారి కాంతారావు నాయక్ ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాలలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని సిహెచ్ఓ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా మూడు రకాల క్యాన్సర్లు అనగా రొమ్ము క్యాన్సర్ నోటి క్యాన్సర్ గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ గురించి పాఠశాలలు కళాశాలల్లో ప్రేయర్ సమయంలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని ఆరోగ్యకరమైన జీవన శైలిని పాటించడం వలన అనారోగ్యానికి దూరం కావచ్చు అని తెలిపారు. ఈ రోజుల్లో మన జీవనశైలిలో మన జీవన విధానాల్లో అనేక మార్పులు వచ్చాయని,. ఆహార అలవాట్లలో మార్పులు, వ్యాయామం లేకపోవడం ఒత్తిడి. చెడు అలవాట్ల వల్ల బీపీ షుగరు ఊపిరి తిత్తులు గుండె సంబంధిత వ్యాధులు మెదడు మరియు క్యాన్సర్ వంటి వ్యాధుల బారిన పడుతున్నారన్నారు.

**ఆరోగ్యాన్ని కాపాడడంలో ఆహారమే ముఖ్య ఔషధమని తెలియజేశారు.** నేటి కాలంలో తినే అలవాట్లు ఆరోగ్యానికి హానికరమని కల్తీ మరియు నిలువచేసిన ప్రాసెసింగ్ ఫుడ్స్ వేపుడు పదార్థాలు అధికమాంసము చక్కెర మరియు కూల్ డ్రింక్స్ హానికరమైన తెలిపారు. ఇంట్లో ఉండిన ఆహార పదార్థాలు ఆకుకూరలు, కాయగూరలు పండ్లు, దుంప కూరలు పప్పు ధాన్యాలు పాలు గుడ్లు, జొన్నలు రాగులు లాంటి చిరుధాన్యాలు తీసు కోవాలని తెలిపారు. ఒక్కో వ్యక్తి రోజుకు ఆరు గ్రాముల కంటే ఉప్పు మరియు నెలకు 600 మిల్లీలీటర్ల కంటే నూనె తీసుకోరాదని తెలిపారు. మద్యం పొగాకు ప్రతి వ్యాధికి ప్రధాన కారణమని తెలిపారు ప్రతి ఒక్కరూ రోజుకు కనీసము అరగంట వ్యాయామము తప్పనిసరిగా తెలిపారు. ప్రతిరోజు కొద్ది నిమిషాలు యోగ ధ్యానం చేయడం వలన ఒత్తిడి తగ్గుతుందని ఏకాగ్రత పెరుగుతుందని చదువులో రాణిస్తారని తెలిపారు. తదనంతరము విద్యార్థులతో తమ వంతు క్యాన్సర్ నివారణకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించి ఆరోగ్య సిబ్బంది చే ర్యాలీ నిర్వహించారు. క్యాన్సర్ పై విద్యార్థులకు క్విజ్ నిర్వహించి డాక్టర్ ఆంజనేయులు గారిచే బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ప్రిన్సిపాల్ జ్యోతి పాఠశాల ఉపాధ్యాయులు పిహెచ్ఎన్ సరస్వతి ఆరోగ్య సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎస్.వి.ఆర్ కళాశాల విద్యార్థి



**సిరివెళ్ల(నంది పత్రిక)** ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎస్వీఆర్ విద్యార్థి ఎంపిక ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు ఎస్.వి.ఆర్ కళాశాల విద్యార్థి కి. హిమబిందు ఎంపిక కావడం గర్వకారణమని కళాశాల ప్రిన్సిపల్ హరి ప్రసాద్ రెడ్డి తెలిపారు. జేఎన్టీయూ తరపున మహిళల బాల్ బ్యాడ్మింటన్ విభాగంలో కి. హిమబిందు ప్రాతినిధ్యం వహిస్తూ, 2026 ఫిబ్రవరి 11 నుంచి 15వరకు అన్నా యూనివర్సిటీ చెన్నై లోని దిండిగల్ విశ్వవిద్యాలయంలో నిర్వహించనున్న ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా కళాశాల ఎండీ ఎస్. దినేష్ రెడ్డి మరియు ప్రిన్సిపల్ హరి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ, బాల్ బ్యాడ్మింటన్లో తన ప్రతిభను మరింతగా ప్రదర్శించి కళాశాలకు, స్వగ్రామానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పీడీ విల్సన్ కుమార్, కళాశాల అధ్యాపకులు పాల్గొని విద్యార్థిని అభినందించారు.

## వరల్డ్ క్యాన్సర్ డే స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ప్రత్యేక అవగాహన



**వెలుగోడు, ఫిబ్రవరి 04 (నంది పత్రిక)** స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ వాలంటరీ హెల్త్ అసోసియేషన్ సహకారంతో వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా ఎస్ హెచ్ జి నాయకులు మరియు మహిళా సంఘ సభ్యుల కోసం క్యాన్సర్ అవగాహన కార్యక్రమం జరిగింది. స్టార్ యూత్ అసోసియేషన్ టీమ్ సభ్యురాలు ఆర్. లక్ష్మి అధ్యక్షత వహించారు. ఆమె ప్రధాన వక్తగా పాల్గొని ఎస్ హెచ్ జి కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ సునీత ని ఆహ్వానించి, ఉత్సాహంగా పాల్గొన్న మహిళా సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలకు నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వంటి వివిధ రకాల క్యాన్సర్లకు కారణాలు, లక్షణాలు మరియు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ప్రపంచవ్యాప్తంగా 70 శాతం పైగా క్యాన్సర్ నియంత్రణలోకి వస్తున్నాయని , ప్రస్తుతం క్యాన్సర్ బాధితులు గతంలో కంటే ఎక్కువ కాలం జీవిస్తున్నారని తెలిపారు. దీని కారణంగా ప్రధాన నివారణ చర్యలు మరియు ఆధునిక టార్గెటెడ్ థెరపీ చికిత్సకు రావడం వల్ల వ్యాధిని నియంత్రించి ఆయుష్షును పెంచుతున్నట్లు వివరించారు. నిపుణులు చెప్పిన ప్రకారం, భారతదేశంలో ప్రతి సంవత్సరం సుమారు 10 లక్షల 47 వేల మంది క్యాన్సర్ బారిన పడినట్లు అంచనా. అవగాహన వల్ల వ్యాధిని తొలినాళ్లలోనే గుర్తించడం సాధ్యమవుతుందని, దీని ద్వారా క్యాన్సర్ కేసుల సంఖ్య తగ్గే అవకాశం ఉందని తెలిపారు. క్యాన్సర్పై విజయం సాధించాలంటే వ్యాధిని అడ్డుకోవాలని, అందుకే ప్రతి ఒక్కరూ క్యాన్సర్పై మరింత అవగాహన పెంచుకోవాలని సి ఆర్ పి సునీత తెలిపారు.

## జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోనికి తీసుకువెళ్ళాలి

**స్థానిక సంస్థ ఎన్నికలలోపోటీ కి జనసేన నాయకులు సిద్ధంగా ఉండలి**

**మంత్రాలయం జనసేన పార్టీ ఇన్చార్జ్ వాల్మీకి బి. లక్ష్మన్న**



**మంత్రాలయం , న్యూస్ :-** జనసేన పార్టీ అధినేత , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోనికి తీసుకువెళ్ళాలని మంత్రాలయం జనసేన పార్టీ ఇన్చార్జ్ , రాష్ట్ర ఐక్య వాల్మీకి పోరాట కమిటీ అధ్యక్షులు బి. లక్ష్మన్న పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రమైన పెద్దకడబూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన జనసేన పార్టీ ముఖ్య నాయకులు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనసేన పార్టీ సిద్ధాంతాలను, ప్రజల్లోకి తీసుకువెళ్లాలి ,జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు. రాబోవు స్థానిక సంస్థ ఎన్నికలలో జనసేన పార్టీ తరపున పోటీ చేయడానికి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కే. పవన్ కళ్యాణ్ కృషితోనే రాష్ట్రంలోనూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్డీఏ కూటమి ఏర్పడడానికి కే .పవన్ కళ్యాణ్ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు... రాష్ట్రంలోనూ కేంద్రంలోనూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఉంది కనుక రుణాంధ్రప్రదేశ్ నుంచి స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా అభివృద్ధి దిశలో పరుగులు పెడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ పెద్దకడబూరు మండల అధ్యక్షులు జి బజారి, సింగిల్ విండో డైరెక్టర్ ఎస్ హనుమేష్, మండల ఉపాధ్యక్షులు రెడ్డి అలీ భాష, చెన్నారెడ్డి, సయ్యద్, గౌస్, ప్రభుదాస్, తాఎన్న, జయపాల్, సుందరం, ఆంజనేయ, ఈరన్న, ఆనంద్, పవన్, వీరేష్, మహాదేవప్ప, సూరి,నరసింహులు, బొజ్జప్ప,మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీలకు ఉపాధి పనులు లేకుండా చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కుట్రలను నిలదీయండి

**9న ఏపీవో కార్యాలయం ముందు జరుగు ధర్నాలను జయప్రదం చేయండి**




**బద్వేల్ ఫిబ్రవరి 04నంది పత్రిక :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రపూరితంగానే ఉపాధి హామీ చట్టాన్ని తూట్లు పొడిచే విధంగా వ్యవహరిస్తున్నదని అందరూ దీన్ని కాపాడుకునే బాధ్యత గాఉద్యమించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం(దీఖవీఖ) బద్వేల్ ఏరియా అధ్యక్షుడు పొంగూరు నాగరాజు ఏరియా వర్కింగ్ ప్రెసిడెంట్ ఖాదర్ భాషాలు కోరారు బుధవారం గోపవరం మండలం పి పి కుంట వద్ద కరపత్రాలు పంపిణీ వేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఉపాధి కూలీల కుటుంబాలకు ఆసరా నిలిచిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం నేడు కేంద్రంలో వచ్చిన బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ విబిజి రాంజీ బిల్లును తీసుకురావడం చూస్తుంటే గ్రామీణ ప్రాంతాలలో మళ్లీ పాత రోజులు వచ్చే అవకాశం ఉందని వలసలు ఆత్మహత్యలు నివారించాలంటే ఈ పథకం కచ్చితంగా యధావిధిగా కొనసాగించాల్సిందేనని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ వాటాను పెంచినప్పటికీ కూటమి ప్రభుత్వం ఒక్క మాట కూడా మాట్లాడలేక నరేంద్ర మోడీ ప్రభుత్వానికి భజన చేస్తున్నదని గోపవరం మండలంలో పలు గ్రామాలలో గతంలో పనిచేసిన పూర్తిస్థాయిలో బిల్లు చెల్లించలేదని అధికారులకు కూడా ఈ పథకం ఉంటుందో లేదో మా ఉద్యోగాలు ఉంటాయో ఉడుతాయో అనే అభద్రతాభావంతో ఉన్నారని తక్షణం ఈ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు అందుకే ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన తిరిగి అవగాహన సమావేశాలు పెట్టి ఈనెల తొమ్మిదిన ఏపీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకురాలు మేరువ లక్ష్మమ్మ, వెంకటేష్ పుల్లయ్య సంటయ్య సుబ్బారెడ్డి కిషోర్ గురయ్య శ్యామలమ్మ తదితరులు పాల్గొన్నారు



## ట్రాన్సఫర్మర్ల వద్ద అదాని మీటర్లు



**బండిఆత్మకూరు నందిపత్రిక ఫిబ్రవరి 4:** విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల వద్ద అదాని కంపెనీ కి చెందిన మీటర్లను ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. బండిఆత్మకూరు లోని 100కేవీ, 63కేవీ ట్రాన్స్ఫార్మర్ల వద్ద బుధవారం నాటి నుండి ఈ మీటర్లను బిగిస్తున్నారు. ఈ మీటర్ల ఏర్పాటు వల్ల విద్యుత్ చౌర్యాన్ని సులభంగా గుర్తించ వచ్చునని పేర్కొంటున్నారు. ప్రతి నెలా విద్యుత్ రీడర్లు వినియోగదారులకు సంబందించిన మీటర్లకు రీడింగ్ తీస్తారు. గ్రామంలోని మొత్తము మీటర్లకు సంబందించిన విద్యుత్ బిల్లులను చెల్లించిన తర్వాత మొత్తం రీడింగ్ ను ఆయా ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఏర్పాటు చేసిన అదాని మీటర్లతో పోల్చి చూస్తారు. అదాని మీటర్ లో కంటే రీడింగ్ ల లోడ్ తక్కువ గా వస్తే ఆ ప్రాంతంలో విద్యుత్ చౌర్యం జరిగిందని గుర్తించి తదుపరి చర్యలు తీసుకుంటారు. మండలం లోని అన్ని గ్రామాలలో ఉన్న 100కేవీ, 63కేవీ ట్రాన్స్ఫర్ ల వద్ద అదాని మీటర్లను ఏర్పాటు చేసేందుకు విద్యుత్ శాఖ చర్యలు తీసుకుంటూవుంది.

## లోకేష్ నిర్వహించిన ఎంపీ ల సమావేశంలో పాల్గొన్న ఎంపీ బస్తిపాటి నాగరాజు

**కర్నూలు నంది పత్రిక....** పలువురు కేంద్ర మంత్రులతో సమావేశంలో భాగంగా ఢిల్లీలో పర్యటించిన రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కి కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తన స్వగృహంలో అల్పాహార విందు ఏర్పాటు చేశారు... ఈ కార్యక్రమంలో సహచర టీడీపీ ఎంపీలతో కలిసి కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఎంపీ నాగరాజు లోకేష్ కి శాలువాతో సత్కరించారు... విందు అనంతరం మంత్రి లోకేష్ ఎంపీలతో సమావేశామయ్యారు... రాష్ట్ర ప్రయోజనాల సాధన కోసం అందరు కలసికట్టుగా పని చేయడం తో పాటు,రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా సమన్వయతో ముందుకు సాగాలని సమావేశంలో లోకేష్ సూచించినట్లు ఎంపీ నాగరాజు తెలిపారు...



## ప్రభుత్వాలు శాశ్వతం కాదు... రాజ్యసభలో కమల్ హాసన్ తొలి ప్రసంగం

ప్రముఖ నటుడు, మక్కల్ నీది మయ్యం (వీచీవీ) అధినేత కమల్ హాసన్ రాజ్యసభలో తన తొలి ప్రసంగంతో ఆకట్టుకున్నారు. బుధవారం నాడు బడ్జెట్ సమావేశాల్లో భాగంగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో ఆయన పాల్గొన్నారు. ఏ ప్రభుత్వమూ శాశ్వతం కాదని, అధికారం ఎవరికీ శాశ్వతం కాదనే విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆయన హితవు పలికారు. “వివిధ రంగాలకు చెందిన వారు తమ ప్రజల తరఫున మాట్లాడేందుకు ఈ సభలోకి ప్రవేశించడానికి అనేక ద్వారాలు తెరుచుకుంటాయి. నాకు మాత్రం సినిమా ద్వారా ఆ ద్వారం తెరుచుకుంది“ అని కమల్ హాసన్ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. తనకు మద్దతిచ్చిన తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్కు కృతజ్ఞతలు తెలిపారు. పెరియార్, సి.ఎన్. అన్నాదురై, మహాత్మా గాంధీ వంటి మహనీయుల ప్రభావం తన ఆలోచనలు, రాజకీయాలపై ఉందని పేర్కొన్నారు. “మా భాష, సంస్కృతి, హక్కులపై ఎలాంటి దాడి జరిగినా ఎదుర్కోవాలని నేర్పిన సి.ఎన్. అన్నాదురై నాకు తమిళాన్ని పరిచయం చేశారు“ అని కమల్ గుర్తుచేసుకున్నారు. ప్రజాస్వామ్యంపై మాట్లాడుతూ, “ఈ ప్రజాస్వామ్య రథం భేదాభిప్రాయాలను అధిగమించి ముందుకు సాగాలి కానీ, ప్రజలను అణచివేయకూడదు. దానిని మేము అనుమతించం“ అని హెచ్చరించారు.

# చిన్న,వీధి వ్యాపారస్తుల సంక్షేమానికి సహకరిస్తాం: ఎన్ఎండి ఫిరోజ్

### నంద్యాల పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన ఫిరోజ్ ను సత్కరించిన నంద్యాల జిల్లా చిన్న,వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం

నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 4 ( నంది పత్రిక ) నంద్యాల పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శిగా మూడవసారి ఎంపికైన ఎన్ఎండి ఫిరోజ్ ను నంద్యాల జిల్లా చిన్న,వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధులు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ చిన్న వీధి వ్యాపారస్తుల సంక్షేమం కోసం సహకరిస్తామని, వారి ప్రయోజనాలు కాపాడుతామని అన్నారు. గుర్తింపు కార్డులు లేనివారికి కొత్త కార్డులు అందజేస్తామన్నారు. మెప్మా ద్వారా వారికోసం కేటాయించిన సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వీధి వ్యాపారస్తుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ప్రజలకు,పార్టీ కార్యకర్తలకు నిరంతరం అందుబాటులో ఉంటామని,ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ముందుంటామని తెలిపారు. డాక్టర్ రవి కృష్ణ చిన్న,వీధి వ్యాపారస్తుల ప్రయోజనాల కోసం చాలా సంవత్సరాలుగా ముందుండి నడిపించడం అభినందనీయం అన్నారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ "కేంద్ర వీధి వ్యాపారస్తుల జీవనోపాధి రక్షణ చట్టం" ప్రకారం వారి ప్రయోజనాలను కాపాడడం అవసరమన్నారు. టౌన్ వెండింగ్ కమిటీ మున్సిపాలిటీ తరపున ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.మంత్రి ఫరూక్, తెలుగుదేశం పార్టీ యువ నేతలు ఫయాజ్,ఫిరోజ్ వీధి వ్యాపారస్తులకు నిరంతరం అండగా నిలుస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా చిన్న,వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా,ప్రధాన కార్యదర్శి చిన్న మాతంగి ఉమా మహేష్, ఉపాధ్యక్షులు అజీజ్ ఖాన్,మద్దినేని వెంకటరమణ,సంయుక్త కార్యదర్శులు షేక్ ఖాజా హుస్సేన్ బాణాల వెంకటేశ్వర్లు ఆచారి,కార్యవర్గ సభ్యులు శివ ఆచారి, షేక్ పాంశావళి, గంగిశెట్టి, షేక్ అన్వర్ భాష,షేక్ నాజర్ భాష, ఆకుమల్ల శ్రీనివాసులు, ఆకుమల్ల వెంకటరమణ, పెద్ద సంఖ్యలో చిన్న, వీధి వ్యాపారస్తులు పాల్గొన్నారు.



# ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ అవగాహన ర్యాలీ





### నిర్వహించిన ఉదయానంద కార్కినోస్ క్యాన్సర్ ఆస్పత్రి, ఐఎంఏ, నంద్యాల రోటరీ క్లబ్. ప్రారంభించిన ఏ ఎస్ పి జావలి ఆల్ఫోన్స్

నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 4 ( నంది పత్రిక ) బుధవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం పురస్కరించుకుని స్థానిక ఉదయానంద కార్కినోస్ క్యాన్సర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో, నంద్యాల ఐఎంఏ, నంద్యాల రోటరీ క్లబ్, మహిళా వైద్య విభాగం, రోటరీ ఇన్నర్ వీల్ నిర్వహణలో ఉదయానంద ఆసుపత్రి నుండి క్యాన్సర్ పై ప్రజా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఏ ఎస్ పి జావలి ఆల్ఫోన్స్ ముఖ్యఅతిథిగా పాల్గొని క్యాన్సర్ పై అవగాహన కరపత్రాలు ఆవిష్కరించి, ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా జావలి ఆల్ఫోన్స్ మాట్లాడుతూ క్యాన్సర్ ను ప్రాథమిక దశలో గుర్తించడానికి, తదుపరి పూర్తిస్థాయి చికిత్స అందించి నయం చేసుకోవడానికి అత్యంత ఆధునిక వైద్య పరికరాలు, విధానాలు, ఔషధాలు అందుబాటులోకి వచ్చాయని, ప్రాథమిక దశలో గుర్తించడానికి అవసరమైన పరీక్షలు చేయించుకోవడానికి ప్రజలు సంకోచం లేకుండా ముందుకు రావలసిన అవసరం ఉందని అన్నారు. ఉదయానంద కార్కినోస్ క్యాన్సర్ ఆసుపత్రిలో రొమ్ము క్యాన్సర్ ప్రాథమిక దశలో గుర్తించడానికి ప్రతి శనివారం నిర్వహించే ఉచిత ఓపి కార్యక్రమాన్ని ఏఎస్పీ జావలి ఆల్ఫోన్స్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయా నంద కార్కినోస్ క్యాన్సర్ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సాయి ప్రణీత్, డాక్టర్ సుస్మిత, డాక్టర్ కుషాల్, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, , నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్,మహిళా వైద్య విభాగం అధ్యక్షురాలు డాక్టర్ మాధవి మాట్లాడుతూ శరీరంలోని వివిధ అవయవాలలో క్యాన్సర్ ను ప్రాథమిక దశలో గుర్తించే లక్షణాలపై ప్రజలలో అవగాహన పెంచడం అవసరం అన్నారు. తద్వారా ప్రాథమిక దశలో గుర్తించే పరీక్షలు నిర్వహించి, అవసరమైన చికిత్స విధానాలు అనుసరించి క్యాన్సర్ నుండి కాపాడవచ్చు అని అన్నారు. రోటరీ మాజీ గవర్నర్ కల్లూరి రామలింగారెడ్డి, నంద్యాల రోటరీ క్లబ్ అధ్యక్షులు వివేకానంద రెడ్డి,ఇన్నర్ వీల్ అధ్యక్షురాలు మల్లీశ్వరి మాట్లాడుతూ అంతర్జాతీయ రోటరీ క్లబ్ తరపున క్యాన్సర్ పరీక్షలకు ఉపయోగపడే 60 లక్షల రూపాయల విలువ చేసే పరికరాలు ఉదయానంద కార్కినోస్ క్యాన్సర్ ఆసుపత్రి కి అందించామని వాటిని ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఉదయా నంద ఆసుపత్రి వైద్యులు జీర్ణకోశ వ్యాధి నిపుణులు డాక్టర్ భార్గవ రెడ్డి, క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ సాయి ప్రణీత్, రేడియేషన్ క్యాన్సర్ స్పెషలిస్ట్ డాక్టర్ సుష్మిత, మెడికల్ క్యాన్సర్ స్పెషలిస్ట్ డాక్టర్ కుశాల, ఆసుపత్రి డైరెక్టర్ పరమేశ్వర రెడ్డి, మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి, గుండె జబ్బుల నిపుణులు డాక్టర్ రామేశ్వర్ రెడ్డి, స్త్రీ వ్యాధి నిపుణు రాలు డాక్టర్ గీతావాణి,

శస్త్ర చికిత్స నిపుణులు నాగ సుదర్శన్ రెడ్డి, నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్, కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ, మాజీ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు, రాష్ట్ర కార్యవర్గ కమిటీ సభ్యులు డాక్టర్ విజయభాస్కర రెడ్డి, డాక్టర్ వసుధ, మహిళా వైద్య విభాగం కార్యదర్శులు డాక్టర్ సునీత, డాక్టర్ శైలజ, సీనియర్ మహిళా వైద్యులు డాక్టర్ నాగమణి, డాక్టర్ నర్మద, రోటరీ క్లబ్ మాజీ గవర్నర్ కల్లూరి రామలింగారెడ్డి,అధ్యక్షులు వివేకానంద రెడ్డి, సీనియర్ సభ్యులు

కైలాసనాథరెడ్డి, ప్రసాదరెడ్డి, లక్ష్మీనారాయణ, చిత్తలూరి రామచంద్రయ్య, ఇన్నర్ వీల్ అధ్యక్షురాలు మల్లీశ్వరి, ఇన్నర్ విల్ సభ్యులు సువర్చల, వసుంధర, ఉదయానంద ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.





# లయన్స్ ఇంటర్నేషనల్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా నంద్యాలలో "ఫీడ్ ది హంగర్" సేవా కార్యక్రమం 9 ఏళ్లుగా నిరంతర అన్నప్రసాదం



నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 4 ( నంది పత్రిక )లయన్స్ ఇంటర్నేషనల్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా, 2017 నవంబర్ నెలలో నంద్యాల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో "ఫీడ్ ది హంగర్" సేవా కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులతో పాటు వారి సహాయకులకు ఉచిత భోజనాన్ని అందించడం. ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా రోగులకు ఆహారం అందించబడుతున్నప్పటికీ, వారితో వచ్చే సహాయకులకు భోజనం అందక ఇబ్బందులు ఎదురవుతున్న పరిస్థితిని గుర్తించిన నంద్యాల సేవ ప్రగతి లయన్స్ క్లబ్, దాతల సహకారంతో మధ్యాహ్నం మరియు సాయంత్రం వేళల్లో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రస్తుతం ఈ కార్యక్రమం ద్వారా ప్రతిరోజూ సుమారుగా 600 మందికి పైగా ఆకలితో ఉన్నవారికి భోజనం అందించబడుతోంది. నంద్యాలతో పాటు పరిసర గ్రామాల నుంచి పేద ప్రజలు వైద్య నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి వస్తుండటంతో, ఈ సేవ వారికి గొప్ప ఊరటగా నిలుస్తోంది. గత 9 సంవత్సరాలుగా ఎటువంటి విరామం లేకుండా, ఒక్కరోజు కూడా ఆగకుండా కొనసాగుతున్న ఈ సేవ ఇప్పటివరకు 19 లక్షల మందికి పైగా ఆకలితో ఉన్నవారికి అన్నప్రసాదం అందించింది. ఈ కార్యక్రమం ఒక సేవా కార్యక్రమంగా మాత్రమే కాకుండా, ఒక మహా యజ్ఞం, ఒక నారాయణ సేవగా నిలిచింది. నంద్యాలలో ప్రారంభమైన ఈ ఫీడ్ ది హంగర్ కార్యక్రమం స్ఫూర్తితో, ఇతర లయన్స్ క్లబ్బులు కూడా తమ తమ ప్రాంతాల్లో ఇలాంటి సేవా కార్యక్రమాలను ప్రారంభించాయి. ప్రస్తుతం ప్రొద్దుటూరు, కడప, బేతంచర్ల, మదనపల్లి, నెల్లూరు, విజయవాడ, కాకినాడ వంటి ప్రాంతాల్లో కూడా ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతోంది. సేవే నాయకత్వమనే భావనతో, సమాజంలో ఆకలిని నిర్మూలించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం ముందుకు సాగుతుందని నంద్యాల సేవ ప్రగతి లయన్స్ క్లబ్ ప్రతినిధులు తెలిపారు.



# గ్రూప్-2 విజేత, పూర్వ విద్యార్థిని ఇట్టే విజయలక్ష్మికి ఘన సన్మానం



నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 4 ( నంది పత్రిక ) శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో ఇటీవల విడుదలైన ఏపీపీఎస్సీ గ్రూప్-2 ఫలితాల్లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ (ఆూఆూ)గా ఎంపికైన కళాశాల పూర్వ విద్యార్థిని ఇట్టే విజయలక్ష్మిని కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది.

**విజేత నేపథ్యం, కృషి:** రుద్రవరం మండలం, యల్లావత్తుల గ్రామానికి చెందిన ఒక సామాన్య వ్యవసాయ కుటుంబం నుండి వచ్చిన విజయలక్ష్మి, 2014-17 విద్యా సంవత్సరంలో శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో విద్యాభ్యాసం చేశారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న సమయంలో చుట్టుపక్కల వారి నుండి ఎదురైన విమర్శలను, సామాజిక ఇబ్బందులను అధిగమించి ఆమె ఈ విజయాన్ని అందుకున్నారు.

**సన్మాన కార్యక్రమం - ముఖ్య అతిథుల ప్రసంగాలు:** ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ప్రొఫెసర్ జి. రామకృష్ణ రెడ్డి ఆమెను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. ఆయన మాట్లాడుతూ:"గ్రామీణ నేపథ్యం నుండి వచ్చి, పట్టుదలతో గ్రూప్-2 వంటి ప్రతిష్టాత్మక పరీక్షలో విజయం సాధించడం గర్వకారణం. విద్యార్థులందరూ ఆమెను స్ఫూర్తిగా తీసుకోవాలి."

**విజేత స్ఫూర్తిదాయక సందేశం:** సన్మానం అనంతరం విజయలక్ష్మి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. తన విజయ ప్రస్థానంలో తన భర్త అందించిన ప్రోత్సాహం మరువలేనిదని ఆమె ఎమోషనల్ అయ్యారు. **పట్టుదల:** ఆర్థిక ఇబ్బందులు, సామాజిక ఒత్తిళ్లు ఉన్నప్పటికీ లక్ష్యంపై దృష్టి పెడితే విజయం సాధ్యమని వివరించారు. **స్ఫూర్తి:** ప్రతి ఒక్కరూ తమ కలలను నిజం చేసుకునే వరకు విశ్రమించకూడదని విద్యార్థులను ఉత్సాహపరిచారు.

**పాల్గొన్న ప్రముఖులు:** ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ ప్రగతి రెడ్డి, అధ్యాపక బృందం , విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విజయలక్ష్మి సాధించిన ఈ ఘనతను కొనియాడుతూ ఆమెకు అభినందనలు తెలిపారు.




# స్క్రీనింగ్‌తోనే క్యాన్సర్‌పై విజయం సాధ్యం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవంలో అవగాహన కార్యక్రమం



బద్వేల్, ఫిబ్రవరి 4( నంది పత్రిక):క్యాన్సర్‌ను ముందుగానే గుర్తిస్తే ప్రాణాపాయం నుంచి బయటపడవచ్చని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తొట్టిగారిపల్లి వైద్యాధికారి డాక్టర్ జి. రాజేష్ కుమార్ తెలిపారు. (04-02-2026) న ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని సురేందర్ నగర్, కోట వీధి పట్టణ గ్రామీణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది శ్రీ గాయత్రీ జూనియర్ కాలేజ్‌లో విద్యార్థినీ విద్యార్థులకు క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ జి. రాజేష్ కుమార్ మాట్లాడుతూ క్యాన్సర్ లక్షణాలు, వ్యాప్తి చెందే విధానం, స్క్రీనింగ్ ప్రాముఖ్యత, ఆరోగ్యకరమైన జీవనశైలి పాటించాల్సిన అవసరంపై వివరించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ కార్యక్రమం నిర్వహించి అవగాహన పెంచారు. కార్యక్రమం అనంతరం మున్సిపాలిటీ ప్రధాన వీధులలో అవగాహన ర్యాలీ నిర్వహించి, క్యాన్సర్ నివారణపై ప్రజల్లో చైతన్యం కలిగించేలా ప్రతిజ్ఞ చేపట్టారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జె. వినయ్ కుమార్, డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ సౌమ్య, బద్వేల్ సబ్ యూనిట్ ఆఫీసర్ టీ. నర్సింహారెడ్డి, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి. వెంగయ్య, శ్రీ చైతన్య జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ, కరస్పాండెంట్ రామ్మోహన్ రెడ్డి, అధ్యాపకులు, హెల్త్ అసిస్టెంట్ వి. జనార్దన్ రావు, శ్రీరాములయ్య, మెడో కేర్ క్యాన్సర్ కేర్ ఎగ్జిక్యూటివ్ శివరాం, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు



# ఇరుముడి ధరించి శ్రీశైలంకు బయలుదేరిన ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి

మంత్రాలయం , న్యూస్ :- శివమాలలో భాగంగా మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి ఇరుముడి ధరించి బుధవారం శ్రీశైలం కు బయలుదేరారు. ముందుగా మంత్రాలయం మండలం రాంపురం గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం లో ఇరుముడికి ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. అనంతరం ఆయన శిరస్సు పై ఇరుముడి ధరించారు. ఆయనకు కొంతమంది శివస్వాములు పూలమాలలు వేసి శ్రీశైలం కు సాగనంపారు. వారితో బాల స్వాములు, ఇతర స్వాములు తదితరులు ఉన్నారు.



# గిరిజనుల గోడు అధికారులకు పట్టాదా.....





**ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్**

**చెంచు గిరిజనుల పట్ల హౌసింగ్ అధికారుల నిర్లక్ష్యం**

**ఇళ్ల నిర్మాణ బిల్లులను వెంటనే మంజూరు చేయాలని నంద్యాల హౌసింగ్ కార్యాలయం వద్ద పాణ్యం చెంచు మహిళలు ఆందోళన**

**పట్టించుకోని ఐటిడిఏ అధికారులు..**

బిల్లులు మంజూరయ్యే వరకు కార్యాలయం వద్ద నిరాహార దీక్షకు సిద్ధమవుతాం... జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర కార్యదర్శి రవి నాయక్, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు నారాయణమ్మ, నాగశేషులు అధికారులకు హెచ్చరిక

నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 4 ( నంది పత్రిక ) అట్టడుగున నివసిస్తున్న పాణ్యం చెంచు ప్రజల గోడు హౌసింగ్ అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరిస్తూ వారిపట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు నారాయణమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. కట్టుకున్న ఇళ్ల నిర్మాణ హౌసింగ్ బిల్లులు మంజూరు కాకపోవడంతో బుధవారం నంద్యాల హౌసింగ్ కార్యాలయం వద్ద పాణ్యం చెంచు మహిళలు బైఠాయించి ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర కార్యదర్శి రవి నాయక్ వారికి మద్దతుగా నిలిచారు. సందర్భంగా రాజు నాయక్, నారాయణమ్మ మాట్లాడుతూ నంద్యాల జిల్లా పాణ్యం చెంచు కాలనీలో ప్రభుత్వం 175 మందికి ఇల్లు మంజూరు చేసింది. వీరిలో కొందరు ఇల్లు దాదాపు పూర్తి చేసుకున్నారు ప్రభుత్వ నిబంధనల మేరకు ఒక్కొక్క ఇంటికి నాలుగు దఫాలుగా హౌసింగ్ అధికారులు బిల్లులు చెల్లించాల్సి ఉంటుంది. అయితే 45 మంది లబ్ధిదారులకు మాత్రమే కొంత బిల్లులు మంజూ రయ్యాయి. మిగతా వారికి బిల్లులు చెల్లించకపోవడంతో గిరిజనులు చాలా అవస్థలు పడుతున్నారన్నారు. అన్ని ప్రాంతాల్లో పునాదులు అయిపోయిన తర్వాత నుంచి వరుస బిల్లులు చెల్లిస్తున్నారని నంద్యాల జిల్లాలో హౌసింగ్ అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారని మహిళలు ధ్వజమెత్తారు. పూట గడవక అవస్థలు పడుతున్న గిరిజనుల పైన అధికారులు నిర్లక్ష్య ధోరణిలో వ్యవహరిస్తున్నారన్నారు. అప్పులు చేసి ఇల్లు కట్టుకున్న వారికి నేటికి ఒక పైసా డబ్బులు పడకపోవడంతో అయోమయంలో ఉన్నారన్నారు.

ఇల్లులు పూర్తికాక ఒకవైపు అప్పులు మరోవైపు బిల్లులు రాక ..మరోవైపు రాత్రి వేళలో పాములు, తేళ్ల, మధ్యన నిద్రిస్తున్నారని అన్నారు. ఐ టి డి ఏ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. కనీసం ఒక్కసారైనా చెంచు కాలనీకి వచ్చి పర్యవేక్షణ చేకపోవడం దారుణం అన్నారు. ఉన్న గుడిసెలు తీసేసి ఇల్లు నిర్మాణం చేస్తున్న చోటే తలదాచుకోవాల్సిన పరిస్థితి పాణ్యం చెంచు ప్రజల దుస్థితి ఉందన్నారు. బిల్లులు మంజూరు చేయకపోతే హౌసింగ్ కార్యాలయం వద్దనే వంట వార్పు ఏర్పాటు చేసి ఉండాల్సి వస్తుందన్నారు.





# సంచలనాలకు మరో రూపం.. గోళ్ళ రాజేష్..

**గోళ్ళ రాజేష్ ఆధ్వర్యంలో గృహిణీ.. ఆర్థిక.. సిరోధిని.. నూతన పథకం**

**అతి త్వరలో ప్రారంభం..**

**నంద్యాలలోని ప్రతి వార్డు నుండీ 25 మహిళలకు కలిపి 5,00000 లక్షలు రూపాయలు వడ్డీ లేని ఆర్థిక సహాయం..**

**మన హిందూ దేశ ధర్మం ప్రకారం ఎక్కడ స్త్రీలు పూజించబడతారో..ఎక్కడ స్త్రీలు గౌరవించబడతారో అక్కడ సాక్షాత్తు దేవతలు పూజలు అందుకుంటారని ప్రతితీ..**



నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 4 ( నంది పత్రిక ) సాధారణంగా మన ఇంటి గృహిణీమణులు వారు ధనికులైన,పేద, మద్యతరగతి స్త్రీలు మన కుటుంబంలో తల్లిగా,అక్కగా, చెల్లిగా, గృహిణిగా కుటుంబంలోని తన తల్లీ,తండ్రుల కుటుంబం అయినా,వారి మెట్టినింటి కుటుంబానికి అయినా మహిళలు గృహిణిగా మారగానే వారిరువురి కుటుంబ బాధ్యతలు సమంగా,సక్రమంగా ఇరు కుటుంబాలకు సమాజంలో కీర్తి,ప్రతిష్టలు తారాస్థాయికి చేరేసేందుకు కీలక పాత్ర మహిళలు పోషిస్తారు అన్నది అతిశయోక్తి కాదు. ఇదే విషయాన్ని మరోసారి నారీ లోకం ఆర్థికంగా బలోపేతం కావాలని ఒక అన్నగా మన నంద్యాల నియోజకవర్గంలోని పొదుపు మహిళలు కాని సాధారన నంద్యాల నియోజకవర్గంలోని మహిళలకు వడ్డీ లేని రునాలను అందించి మహిళలకు తమ కుటుంబానికి ఆర్థికంగా తన వంతు సహాయ సహకారాలను అందించే ఆత్మస్థైర్యాన్ని నింపాలని గొప్ప దాతృత్వం తో నియోజకవర్గంలోని పేద, మద్యతరగతి మహిళలకు వడ్డీ లేని రుణాలను ఒక వార్డు నుండీ 25 మంది మహిళలుగా ఉంటే మీకు మీరే ధాన్యరాసి గణులు. మహిళలలో ఉండే ఓపిక , సహనం భూదేవి తో సమానం అలాంటి మహిళలు కొందరు తమ వద్ద ఎంత తెలివి తేటలు ఉన్నప్పటికీ ఆర్థికంగా సహకారాలు లేక వెనకడుగు వేస్తున్నారన్న విషయం తెలుసుకున్న మన నంద్యాల వాసి ప్రముఖ వ్యాపారవేత్త,సామాజికవేత్త గోళ్ళ రాజేష్ వడ్డీ లేని రుణాలు మంజూరు చేయాలని సంకల్పించారు.

**అతి త్వరలోనే దీనికి సంబంధించిన పూర్తి కార్యాచరణ వివరిస్తాం..**

మరిన్ని వివరాలు ఎలా, ఎవరిని సంప్రదించాలి అంటే..

మా కార్యాలయం..నంద్యాల నూనెపల్లే కరేంట్ ఆఫీస్ ఎదురుగా సాయి ఆనంద నిలయం కాంప్లెక్స్ ఫస్ట్ ఫ్లోర్ 4వ నంబర్ నందు ఉన్న మా కార్యాలయం నందు సంప్రదించండి..

# ఆర్టీవో అధికారులపై చర్యలు తీసుకోవాలి



**జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు డిమాండ్**

కొత్తపల్లి - నంది పత్రిక : ఆర్టీవో పై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ లింగాల నాగరాజు డిమాండ్ చేశారు ఈ సందర్భంగా లింగాల నాగరాజు టిప్పర్లను నిలిపి ఆయన మాట్లాడుతూ కొత్త మాడుగుల లింగాపురం మధ్యలో తోలుతున్న టిప్పర్లకు పరిధికి మించి 30 టన్నులకు పర్మిషన్ ఆర్టీవో ఎలా ఇచ్చాడో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామీణ రోడ్లమీద 15 టన్నుల కంటే ఎక్కువ పర్మిషన్ ఇవ్వకూడదని కానీ ఆర్టీవో అధికారులు 30 టన్నులు తోలుతున్న టిప్పర్లను ఎందుకు వదిలేస్తున్నాడో అర్థం కావడం లేదని ఆయన అన్నారు. గతంలో పరిమితి కి మించి పర్మిషన్ ఇవ్వడం వల్ల చెలిమిళ్ల లింగాల రోడ్డు అదే మాదిరిగా కృష్ణారావుపేట ఆనందపురం రోడ్లు అస్తవ్యస్తంగా పాడైపోయాయిని ఇప్పుడు మళ్లీ పర్మిషన్ ఇచ్చి మరిన్ని రోడ్లు పాడు చేస్తున్నారన్నారు. గతంలో పాడుచేసిన రోడ్లనే గుత్తేదారు గానీ పర్మిషన్ ఇచ్చిన ఆర్టీవో అధికారులు గాని రోడ్లను బాగు చేసిన దాఖలాలు లేవని గ్రామీణ ప్రాంత ప్రజలు అస్తవ్యస్తంగా ఉన్న చింద్రమైన రోడ్లపై టూ వీలర్స్ ట్రాక్టర్లు మనుషులు నడవడానికి కూడా వీలు లేకుండా రోడ్లు పాడైపోయాయిని ఆ రోడ్లను గుత్తేదారు వేస్తాడా లేకపోతే పర్మిషన్ ఇచ్చినటువంటి ఆర్టీవో అధికారులు వేస్తారో వాళ్ళే తెలుసుకోవాలని ఆయన మండిపడ్డారు. ముడుపులు తీసుకొని పరిమితికి మించిన టిప్పర్లకు పర్మిషన్ ఇచ్చిన ఆర్టీవో అధికారులు బాగుంటారు రోడ్లు వేసిన గుత్తేదారు రోడ్లు వేసుకుని వెళ్లిపోతాడు వీరు చేసిన పొరపాట్లకు రోడ్డు వెంట ఉన్న గ్రామాల ప్రజలు నిత్యం నరకయాతన అనుభవిస్తూ ప్రయాణం చేయాల్సిన పరిస్థితి నెలకొందని ఆయన అన్నారు. చెలిమిళ్ళ లింగాల రోడ్డు అదే మాదిరిగా మాడుగుల లింగాపురం రోడ్లు పై అలాగే కృష్ణారావుపేట ఆనందపురం రోడ్ల దుస్థితి పై పర్మిషన్ ఇచ్చిన ఆర్టీవో అధికారులపై ఖచ్చితంగా జిల్లా కలెక్టర్కు అదే మాదిరిగా లోకాయుక్త మానవ హక్కుల కమిషన్కు తీసుకెళ్లి సమస్య పరి ష్కారం అయ్యేవరకు వదిలే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు



# పారిశుద్ధ్యం మెరుగ్గా చేపట్టండి.

**బాలికల పాఠశాలను పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య.**



తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 4 నంది పత్రిక జీవకోనలో పారిశుధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. సమగ్ర శిక్ష నిధులతో జీవకోన లో రియల్స్ స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవశీయ విద్యాలయం (అనాధ బాలికల పాఠశాలను), పారిశుధ్య పనులను బుధవారం సాయంత్రం పరిశీలించారు. తల్లి దండ్రులు లేని సుమారు 85 మంది బాలికలతో ఈ పాఠశాల, హాస్టల్ నిర్వహిస్తున్నామని స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు తెలిపారు. బాడుగలు చెల్లించలేని స్థితిలో ఉన్నామని, మునిసిపల్ స్కూల్ లో అవకాశం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, రక్షణ ఉండేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. మునిసిపల్ స్కూల్ ను పరిశీలించి అవకాశం కల్పించేలా చర్యలు చేపడతామని తెలిపారు. జీవకొనలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. డ్రైనేజి కాలువలు శుభ్రం చేసి, చెత్త కుప్పలు ఎప్పటికప్పుడు తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డి.ఈ.రమణ, సమగ్ర శిక్ష అదనపు ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ గౌరీ శంకర్, సెక్టోరల్ ఆఫీసర్ మీనాక్షి, నగరపాలక సంస్థ పారిశుధ్య సిబ్బంది, ఉన్నారు.



## ఎటువంటి లోటుపాట్లు లేకుండా ముఖ్యమంత్రి వర్యుల పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేయండి

**సీఎం ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్**



కర్నూలు, నంది పత్రిక....ఫిబ్రవరి 6వ తేదీన కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటిస్తున్న నేపథ్యంలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా ముఖ్యమంత్రి వర్యుల పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని సీఎం ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎమ్మిగనూరు మండలం కలుగొట్ల గ్రామంలో ఫిబ్రవరి 6 వ తేది నిర్వహించనున్న పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వర్యులు పాల్గొననున్న నేపథ్యంలో హెలిప్యాడ్, ప్రజావేదిక తదితర ఏర్పాట్లను సీఎం ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, టీడీపీ జిల్లా అధ్యక్షురాలు కృష్ణమ్మ పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ ప్రజా వేదిక ఏర్పాట్లను పరిశీలిస్తూ ఎంట్రన్స్ లో స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజా వేదిక ప్రాంగణంలో ఎక్కువ మంది రైతులు వచ్చే అవకాశం ఉన్నందున బ్యారికేడింగ్, పార్కింగ్ ఏర్పాట్లు పై సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు. హెలిప్యాడ్, పార్టీ కార్యకర్తల సమావేశపు ప్రదేశాలను పరిశీలించారు అనంతరం హెలిప్యాడ్, రోడ్డు మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మాట్లాడుతూ ఈ నెల 6 వ తేదీన ముఖ్యమంత్రి చేతుల మీదుగా పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. వివిధ శాఖల అధికారులు తమకు కేటాయించిన బాధ్యతలను బాధ్యతాయుతంగా నిర్వహించి ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఆదోని ఇంచార్జి ఆర్డీఓ అజయ్ కుమార్, పత్తికొండ ఆర్డీవో భరత్ నాయక్, డిపిఓ భాస్కర్, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వరరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మొండి బకాయిలు రాబట్టాలి

**నగరపాలక సంస్థ కమిషనర్.పి.విశ్వనాథ్**



కర్నూలు నంది పత్రిక..... నగరపాలక సంస్థకు రావాల్సిన మొండి బకాయిలను త్వరితగతిన రాబట్టేందుకు చర్యలు వేగవంతం చేయాలని కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. బుధవారం నగరంలోని వివిధ ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలు చేపడుతున్న పన్ను వసూళ్లను పరిశీలించి, బకాయిల చెల్లింపులో నిర్లక్ష్యం చూపుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. చెక్‌పోస్ట్ సమీపంలోని సోనోవిజన్, పెద్దపాడులోని కింగ్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్స్, వెంకటరమణ కాలనీలోని ఓ భవనాన్ని సీజ్ చేయడానికి వెళ్లగా యజమానులు రెండు రోజుల్లో బకాయిలను చెల్లిస్తామని వ్రాతపూర్వకంగా హామీ ఇచ్చారు. నగర ఆర్థిక స్థిరత్వానికి పన్ను వసూళుఅత్యంత కీలకమని, ప్రతి అధికారి లక్ష్యాలను సాధించేలా కృషి చేయాలని సూచించారు. కార్య క్రమంలో అదనపు కమిషనర్ ఆర్‌జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, ఆర్వో జునైద్, వాజీద్, స్వర్ణలత, ఆర్ఐలు భార్గవ్, తిప్పన్న, రాజు, పాల్గొన్నారు.

# క్యాన్సర్ నియంత్రణకు అవగాహనే ఆయుధం





## క్యాన్సర్ దినోత్సవంలో మంత్రి టీజీ భరత్

## అప్రమత్తంగా ఉంటే ఒక్క ఇంజెక్షన్‌తో క్యాన్సర్ నయం

**కర్నూలు నంది పత్రిక.......** క్యాన్సర్ నియంత్రణకు అవగాహనే ప్రధాన ఆయుధమని, ప్రారంభ దశలో గుర్తిస్తే క్యాన్సర్‌ను పూర్తిగా అదుపులోకి తీసుకురావచ్చని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ అన్నారు. బుధవారం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బచ్చు జానకిరాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్బీఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో పారిశుద్ధ్య కార్మికులకు క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, నివారణ మార్గాలు, ముందస్తు పరీక్షల ప్రాధాన్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా 9 నుండి 14 ఏళ్ల కార్మికుల పిల్లలకు క్యాన్సర్ నిరోధక టీకాలు వేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి, కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రాణాంతక వ్యాధులపై ప్రజల్లో చైతన్యం పెంపొందించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. క్యాన్సర్‌పై భయం కాకుండా జాగ్రత్త అవసరమని, ఆరోగ్య పరీక్షలను నిర్లక్ష్యం చేయకుండా నిరంతరం చేయించుకోవాలని మంత్రి సూచించారు. ఆరోగ్యకరమైన జీవనశైలి, సమతుల్య ఆహారం, వ్యాయామం ద్వారా ఈ వ్యాధి ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించవచ్చన్నారు. ప్రజలలో అవగాహన పెంచేందుకు ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద వైద్య సంస్థలు సంయుక్తంగా కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని తెలిపారు.మేయర్ మాట్లాడుతూ.. స్వచ్ఛతలో నగరాన్ని టాప్ 5లో ఉంచడం మంత్రి టీజీ భరత్‌తోనే సాధ్యం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. క్యాన్సర్ పట్ల అప్రమత్తంగా ఉండి వైద్యుల సూచనలు పాటిస్తే కొంతమంది క్యాన్సర్ నుంచి ఒకే ఇంజెక్షన్‌తో రక్షణ పొందే అవకాశముందని చెప్పారు. కమిషనర్ మాట్లాడుతూ.. నగర స్వచ్ఛతలో పారిశుద్ధ్య కార్మికుల శ్రమను గుర్తించి బచ్చు జానకిరాం ఫౌండేషన్ వారు రూ.2,500 విలువైన క్యాన్సర్ నిరోధక టీకాను కార్మికుల పిల్లలకు ఉచితంగా ఇవ్వడం సంతోషకరమన్నారు. కార్మికుల సంక్షేమానికి, ఆరోగ్య భద్రతకు తాము అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.బచ్చు జానకిరాం ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ బి.రవీంద్ర బాబు, బి.సాయివాణి మాట్లాడుతూ.. సమాజ శ్రేయస్సులో తమవంతు సామాజిక బాధ్యతగా అనేక కార్యక్రమాలు చేపట్టామని, క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా పారిశుద్ధ్య కార్మికుల పిల్లలకు ఒక్కొక్కటి రూ.2,500 విలువైన హెచ్‌పీవీ క్యాన్సర్ నిరోధక టీకాలను ఇప్పుడు ఒకసారి, ఆరు నెలల తర్వాత మరోసారి వేస్తామని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్, బొందిలి కార్పొరేషన్ చైర్మన్ విక్రమ్‌సింగ్, పాల్గొన్నారు.





# క్యాన్సర్ వ్యాదిపట్ల ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం

## - మండల విద్యాధికారి నాగరాజు



**కొత్తపల్లి - నంది పత్రిక :** క్యాన్సర్ వ్యాధిపట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగిఉండడం ఎంతో అవసరమని మండల విద్యాధికారి నాగరాజు అన్నారు. బుధవారం మండల పరిధిలోని శివపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైద్య, ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో చాలా మంది ఎన్నోరకాల క్యాన్సర్ వ్యాధులతో బాధపడతున్నారన్నారు. ఈ వ్యాధి ఎక్కువగా ధూమపానం, మద్యపానం, ఊబకాయం, పోషకాహార లోపం, శారీరక శ్రమ లేకపోవడంతో పాటు హెచ్పీవీ ఇన్ఫెక్షన్ల ద్వారా వస్తుందన్నారు. క్యాన్సర్ వ్యాధిభారిన పడకుండా ఉండాలంటే విద్యార్థులు చేడుఅలవాట్లకు లోనుకాకుండా. ఉండాలన్నారు. క్యాన్సర్వ్యాధి 200 కంటే ఎక్కువగ రకాలలో వ్యాప్తి చెందుతుందన్నారు. దీని నివారణకు ఆరోగ్యకరమైన అలవాట్లు, క్రమబద్ధమైన ఆరోగ్య పరీక్షలు చాలా అవసరం అన్నారు. క్యాన్సర్ వ్యాధి భారిన పడిన వారికి అజీర్ణం, గుండెల్లో మంట, రాత్రిళ్లు చెమటపట్టడం, గొంతు, ముక్కు నుంచి రక్తం కారడం, దగ్గు మానకుండా రావడం, ఊపిరి ఆడకపోవడం, ముత్రంలో రక్తం, మూత్ర విసర్జన సమయంలో ఇబ్బంది.. శరీరంలో కొత్తగా కణితులు, పుట్టుమచ్చలు ఏర్పడడం, నోటిలో చిన్నగా' తెలుపు, ఎరుపు బొబ్బలు రావడం, రొమ్ములు చనుమొలల్లో, చర్మంలో మార్పులు రావడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరు అవగాహన కలిగిఉండి. జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది. విద్యార్థులు పాల్గొన్నారు.

## నంద్యాలలో ఘనంగా ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ

## 2 కిలోమీటర్ల వాకథాన్ ను ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్






**నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 4 ( నంది పత్రిక )** ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల డెంటల్ సర్జన్స్ అసోసియేషన్ , ఒమేగా హాస్పిటల్స్ (కర్నూలు) సంయుక్త ఆధ్వర్యంలో నంద్యాల పట్టణంలో భారీ "2 ఖవీ వాకథాన్" నిర్వహించారు. క్యాన్సర్ పట్ల ప్రజల్లో అవగాహన కల్పించడమే లక్ష్యంగా "యునైటెడ్ బై యూనిక్యూ స్టెప్స్ టూ బిల్డ్ కాన్సర్ అవేర్నెస్" అనే నినాదంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ గారు విచ్చేసి వాకథాన్‌ను ప్రారంభించారు. ఈ వాకథాన్ శ్రీనివాస్ సెంటర్ నుండి పద్మావతి నగర్ ఆర్చ్ వరకు ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ "నేటి కాలంలో క్యాన్సర్ అనేది ఒక భయంకరమైన వ్యాధిగా మారినప్పటికీ, సరైన అవగాహన మరియు ముందస్తు జాగ్రత్తలతో దీనిని జయించడం సాధ్యమే అని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న ఆహారపు అలవాట్లు, మితిమీరిన ఒత్తిడి మరియు పొగాకు ఉత్పత్తుల వాడకం క్యాన్సర్ పెరగడానికి ప్రధాన కారణాలుగా మారుతున్నాయన్నారు. శరీరంలో కలిగే చిన్న మార్పులను గమనించి, ప్రాథమిక దశలోనే వైద్యులను సంప్రదిస్తే క్యాన్సర్‌ను పూర్తిగా నయం చెయ్యవచ్చన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికీ క్యాన్సర్ అంటే భయం మరియు అపోహలు ఉన్నాయి అని. వాటిని తొలగించి, ప్రజలను చైతన్యం చేయడంలో డాక్టర్ల పాత్ర అభినందనీయం అని ప్రశంసించారు. ప్రతిరోజూ వ్యాయామం చేయడం, పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఇలాంటి వ్యాధుల బారిన పడకుండా మనల్ని మనం రక్షించుకోవచ్చు అని అన్నారు. డెంటల్ సర్జన్స్ అసోసియేషన్ మరియు ఒమేగా హాస్పిటల్స్ కలిసి ఇలాంటి గొప్ప సేవా కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషకరం అని. ఈ వాకథాన్ ద్వారా నంద్యాల ప్రజల్లో క్యాన్సర్ పట్ల చైతన్యం వస్తుందని ఆశిస్తున్నాను," అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డెంటల్ సర్జన్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ సి. గురు ప్రసాద్ (బీడీస్), సెక్రటరీ డాక్టర్ కె. శ్రవణ్ కుమార్ (బీడీస్), జాయింట్ సెక్రటరీ డాక్టర్ బి. సంతోష్ (ఎండీస్), డైరెక్టర్ ఉప్పర సురేష్ కుమార్, కౌన్సిలర్ కండే శ్యామ్ సుందర్, చలం బాబు, బుగ్గ రాముడు, బోయ రామకృష్ణ లాల్ మరియు పలువురు వైద్యులు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

# నంద్యాల కేసీ కెనాల్‌కు ఘనంగా జలహారతి




## ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్

**నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 4 ( నంది పత్రిక )** నంద్యాల ప్రాంత రైతాంగానికి వరప్రదాయిని అయిన కేసీ కెనాల్ (కర్నూలు-కడప) కాలువకు బుధవారం ఘనంగా 'జలహారతి' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్ గారికి పొన్నాపురం కాలనీ వద్ద పార్టీ శ్రేణులు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. 19వ వార్డు టీడీపీ ఇంచార్జి షేక్ మహమ్మద్ రఫీ (మున్నా) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఫిరోజ్ గారు కాలువకు ప్రత్యేక పూజలు నిర్వహించి, జలహారతి సమర్పించారు. ఈ సందర్భంగా ఎన్ఎండీ ఫిరోజ్ గారు మాట్లాడుతూ నంద్యాల రైతాంగానికి సాగునీరు, ప్రజలకు త్రాగునీరు అందించే కేసీ కెనాల్‌కు తగినంత నీరు విడుదల కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, సాగునీటి లభ్యత పెరగడం వల్ల ఈ ప్రాంతం సుభిక్షంగా ఉంటుందని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉండాలని, పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు, నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాజ్, బ్యాంకు తిమ్మయ్య, డైరెక్టర్లు మునియార్ ఖలీల్ , ఉప్పరి సురేష్ కుమార్ , కౌన్సిలర్ కండే శ్యామ్ సుందర్ లాల్, బోయ రామకృష్ణ , బింగుమల్లె శ్యాంసుందర్ గుప్తా , చలం బాబు , మిట్నాల రవి , వడ్డే జనార్ధన్, ఖాజా శంకర్, సుబ్బయ్య, జనార్ధన్ ,సాయి రామ్, బద్రి శెట్టి రవి, మాజీ ఎంపీటీసీ జనార్దన్ గౌడ్ ,కెసిపి పుల్లయ్య, విద్యా కమిటీ చైర్మన్ షేక్ మహబూబ్ బాషా, కోడూరు శీను, అడ్వకేట్ హరి, వార్డు సెక్రటరీ కాజా శంకర్, టిడిపి సీనియర్ నాయకులు పుట్ట నాగరాజు, గొల్ల రమణ, వెంకటరమణ, నాగేశం, రైటర్ ప్రసాద్ ,యువ నాయకులు సుబ్బు, శ్రీలం శేఖర్ ,బూత్ ఇంచార్జ్ దివాకర్, షేక్ మూర్తిజ, జనసేన యువ నాయకుడు ఆకాశ రెడ్డి, ధనుంజయ శర్మ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొనారు





# ఎమ్మెల్యే భూమా ఆధ్వర్యంలో నాగుల చెరువు చైర్మన్ సూర రామ.



**శిరివెళ్ల నంది పత్రిక:-** ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిల ప్రియ గారి ఆదేశాల మేరకు జనవరి 5 గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారితో సమావేశం కాబోతున్నట్లు నాగుల చెరువు చైర్మన్ సూర రామ పేర్కొన్నారు. కేసీ కెనాల్ తెలుగు గంగా మైనర్ ఇరిగేషన్ స్థానిక ఆయకట్టు కాలువలు చెరువులు తదితర వాటి డెవలప్మెంట్ గురించి చర్చించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అమరావతి లో జరిగే సమావేశానికి మైనర్ ఇరిగేషన్ ఏఈ రఘు సీఎం గారి ఆహ్వాన పత్రికను సుర రామ కు అందజేశారు. ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ గారి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రితో జరిగే సమావేశానికి హాజరవుతున్నట్లు సూర రామ పేర్కొన్నారు. చెరువు నీటి సంఘం చైర్మన్ గా ప్రభుత్వం అందించే సూచనలను సలహాలను స్వీకరించి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ గారి నేతృత్వంలో అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.

# యూనివర్సిటీలో జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నిస్తే విద్యార్థి సంఘాల నాయకుల పైన కిడ్నాపులు,దాడులా?




## ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు జాలా సుమంత్, వీరపోగు రవి.

**పోరుమామిళ్ల, ఫిబ్రవరి 4 (నంది పత్రిక):**విద్యార్థి నాయకులను కిడ్నాప్ చేసిన తిరుపతి మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి బౌన్సర్లను అరెస్టు చేయాలని బుధవారం ఎస్ఎఫ్ఐ పోరుమామిళ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు నిరసన కార్యక్రమం నిర్వహించిన ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు జాలా సుమంత్, వీరపోగు రవి.

**ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...** తిరుపతి నగరంలో ఉన్న మోహన్ బాబు యూనివర్సిటీలో అక్రమంగా ఫీజుల దోపిడీ అరికట్టాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం వద్ద శాంతియుతంగా ఆందోళన చేపట్టి వెళ్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అక్బర్ జిల్లా నాయకులు వినోదులను మోహన్ బాబు యూనివర్సిటీ సంబంధించిన బౌన్సర్లు 40 మంది విద్యార్థి నాయకుల పైన దాడి చేసి కిడ్నాప్ చేయడానికి తీవ్రంగా ఖండించారు. తక్షణమే బౌన్సర్ల పైన క్రిమినల్ కేసులు నమోదు చేసి ఈ సంఘటనకు బాధ్యులైన మోహన్ బాబును అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. గత కొన్ని నెలలుగా తిరుపతి నగరంలో ఉన్న మోహన్ బాబు యూనివర్సిటీలో విద్యార్థుల నుంచి అక్రమంగా ఫీజుల దోపిడీ ఫీజు రియంబర్స్మెంట్ రూపంలో 26 కోట్ల రూపాయలు అధికంగా వసూలు చేశారని ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా కమిషన్ సిస్టం చేస్తూ వసూలు చేసిన డబ్బులు విద్యార్థులకు తిరిగి వెనక్కి ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారు.. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పటికీ మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం విద్యార్థులకు డబ్బులు వెనక్కి ఇవ్వకుండా సర్టిఫికెట్లు ఇవ్వకుండా విద్యార్థులను వేధిస్తున్నారని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి 16 లక్షల రూపాయలు ఈ మధ్యకాలంలోనే యూనివర్సిటీకి జరిమానా విధించింది అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జరిమానా విధించినప్పటికీ యూనివర్సిటీ యాజమాన్యుల తీరు మారకపోవడంతో ఈరోజు తిరుపతి కలెక్టరేట్ కార్లయం వద్ద విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించి మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యులు వసూలు చేస్తున్న అక్రమ ఫీజులు అరికట్టాలని ధర్నా చేస్తున్న నాయకులను వారి దీవచక్ర వాహనం పడదోసి వాళ్లను కొట్టి కారులో బలవంతంగా ఎక్కించుకొని కిడ్నాప్ చేయడం దారుణం అన్నారు మోహన్ బాబు యూనివర్సిటీ బౌన్సర్లు దురాగాతలను ఖండించారు.. విద్యార్థులకు విద్యార్థి సంఘం నాయకులకు ఏమాత్రం ప్రాణహాని జరిగిన అందుకు మోహన్ బాబే పూర్తిగా బాధ్యత వహించాలని హెచ్చరించారు.. రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి మోహన్ బాబు యూనివర్సిటీలో ఇంత జరుగుతున్న ఏమాత్రం పట్టించుకోలేదు ప్రతిపక్షంలో ఉన్న సందర్భంలో మోహన్ బాబు యూనివర్సిటీ చేస్తున్న అక్రమాల పైన విద్యార్థి సంఘాలు ఫిర్యాదు చేసినప్పటికీ అధికారంలోకి వచ్చి విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న అటువైపు కన్నెత్తి చూడకుండా రాష్ట్రంలో రెడ్ బుక్కు వెంటపెట్టుకొని తిరుగుతున్నట్లు ఉందన్నారు ప్రైవేట్ యూనివర్సిటీ లోపాలు అక్రమాలను ఏమాత్రం పట్టించుకోవడంలేదని తెలిపారు.తక్షణమే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు ఈ సంఘటన పైన తీసుకోవాలని అదేవిధంగా విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న విద్యార్థి నాయకుల పైన దాడులు చేసి కిడ్నాప్ చేసిన మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రాష్ట్ర హోంశాఖ మంత్రి అనిత గారిని డిమాండ్ చేశారు లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున తిరుపతి మోహన్ బాబు యూనివర్సిటీ వద్ద ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పోరుమామిళ్ల మండల్ నాయకులు కౌశిక్, బన్నీ, రఘు, సన్నీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# గౌరవ ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన భద్రత







**కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**

**1200 మంది పోలీసులతో భారీ బందోబస్తు.**

**పోలీసులు అప్రమత్తంగా ఉండాలి.**

**ఏర్పాట్ల పై ఆరా తీసి పరిశీలించిన ... కర్నూలు ఎస్పీ .**

కర్నూలు నంది పత్రిక..... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఎమ్మిగనూరు మండలం , కలుగొట్ల గ్రామంలో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో హెలిప్యాడ్, ప్రజావేదిక ఏర్పాట్లను కర్నూలు జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి , కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ , ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డి , జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ భద్రత ఏర్పాట్లను బుధ వారం పరిశీలించారు.ముఖ్యంత్రి హెలిప్యాడ్, పార్కింగ్ ప్రదేశాలు, ట్రాఫిక్ క్రమబద్దీకరణ , ఇతర భద్రత ఏర్పాట్ల గురించి ఆరా తీశారు. సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పటిష్ఠ భద్రత కు పోలీసు బందోబస్తు ఏర్పాట్ల గురించి మాట్లాడారు.ఎటువంటి లోటుపాట్లు లేకుండా సంయుక్తంగా రెవిన్యూ , పోలీసులు గౌరవ ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలన్నారు. గౌరవ ముఖ్యమంత్రి పర్యటించే రూట్ & రూఫ్ - టాప్ ప్రాంతాలలో, సిఎం కాన్వాయ్, సభ ప్రాంగణం , తదితర ప్రాంతాలలో బందోబస్తు విధులు నిర్వహించే మఫ్టీ పోలీసులు , స్పెషల్ పార్టీ పోలీసు బృందాలు , పోలీసు జాగిలాలు , బాంబ్ స్క్వాడ్ బృందాలతో పోలీసు అధికారులు , పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏలాంటి సంఘటనలు జరగకుండా భద్రత పరంగా పకడ్బందీగా విధులు నిర్వహించాలన్నారు. వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలన్నారు. కర్నూలు, కడప, నంద్యాల, అన్నమయ్య జిల్లాల పోలీసులను బందోబస్తు విధులకు కేటాయించారు. ఇందులో జిల్లా ఎస్పీ తో పాటు ముగ్గురు అడిషనల్ ఎస్పీలు , 8 మంది డిఎస్పీలు, 55 మంది సిఐలు, 88 మంది ఎస్సైలు , 297 మంది ఎఎస్సైలు / హెడ్ కానిస్టేబుళ్ళు , 485 మంది కానిస్టేబుళ్ళు , 61 మంది మహిళా పోలీసులు, 191 మంది హోంగార్డులు, 2 సెక్షన్ల ఎఆర్ పోలీసులు, 14 స్పెషల్ పార్టీ బృందాలను బందోబస్తు విధులకు కేటాయించారు.జిల్లా కలెక్టర్ , జిల్లా ఎస్పీ లతో పాటు సీఎం ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ , ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ , ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి, హోంగార్డు డిఎస్పి ప్రసాద్ , కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు , టీడీపీ జిల్లా అధ్యక్షురాలు కృష్ణమ్మ , సిఐలు, ఎస్సైలు ఉన్నారు.

# ప్రతి పాఠశాలలో న్యూట్రీషన్ గార్డెన్లు ఏర్పాటు చేయాలి

**ఫేజ్-1, ఫేజ్-2, ఫేజ్-7 కింద**

**మంజూరైన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించాలి**

**ఫిబ్రవరి 10వ తేదీలోపు బిల్లుల అప్లోడింగ్ పూర్తి చేయాలి**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల బ్యూరో, ఫిబ్రవరి 04(నంది పత్రిక):- పిఎం శ్రీ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా న్యూట్రీషన్ గార్డెన్లు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో, పిఎం శ్రీ పాఠశాలల్లో 202425 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఫేజ్1, ఫేజ్2, ఫేజ్7 కింద మంజూరైన పనుల పురోగతిపై ప్రధానోపాధ్యాయులు, సమగ్ర శిక్ష ఇంజనీర్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీఈఓ జనార్దన్ రెడ్డి, ఎస్ఎస్ఏ పీఓ నిత్యానంద రాజు, సమగ్ర శిక్ష ఈఈ సంపత్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కోట్ల రూపాయలు విడుదల చేస్తోందన్నారు. అందుకు అనుగుణంగా ప్రతి ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ, మంజూరైన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించాలని ప్రధానోపాధ్యాయులు, సమగ్ర శిక్ష ఇంజనీర్లను ఆదేశించారు. ఫేజ్1 పనులకు సంబంధించి ఇంకా రూ.9.53 లక్షల మేర వ్యయం చేయాల్సి ఉందని, ఆ నిధులతో పాఠశాలల్లో పెండింగ్‌లో ఉన్న న్యూట్రీషన్ గార్డెన్లు, మరుగుదొడ్లు, వర్షపు నీటి సంరక్షణ (రెయిన్ హార్వెస్టింగ్) తదితర పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఫేజ్2 కింద మొత్తం 24 పనులకు మంజూరు చేయగా, కెమిస్ట్రీ ల్యాబ్, కంప్యూటర్ రూమ్, లైబ్రరీ, బయాలజీ ల్యాబ్ వంటి సదుపాయాలకు సంబంధించి ఇంకా రూ.2 కోట్ల 30 లక్షల వ్యయం చేయాల్సి ఉందన్నారు. ఈ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పనులు పూర్తైన అనంతరం పాఠశాలకు అవసరమైన ప్రత్యామ్నాయ వసతుల కల్పనకు సంబంధించి ప్రధానోపాధ్యాయులు ఈఆఫీస్ ద్వారా ఫైల్ సమర్పించాలని సూచించారు. ముఖ్యంగా ఫిబ్రవరి 10వ తేదీలోపు బిల్లుల అప్లోడింగ్ తప్పనిసరిగా పూర్తి చేయాలని, లేనిపక్షంలో బిల్లులు అప్లోడ్ చేసే అవకాశం ఉండదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఫేజ్7 కింద 21 పనులకు మంజూరు చేయగా, వాటి కోసం రూ.2.14 కోట్ల నిధులు కేటాయించారని, అందులో భాగంగా రూ.50 లక్షల మేర వ్యయం చేసేలా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని సూచించారు. జిల్లాలోని 44 పాఠశాలలకు మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా మూడు విడతలుగా పనులు మంజూరు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఫేజ్3 కింద మంజూరైన నాలుగు పాఠశాలలను మినహాయించి, మిగిలిన 40 పాఠశాలల్లో చేపట్టిన పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీర్లను కలెక్టర్ ఆదేశించారు.




# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందించాలి



**ఉత్పాదన, సేవా రంగాల్లో 07 యూనిట్లకు రూ.34.30 లక్షల రాయితీలకు కమిటీ ఆమోదం**

**జిల్లా స్థూల దేశీయోత్పత్తి పెంపుకు ఆహార ప్రాసెసింగ్ యూనిట్లు కీలకం**

**కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్‌లో లక్ష్య సాధన దిశగా చర్యలు**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**

నంద్యాల బ్యూరో,ఫిబ్రవరి 04(నంది పత్రిక):- సింగిల్ డెస్క్ విధానంలో పరిశ్రమల అనుమతులకు సంబంధించి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు సమర్పించే దరఖాస్తులను నిర్ణీత గడువులోపే పరిష్కరించి, జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు సంపూర్ణ ప్రోత్సాహం అందించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ ఎస్. మహబూబ్ బాషా, డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ నారాయణరెడ్డి, ఎల్‌డీఎం రవీంద్ర కుమార్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి నాగరాజు తదితర వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సంబంధించి ఇప్పటివరకు మొత్తం 491 దరఖాస్తులు అందగా, సింగిల్ డెస్క్ విధానం ద్వారా 474 పరిశ్రమలకు అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న 17 దరఖాస్తులను సంబంధిత శాఖలు సమన్వయంతో త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమల ప్రోత్సాహంలో భాగంగా ప్రభుత్వ పథకాల ద్వారా పెట్టుబడి రాయితీ, పావలా వడ్డీ, విద్యుత్ చార్జీలపై సబ్సిడీ, సేల్స్ ట్యాక్స్ రాయితీలు వంటి ప్రయోజనాల కింద ఉత్పాదన మరియు సేవా రంగాలకు చెందిన 07 పరిశ్రమల యూనిట్లకు రూ.34.30 లక్షల రాయితీలను కమిటీ ఆమోదించినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం కింద జిల్లాలో 368 దరఖాస్తులు అందగా, వాటిలో 99 దరఖాస్తులకు రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. జిల్లా స్థూల దేశీయోత్పత్తి పెంపులో భాగంగా ఆహార ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకం కింద ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు, మహిళా పొదుపు సంఘాలకు ప్రాజెక్టు వ్యయంలో 35 శాతం వరకు, గరిష్టంగా రూ.10 లక్షల సబ్సిడీ అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 52 దరఖాస్తులను బ్యాంకులకు పంపగా, 27 దరఖాస్తులకు రుణాలు మంజూరు కావడం జరుగుతోందన్నారు. జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చే స్థానిక ఆహార ఉత్పత్తులపై దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. అలాగే రోజా, జాస్మిన్ వంటి పూల సాగు విస్తృతంగా ఉన్న నేపథ్యంలో సుగంధ ద్రవ్యాల తయారీ కేంద్రాల ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎర్ర అటుకులు, నల్ల అటుకులు, మరమరాలు, మసాలా మరమరాలు, పచ్చిమిర్చి తొడిమ తీసే యూనిట్ల స్థాపనకు అవసరమైన చర్యలు చేపట్టాలని మెప్మా పీడీని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.




## జిల్లాలో తొలి మహిళా హెవీ వెహికల్ డ్రైవర్‌గా లక్ష్మీదేవి

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అభినందనలు**

నంద్యాల బ్యూరో, ఫిబ్రవరి 04(నంది పత్రిక):- నంద్యాల జిల్లాలో హెవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్ పొందిన తొలి మహిళగా అరుదైన ఘనత సాధించిన లక్ష్మీదేవిని జిల్లా యంత్రాంగం తరపున జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి హృదయపూర్వకంగా అభినందించారు. బుధవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్ ఆవరణలో ఆమె సాధించిన ఈ విశిష్ట విజయాన్ని కలెక్టర్ కొనియాడుతూ, ఇది జిల్లాలోని మహిళలకు గర్వకారణమని తెలిపారు. సాధారణంగా ఆటో నడిపే స్థాయి నుంచి ప్రారంభించి, పట్టుదల, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగిన లక్ష్మీదేవి లారీ, బస్సు వంటి భారీ వాహనాలను నడిపే శిక్షణను విజయవంతంగా పూర్తి చేసి, హెవీ వెహికల్ డ్రైవింగ్ లైసెన్స్‌ను పొందారని కలెక్టర్ పేర్కొన్నారు. ఏ రంగమైనా మహిళలు వెనకడుగు వేయకుండా ధైర్యంగా ముందడుగు వేస్తే, విజయాన్ని సాధించగలరనే విషయానికి లక్ష్మీదేవి ఉదాహరణ అని అన్నారు. ఆమె సాధించిన ఈ విజయం ఎంతోమంది మహిళలకు, ముఖ్యంగా యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంది" అని అన్నారు. పురుషాధిక్యంగా భావించే హెవీ వెహికల్ డ్రైవింగ్ రంగంలో మహిళలు కూడా ప్రతిభతో ముందుకు రావచ్చని లక్ష్మీదేవి నిరూపించారని కలెక్టర్ తెలిపారు. మహిళల సాధికారతకు ఇలాంటి విజయాలు దోహదపడతాయని, భవిష్యత్తులో మరింత మంది మహిళలు ఇలాంటి రంగాల్లో రాణించాలని ఆమె ఆకాంక్షించారు. లక్ష్మీదేవి ధైర్యం, పట్టుదల, కష్టపడే తత్వం సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని జిల్లా యంత్రాంగం పేర్కొంది.



# 40 సంవత్సరములు దాటిన ప్రతి మహిళ క్యాన్సర్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి..

**ఏ డి ఎం ఈ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే. చిట్టి నరసమ్మ.**



కర్నూలు నంది పత్రిక.....ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ప్రభుత్వ సర్వజన వైద్యశాల యందు ప్రసూతి విభాగంలో మహిళలకు క్యాన్సర్ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ మహిళలు క్యాన్సర్ విషయంలో క్రమం తప్పకుండా పరీక్షలు నిర్వహించుకోవాలని పరిశుభ్రత ముఖ్యంగా పాటించాలని క్యాన్సర్ వ్యాక్సిన్ కూడా అందుబాటులో ఉందని ఉపయోగించుకోవాలన్నారు. కుటుంబంలో ఆహారం తయారీలో వీలైనంతవరకు శుభ్రమైన ,అడల్ట్రేషన్ లేని పదార్థాలను ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో గైనిక్ విభాగాధిపతి డాక్టర్ సావిత్రి, ప్రొఫెసర్ సిద్ధ, అసోసియేట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు తదితరులు పాల్గొన్నారు.



## క్యాన్సర్ ముందస్తు గుర్తింపే ప్రాణరక్షణ: అమోర్ హాస్పిటల్స్

**ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా అవగాహన వాకథాన్**




హైదరాబాద్, నంది పత్రిక.... క్యాన్సర్ నివారణ, ముందస్తు గుర్తింపుపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో నగరంలోని ప్రముఖ వైద్య సంస్థ అమోర్ హాస్పిటల్స్ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకుని భారీ స్థాయిలో క్యాన్సర్ అవగాహన వాకథాన్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో నగర పౌరులు, వైద్య నిపుణులు, క్యాన్సర్‌ను జయించిన బాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.వాకథాన్ ద్వారా "ముందస్తుగా గుర్తిస్తే క్యాన్సర్‌ను జయించవచ్చు" అనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఆరోగ్యకర జీవనశైలి, క్రమం తప్పని క్యాన్సర్ స్క్రీనింగ్ ఎంత కీలకమో ఈ సందర్భంగా వివరించారు.వాకథాన్ అనంతరం నిర్వహించిన క్యాన్సర్ అవగాహన సదస్సులో వైద్య నిపుణులు క్యాన్సర్‌కు దారి తీసే ప్రమాదకారక అంశాలు, ప్రారంభ దశలో కనిపించే లక్షణాలు, సమయానికి నిర్ధారణ జరిగితే చికిత్స ఫలితాలు ఎలా మెరుగుపడతాయో వివరించారు.కార్యక్రమంలో క్యాన్సర్ నుంచి కోలుకున్న బాధితులతో జరిగిన అనుభవాల పంచుకునే సమావేశం హృదయాలను కదిలించింది. వారు తమ పోరాట అనుభవాలను పంచుకుంటూ, చికిత్స సమయంలో ఎదురైన సవాళ్లు, మానసిక ధైర్యం, కోలుకున్న తర్వాత జీవన విధానం గురించి వివరించారు.ఈ సందర్భంగా అమోర్ హాస్పిటల్స్ ఎండీ డా. కిషోర్ బి. రెడ్డి మాట్లాడుతూ, "చికిత్సకన్నా ముందస్తు నివారణ, గుర్తింపుపై దృష్టి పెట్టినప్పుడే క్యాన్సర్‌ను నియంత్రించగలం. క్యాన్సర్ మన జీవితాన్ని నియంత్రించేలోపే మన ఆరోగ్యంపై మనమే బాధ్యత తీసుకోవాలి. క్రమం తప్పని స్క్రీనింగ్‌లు, సమయానికి వైద్య సలహా అనేక ప్రాణాలను కాపాడగలవు" అని అన్నారు. క్యాన్సర్ నివారణను అందరికీ చేరువ చేయాలనే ఉద్దేశంతో అమోర్ హాస్పిటల్స్ కేవలం రూ.999 ప్రత్యేక ధరకు సంపూర్ణ క్యాన్సర్ స్క్రీనింగ్ ప్యాకేజ్ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా నగరంలో క్యాన్సర్ అవగాహన పెంచి, మెరుగైన ఆరోగ్య భవిష్యత్తుకు మార్గం చూపేందుకు అమోర్ హాస్పిటల్స్ కట్టుబడి ఉందని సంస్థ ప్రతినిధులు వెల్లడించారు.




## ఏకీకృత కుటుంబ సర్వేను ప్రతిష్టాత్మకంగా చేపట్టాలి.. ఎంపీడీవో గోపికృష్ణ



జూపాడుబంగ్లా: ఫిబ్రవరి: 4 :(నంది పత్రిక) అర్హులకు సంక్షేమ పథకాలను అందించాలన్న లక్ష్యముతో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఏకీకృత కుటుంబ నమోదు సర్వే ప్రక్రియ అన్ని గ్రామాల్లో పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గోపికృష్ణ మాట్లాడుతూ గ్రామాలలో కొనసాగుతున్న యూనిఫైడ్ సర్వేను సమర్థవంతముగా, నిజాయితీగా నిర్వహించాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యుల వివరాలు అడిగి వారు చెప్పిన విషయాలను క్షుణ్ణంగా నమోదు చేసుకోవాలని అన్నారు. సచివాలయ సిబ్బంది కి కేటాయించిన క్లస్టర్ పరిధిలో అన్ని కుటుంబాల సర్వేను పారదర్శకంగా నూరు శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. మండలంలోని 11 సచివాలయాల్లోని 12271 కుటుంబాల గాను ఇప్పటివరకు 8535 కుటుంబాల సర్వే చేసి 69.55% పూర్తి చేసినట్లు తెలిపారు. సచివాలయ సిబ్బంది సర్వేర్లు, వీఆర్వోలు, వ్యవసాయ శాఖ సహాయకులు, సచివాలయ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, మొదలైన సిబ్బంది ఇంటికి వెళ్లి సర్వే చేయాలి. ఫిబ్రవరి 10వ తేదీ లోపల యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పూర్తి చేయాలన్నారు.

# అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం దారుణం.





## 2026-27 కేంద్ర బడ్జెట్ స్కీమ్ వర్కర్లను విస్మరించిన బడ్జెట్.

## అంగన్వాడి జిల్లా అధ్యక్షులు జి. సేబా రాణి.

బేతంచెర్ల ఫిబ్రవరి 4 ( నందిపత్రిక). కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026 -27 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్లో అంగన్వాడీలను అలాగే స్కీం వర్కర్లు అందరినీ విస్మరింప జేసిన బడ్జెట్ అని అలాగే కార్మికులకు తీవ్ర వ్యతిరేకమైన బడ్జెట్ అని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అల్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి. షేబారాణి అన్నారు. బేతంచెర్ల మండల కేంద్రంలోని పాత బస్టాండ్ భారత్ బేకరీ ఏరియా నందు, కేంద్ర బడ్జెట్ ప్రతులను (బడ్జెట్ కాఫీలు) అంగన్వాడి పట్టణ కార్యదర్శి ఎస్. గుల్జార్ బి ఆధ్వర్యంలో దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా నాయకురాలు షేభారాణి మరియు సిఐటియు నాయకులు బి.రామాంజనేయులు, మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 26 లక్షల మంది అంగన్వాడీ వర్కర్స్ ఉన్నారని, అలాగే కోటి మందికి పైగా స్కీం వర్కర్లు వారి జీతాలు మరియు ఇతర అలవెన్సు లపై కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ చాలా దుర్మార్గమైనదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 2025 – 26 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ కంటే ఈ సంవత్సరం రెండు కోట్ల కు పైగా తగ్గించడం ఎంతవరకు న్యాయమని వారు ప్రశ్నించారు. స్కీం వర్కర్లకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో ఒక్కటి కూడా వర్తింప చేయకుండా, కార్మికులందరినీ మోసం చేసిందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక్క అడుగు ముందుకేసి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి చాలా దోహదపడుతుందని అనడం సిగ్గుచేటని వారి విమర్శించారు. రాష్ట్రం రాష్ట్రంలోని ప్రజలు సుభిక్షంగా జీవించాలంటే, కింది స్థాయి కార్మికులు అలాగే ఉద్యోగులు స్కీమ్ వర్కర్లు, ప్రతి కార్మిక రంగం పనిచేస్తేనే, రాష్ట్ర ప్రభుత్వం సుభిక్షంగా ఉంటుంది అనే విషయాన్ని మూడుసార్లు రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించి పరిపాలించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఈ విషయము గుర్తు రాకపోవడం దురదృష్టమని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కసారి కింది స్థాయి నుండి పనిచేసే కార్మికులు,ఉద్యోగులు, స్కీం వర్కర్లు ధ్వజమెత్తి వారి వారి వృత్తులను తాత్కాలికంగా నిలిపివేస్తే, రాష్ట్రంలోని పరిస్థితి ఏ విధంగా ఉంటుందో, అధికార ప్రభుత్వం ఒక్కసారి పరీక్షించుకోవాలని అన్నారు. అందుకే ఈనెల 12వ తేదీ దేశంలోని అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ సమ్మెను జయప్రదం చేయడానికి, ప్రతి కార్మిక సంఘాలలోని, కార్మికులందరూ సిద్ధమవుతున్నామని హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సమ్మెకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్. ఖాజ భాష, రామకృష్ణ, గోర్లగుట్ట భాస్కర్, మేరీ, రమాదేవి, అనూష, ఆదిలక్ష్మి,లక్ష్మీదేవి, రాధాదేవి, మల్లేశ్వరి, రాధమ్మ, నరసమ్మ, ఆదిలక్ష్మి, రాజేశ్వరి, దయామని, కళావతి, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారి పట్ల అనుచిత ప్రవర్తన కీచక ఉపాధ్యాయుడిపై కఠిన చర్యలు తీసుకోవాలి: శీలంశెట్టి లక్ష్మయ్య



పోరుమామిళ్ల ఫిబ్రవరి 4 (నంది పత్రిక ) "గురుబ్రహ్మ, గురు విష్ణు, గురు సాక్షాత్ పరబ్రహ్మ" అనే నానుడి ఉన్నా కూడా, కొంతమంది ఉపాధ్యాయులు తమ హోదాకు తగిన విధంగా ప్రవర్తించకపోవడం అత్యంత దురదృష్టకరమని పోరుమామిళ్ల జనసేన మండల అధ్యక్షుడు శీలంశెట్టి లక్ష్మయ్య తీవ్రంగా ఖండించారు. పోరుమామిళ్ల మండలం కొండుగారి పల్లె దళిత కాలనీలోని పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న బాలిక పట్ల ఉపాధ్యాయుడు సుబ్బారెడ్డి అనుచితంగా ప్రవర్తించిన ఘటన సమాజం తలదించుకునే స్థాయిలో ఉందన్నారు. తండ్రి స్థానంలో ఉండాల్సిన గురువే కామక్రోధాలకు లోనై చిన్నారిపై అసభ్యంగా ప్రవర్తించడం ఉపాధ్యాయ లోకానికి మాయని మచ్చగా మారిందని విమర్శించారు. చిన్నారి అమాయకత్వాన్ని గుర్తించకుండా, తాగిన మత్తులో బాలికను వేధించిన తీరు అత్యంత హేయమైన నేరమని అన్నారు. ముఖ్యంగా దళిత విద్యార్థినిపై ఈ విధంగా ప్రవర్తించడం మరింత బాధాకరమని, ఇటువంటి ఉపాధ్యాయులను సమాజం బహిష్కరించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, ఇలాంటి కీచక ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకుని, ఉద్యోగం నుంచి పూర్తిగా తొలగించాలని ఆయన కోరారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జిల్లా అధికారులు వెంటనే జోక్యం చేసుకొని చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఆడపిల్లల పట్ల గౌరవంగా మెలిగే విధంగా ఉపాధ్యాయ వ్యవస్థను క్రమబద్ధీకరించాలని, తప్పు చేసిన వారిని ఉపేక్షించకూడదని జనసేన పార్టీ తరపున స్పష్టమైన హెచ్చరిక ఇచ్చారు.

# బాల బాలికలపై లైంగిక వేధింపుల నివారణపై అవగాహన సదస్సు




ఆత్మకూరు – నంది పత్రిక : బాల బాలికలపై లైంగిక వేధింపుల నివారణపై అవగాహన సదస్సు కార్యక్రమంను డాక్టర్ శరత్ ఎండి మానసిక ఆరోగ్య నిపుణులు. పుష్ప నంద కుమారి చిన్నపిల్లల మానసిక నిపుణురాలు, పి నాగేంద్రుడు ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి, వెంకటరామిరెడ్డి సోషల్ వర్కర్, యు సురేఖ జూనియర్ నర్సింగ్ ఆఫీసర్, ఎం. అయూబ్ అహ్మద్ ఆత్మకూరు మండలం విద్యాశాఖ అధికారి, కల్లూరి పెద్ద మస్తానయ్య సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ టిబి యూనిట్ వారు బుధవారం ఆత్మకూరు మండలం ప్రజాపరిషత్ కార్యాలయంలోని మీటింగ్ హల్ నందు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలు ఏ విధంగా లైంగిక వేధింపులకు గురి అవుతారు వారి యొక్క మానసిక జీవన విధానాన్ని గమనించిన వారు ప్రత్యేకంగా ఉంటారు. పుష్పానందకుమారి చిన్నపిల్లల మానసిక నిపుణులు గారు బాలురు వారు ఏ విధంగా లైంగిక వేధింపులకు గురి అవుతున్నారు ఆ విధంగా గురైన వారు వారి జీవనశైలిలో పెను మార్పులు ఉంటాయని తెలియజేసినారు. ఆత్మకూరు మండలం విద్య శాఖ అధికారి గారు బాల బాలికలను లైంగిక వేధింపులకు గురికాకుండా చూసుకోవలసిన బాధ్యత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఉందని తెలియజేసినారు. సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ కల్లూరి పెద్ద మస్తానయ్య బాల బాలికల లైంగిక వేధింపులకు గురికాకుండా నివారించుటలో తల్లితండ్రులు, అన్ని రకాల డిపార్ట్మెంట్ అధికారులు,చట్టపరంగాను న్యాయ పరంగాను కాపాడుటకు పోలీస్ అధికారులు మరియు న్యాయాధిపతులు,కృషి వలన చాలా తగ్గుముఖం పట్ట వచ్చును. ఈ కార్యక్రమం నందు డిప్యూటీ ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఆరోగ్య కార్యకర్త సుబ్బలక్ష్మి, శ్రీధర్ ప్రగతి హై స్కూల్, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, పాములపాడు, కొత్తపల్లి హెల్త్ వెల్నెస్ సెంటర్. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్,వార్డు హెల్త్ సెక్రటరీలు,అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా డాక్టర్ పవన్ కుమార్ మెడికల్ ఆఫీసర్ బైర్లూటి వారి ఆధ్వర్యంలో స్పెర్స్ అవగాహన మరియు ప్రపంచ క్యాన్సర్ దినోత్సవము సందర్భంగా క్యాన్సర్ పై అవగాహన ర్యాలీని ఎంపీడీవో ఆఫీస్ నుండి గౌడ్ సెంటర్ వరకు నిర్వహించడమైనది ఈ కార్యక్రమంనకు సుబ్బలక్ష్మి మల్లేశ్వరి ఆరోగ్య కార్యకర్తలు వార్డ్ హెల్త్ సెక్రెటరీ ప్రశాంతి గవర్నమెంట్ హై స్కూల్ ఇన్చార్జి హెడ్మాస్టర్ మురళీకృష్ణ సార్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ జిల్లా నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు...ఎంపీ నాగరాజు



కర్నూలు నంది పత్రిక.... రేపు ప్రమాణ స్వీకారం చేయబోతున్న కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గ సభ్యులకు కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు శుభాకాంక్షలు తెలియజేశారు...పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో పాల్గొంటున్న ఆయన , నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమానికి హాజరుకాలేక పోతున్న నేపథ్యంలో ఒక ప్రకటనలో నూతన జిల్లా అధ్యక్షురాలుగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న గుడిసె కృష్ణమ్మ కు, మరియు నూతన జిల్లా కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు... నూతన కమిటీ కర్నూలు జిల్లాలో తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత పటిష్టం చేయడంతో పాటు, పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ, రాబోయే రోజుల్లో పార్టీ అభివృద్ధి కోసం మరింత కష్టపడి పనిచేయాలని సూచించిన ఎంపీ, ప్రమాణ స్వీకరోత్సవ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు..

# అటవీ భూముల పరిరక్షణకు చట్టపరంగా న్యాయబద్ధమైన చర్యలు..!

## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి




కడప, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 4 నంది పత్రిక జిల్లాలో అన్యాక్రాంతం అవుతున్న అటవీ భూములను పరిరక్షించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని రకాల సామాజిక అంశాలను పరిగణలోనికి తీసుకుని చట్టపరంగా న్యాయబద్ధమైన చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాలులో... ప్రొద్దుటూరు అటవీ రేంజ్ పరిధిలోని రామేశ్వరం పరిధిలో అటవీ భూములను స్వాధీనం చేసుకుని నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగించే చర్యల ప్రణాళికకు సంబంధించి.. జిల్లా కలెక్టర్ డా శ్రీధర్ చెరుకూరి.. జిల్లా ఫారెస్ట్ అధికారి వినీత్ కుమార్ తోకలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రొద్దుటూరు మండలం రామేశ్వరం పరిధిలోని పెన్నానది పరివాహక ప్రాంత అటవీ భూములు అన్యాక్రాంతానికి గురవుతున్నట్లు లోకాయుక్త ద్వారా అందిన నోటీసు ప్రకారం, అటవీ చట్టం 1882 మేరకు అక్రమణలో ఉన్న మొత్తం 1044 ఎకరాల అటవీ భూములను తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకునేందుకు చట్ట ప్రకారం చర్యలు తీసుకునేందుకు సన్నాహాలు చేయడం జరుగుతోందన్నారు. అటవీ భూములను కొందరు అన్యాక్రాంతం చేస్తూ... అక్రమకట్టడాలను నిర్మిస్తున్నారని, రెవెన్యూ అధికారులను సైతం కనుగప్పి రిజర్వు ఫారెస్టు పరిధిలోని భూములను సొంతం చేసుకుంటున్నారని కొంతమంది.. లోకాయుక్తలో ఫైలు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా తాత్కాలిక వ్యవసాయ సాగులే కాకుండా నిబంధనలకు విరుద్ధంగా నివాసాలే కాకుండా విలసవంతమైన కట్టడాలు, వాణిజ్య పరంగా శాశ్వత కట్టడాలు ఏర్పాటు చేసుకున్నారన్నారు. ఇప్పటికే ఆక్రమణలు తొలగించాలని.. రెవెన్యూ అధికారులు చాలాసార్లు నోటీసులు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విషయంలో నివాసాలు వుంటున్న కుటుంబాలకు ఎలాంటి నష్టం, ఇబ్బందులు లేకుండా, ఆక్రమణ దారులకు అందరికీ నోటీసులు జారీ చేయడం జరుగుతుందన్నారు. వివాదాస్పద ప్రాంతంలో ఇదివరకే జారీ చేయబడిన పట్టాలను రద్దు చేయడానికి చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులకు ఆదేశించడం జరిగిందన్నారు. ఈ విషయంలో కోర్టు వ్యవహారాలతో ముడిపడి ఉన్నాయని, అన్ని రకాల సామాజిక అంశాలను పరిగణలోకి తీసుకోవడం జరుగుతోందన్నారు. చట్టబద్ధంగా న్యాయపరమైన నిర్ణయంతో ప్రణాళికాబద్ధంగా ఆక్రమణలను తొలగించి ప్రభుత్వ అటవీ భూములను పరిరక్షించి సమాజ శ్రేయస్సును ఉపయోగపడేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. అంతకు ముందు జిల్లా అటవీశాఖ అధికారి వినీత్ కుమార్ జిల్లా కలెక్టర్ కు వివరిస్తూ... అటవీ, రెవెన్యూ అధికారుల పరిశీలనలో ప్రకారం ప్రొద్దుటూరు మండల పరిధిలోని పెన్నా పరివాహక ప్రాంతాల్లో రెవెన్యూ దస్త్రాల ప్రకారం మొత్తం 1,044 ఎకరాల అటవీ భూములునాన్నాయని, అందులో ప్రభుత్వం ఏపీఇఐసి కి కేటాయించడం జరిగిందన్నారు. అయితే.. ఈ మొత్తం రిజర్వుడ్ అటవీ భూముల్లో సుమారు వందల ఎకరాల్లో స్థలాలను స్వాధీనం చేసుకుని, అక్రమ కట్టడాలను నిర్మించుకోవడం, కొందరు పంట పొలాలు ఏర్పాటు చేసుకోగా, ఇంకొందరు ఫామ్ హౌస్లు వంటి శాశ్వత కట్టడాలూ ఏర్పాటు చేసుకుంటున్నారన్నారు. కాగా 219 మంది అక్రమణలో ఉన్న భూమిని పరిరక్షించేందుకు ఫారెస్టు, రెవెన్యూ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. కాగా.. ఇలాంటి అటవీ భూముల ఆక్రమణలు ప్రొద్దుటూరు ప్రాంతంలోనే కాకుండా జిల్లాలోని పలు ప్రాంతాల్లో కుడా చోటు చేసుకుంటున్నాయని, ఆటవీ భూముల అన్యాక్రాంతపై ప్రభుత్వ చట్టాలను కఠినతరం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, ప్రొద్దుటూరు తహశీల్దార్ గంగయ్య, ప్రొద్దుటూరు ఫారెస్ట్ రేంజ్ అధికారులు, పోలీసు, రెవెన్యూ అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# నిత్యాన్నదాన పథకంకు విరాళం



మహానంది ఫిబ్రవరి 04 (నంది పత్రిక):- మహానంది పుణ్యక్షేత్రంలో కొనసాగుతున్న నిత్య అన్నదాన పథకానికి భక్తులు విరాళం అందజేశారు.ఈవో శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అనంతపురం కు చెందిన బీహెచ్ రాజారామ్ రూ.10,116 అందజేసినట్లు తెలిపారు.దాతలు మహానంది క్షేత్రం అభివృద్ధికి విరాళాలు అందించి సహకరించాలని కోరారు.

# మహానంది క్షేత్రంలో ఈనెల 12,వ తేదీన చాగంటి కోటేశ్వరరావుచే ప్రవచనాలు



మహానంది ఫిబ్రవరి 04 (నంది పత్రిక):- మహానంది క్షేత్రంలో ఈనెల 12,వ తేదీన చాగంటి కోటేశ్వరరావుచే మహానందీశ్వర స్వామివారి వైభవంపై ప్రవచనాలు ఉంటాయని ఆలయ ఈవో శ్రీనివాస్ రెడ్డి,వేద పండితులు రవిశంకర్ అవధాని తెలిపారు.వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు ప్రవచన చక్రవర్తి పూజ్యులు బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు మహానంది క్షేత్రాన్ని సందర్శించనున్నారన్నారు.మహానంది దేవస్థానం ప్రాంగణంలోని నూతనంగా కర్నూలు వాస్తవ్యులు పోగుల మహేశ్వరరెడ్డి చంద్రశేఖరమ్మ సహకారంతో షుమారు 30 లక్షల ఖర్చుతో తీర్చిదిద్దబడిన కళావేదిక సభా ప్రాంగణాన్ని ప్రారంభించి అందులో తొలి కార్యక్రమంగా చాగంటి వారి ప్రవచనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.సాయంత్రం 5.00 గంటల నుండి ప్రవచనం ఉంటుందన్నారు.మహానంది క్షేత్రం విశిష్టత, శివతత్వం,నందీశ్వరుని నందీశ్వర వైభవం గురించి ఉపన్యసిస్తారన్నారు.కావున యావన్మంది విశేషంగా తరలివచ్చి పాల్గొన్నారన్నారు.

# పోరుమామిళ్ల ఎస్ఐగా హనుమంతు బాధ్యతల స్వీకరణ



పోరమామిళ్ల ఫిబ్రవరి (నంది పత్రిక):పోరుమామిళ్ల పోలీస్ స్టేషన్ నూతన ఎస్ఐగా హనుమంతు బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతలు కాపాడటమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని, ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఇంతకుముందు పోరుమామిళ్ల ఎస్ఐగా విధులు నిర్వహించిన కొండారెడ్డిని బద్వేల్ అర్బన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఎమ్మెల్యే బుడ్డాకు ఆహ్వానం

మహానంది ఫిబ్రవరి 04 (నంది పత్రిక):- మహానంది పుణ్యక్షేత్రంలో ఈనెల 13వ తేదీ వరకు 18 వరకు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డిని దేవస్థానం అధికారులు ఆహ్వానించారు.బుధవారం వేల్పనూరులోని ఎమ్మెల్యే స్వగృహంలో ఆలయ ఈవో ఎన్. శ్రీనివాసరెడ్డి వెళ్ళీ మహానందీశ్వర స్వామివార్ల బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వాన పత్రికలు అందజేసారు.అనంతరం వేద పండితులు,అర్చకులు వేద ఆశీర్వచనాలు చేసి,స్వామి వారి శేష వస్త్రాంతో సత్కరించి,తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో మధు,పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.



# చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు పడ్డ కష్టం ఫలించింది.

## ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

## రైతు బాంధవుడు సీఎం చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



ఆళ్లగడ్డ (దొర్నిపాడు) ప్రతినిధి ఫిబ్రవరి 4, నంది పత్రిక రైతులకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించేందుకు గతంలో రైతులు, మేముపడ్డ కష్టం ఫలించిందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. బుధవారం దొర్నిపాడు మండలం కేసీ కెనాల్ 24వ బ్లాక్ వద్ద నీటి లెవెల్స్ ను ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రైతులకు సాగునీరు అందక చాలా ఇబ్బందులకు గురయ్యారని, మన ప్రభుత్వంలో ఈ రోజు వరకు కూడా చివరి ఆయకట్టు వరకు రైతులకు సాగునీరు పుష్కలంగా అందుతుందన్నారు. పుష్కలంగా పారుతున్న నీరుని చూస్తుంటే కష్టాలన్నీ మర్చిపోతున్నామని, రైతులందరూ చాలా సంతోషంగా ఉన్నారన్నారు. గురువారం సీఎం చంద్రబాబు నాయుడు డిసి లతో, డబ్ల్యు ఎ లతో మీటింగ్ పెట్టుకుని వారి సమస్యల పరిష్కారం కోసం చర్చించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో పోలవరం అంటే అర్థం తెలియని వారు కూడా మంత్రిగా పనిచేశారనీ, అలాగే లిఫ్ట్ ఇరిగేషన్ గురించి గత ప్రభుత్వంలో మేము 80 శాతం పని పూర్తి చేశామని వైసీపీ నాయకులు మాట్లాడు తున్నారన్నారు, 3800 కోట్ల రూపాయలు ప్రాజెక్టులో 882 కోట్ల రూపాయలు మీ వైసీపీ నాయకులు వాడుకొని, కేవలం మన్ను తీయడం కోసమే అన్ని కోట్ల రూపాయలు వాడారంటే మీరు ఎంత అవినీతిపరులో అర్థం అవుతుందనీ ఆరోపించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతులకు ఎప్పటికీ అందుబాటులో ఉంటూ రైతు సమస్యలను వినీ, వారికి చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించిన ఏకైక నాయకుడు చంద్రబాబు నాయుడు అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్ధి సత్యనారాయణ డిసి చైర్మన్లు ప్రసాద్ రెడ్డి వెంకటస్వామి నీటి సంఘం చైర్మన్లు శీను నాయుడు,సిద్ధం రెడ్డి జాఫర్ రెడ్డి, పత్తి పాపిరెడ్డి, నక్కలదిన్నె శ్రీనివాస రెడ్డి, హుస్సేనీ మహేశ్వర్ రెడ్డి తిమ్మరాజు దొర్నిపాడు మండల టీడీపీ నాయకులు తదితర నాయకులు, కార్యకర్తలు, అబిమానులు పాల్గొన్నారు.



# వ్యక్తికి ఆర్థిక సహాయం.

## లారీ ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయిన ఓబులేష్ ఆర్థిక సహాయం అందించిన టిడిపి



బేతంచెర్ల ఫిబ్రవరి 4 (నంది పత్రిక ) బేతంచర్ల మండలం ఆర్ఎస్ రంగాపురం హరిజనవాడకు చెందిన బందరుగాళ్ల ఓబులేష్ కు గత నెల క్రితం లారీ ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయాడు. విషయం తెలుసుకున్న స్థానిక గ్రామంలోని టిడిపి నాయకులు 10 వ వార్డ్ మెంబర్ బొమ్మే గాళ్ల. నాగరాజు,8 వ వార్డ్ కోలు. మనోహర్, టీడీపీ నాయకులు అగ్గిరాజు, కోలు. సత్యం, బాకరిగాల్ల. నాగేంద్ర,దండు. రామయ్య, రామతీర్థం. నాగరాజు, వేణు, కొసనపల్లి రామాంజి. 6 వేల రూపాయలు అతనికి బుధవారం వారు ఆర్థిక సహాయం అందజేశారు. అంగవైకల్యం పొందిన బందరు గాళ్ళ. ఓబులేష్ భార్య నాగలక్ష్మమ్మ మాట్లాడుతూ ఇంటి యజమాని ప్రమాదవశాత్తు రెండు కాళ్లు కోల్పోయాడని ,తమ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి, తమను అన్ని విదాలుగా ఆదుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## యాగంటిలో మరుగుదొడ్ల నిర్వహణకు వేలం



బనగానపల్లె ఫిబ్రవరి 4నందిపత్రిక మండలంలోని యాగంటిలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానము నందు బుధవారం మరుగు దొడ్ల నిర్వహణ బహిరంగ వేలం పాట నిర్వహించారు. పర్యవేక్షణ అధికారి హరి చంద్రారెడ్డి కార్య నిర్వహణ అధికారి డి పాండురంగారెడ్డి చైర్మన్ బండి మౌళీశ్వర రెడ్డి ల సమక్షంలో బహిరంగ వేలంపాట నిర్వహించారు. వేలంపాటలో మరుగుదొడ్ల నిర్వహణ లైసెన్సు హక్కు కొరకు కటికవానికుంట గ్రామంనకు చెందిన కే ఎర్రన్న రు 1405000 లకు హక్కులు దక్కించుకున్నారు. 01-03-2026 నుండి 10-03- 2027 వరకు హక్కులు కలిగి వుంటాయని ఈఓ పాండు రంగా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆలయ అర్చకులు మహేష్ శర్మ రామశేఖర్ శ్రీరాములు సురేష్ గోపి సిబ్బంది రమేష్ బాబు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ లాంటి ప్రమాదకరమైన వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలి.

**క్యాన్సర్‌ను మొదటి దశలోనే గుర్తిస్తే పూర్తిగా నివారించవచ్చు.**

**40 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరూ తరచుగా వైద్య పరీక్షలు చేయించుకోవాలి.**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**

భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 4 నంది పత్రిక క్యాన్సర్ లాంటి ప్రమాదకరమైన వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని, ఇది దేశవ్యాప్తంగా అత్యంత వేగంగా పెరుగుతున్న జబ్బుగా మారిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. ప్రపంచ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని పురస్కరిం చుకొని బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాన్సర్ అవగాహన ర్యాలీకి జండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ అంబేద్కర్ విగ్రహం వద్దనుండి తహసిల్దార్ కార్యాలయం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యన్ సి డి 4.0 క్యాన్సర్ స్క్రీనింగ్ లో ఇప్పటి వరకు 6,90,561 మందికి పరీక్షలు నిర్వహించగా, 13,450 మంది ఓరల్ క్యాన్సర్ సస్పెక్ట్స్ ని గుర్తించామని, 8,134 మందికి బ్రెస్ట్ క్యాన్సర్ సస్పెక్ట్స్ గుర్తించామని, 10,018 సరివికల్ క్యాన్సర్ సస్పెక్ట్స్ ని గుర్తించామని తెలిపారు. క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా క్యాన్సర్ పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతి సంవత్సరం క్యాన్సర్ బారిన పడి వందలాదిమంది ప్రజలు మరణిస్తున్నారని, ప్రస్తుత శాస్త్ర, సాంకేతికత అభివృద్ధి వల్ల వివిధ రకాల క్యాన్సర్ వ్యాధులకు వైద్యం సాధ్యమవుతుందని కలెక్టర్ తెలిపారు. రోగిలో క్యాన్సర్ వ్యాధిని ముందుగానే కనుగొన్నట్లయితే సకాలంలో చికిత్స చేసి వారి విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చు అన్నారు. ప్రజలు అప్రమత్తతతో ఉండాలని, 40 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు తరచూ క్యాన్సర్ నిర్ధారిత పరీక్షలు చేయించుకోవాలన్నారు. క్యాన్సర్ నిర్ధారణ అయిన రోగి ఆందోళన చెందకుండా వైద్య సిబ్బందిని సంప్రదించి చికిత్స పొందాలని కలెక్టర్ సూచించారు. క్యాన్సర్ రోగికి తమ కుటుంబ సభ్యులు, స్నేహితులు ధైర్యం చెప్పి ఆత్మస్థైర్యాన్ని పెంచాలన్నారు. ప్రభుత్వం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఎన్సీడీ సర్వేలు చేస్తుందని, క్యాన్సర్ రోగులను గుర్తించి వారికి సకాలంలో వైద్యం చేసేందుకు కృషి చేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఈ అవగాహన ర్యాలీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.గీత బాయి, యన్ సి డి ప్రోగ్రాం ఆఫీసర్ డా.కె.ఎం.ఆర్ .కిషోర్, డి.ఎం.ఓ డా.క్రాంతి, ఎ.ఓ డా.భావన, జిల్లా ఎపిడెమోలోజిస్ట్ జి.సుభాష్ , డెమో సెక్షన్ సిబ్బంది, పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు, ఆరోగ్య సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, పాల్గొన్నారు..



## సైబర్ క్రైమ్ లో ఇద్దరు నిందితుల అరెస్టు



కోవెలకుంట్ల ఫిబ్రవరి 4 నంది పత్రిక సైబర్ క్రైమ్ కింద ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోదు తెలిపారు. బుధవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి చెందిన చంద్రశేఖరు సందీప్ కుమార్ అను ఇద్దరూ సైబర్ నేరగాళ్లు థ్రెడ్స్ యాప్ లో చాటింగ్ చేసి ఫోన్ నెంబర్లు పెట్టడం వల్ల ఆ ఫోన్ నెంబర్లను తీసుకొని వారికి ఫోన్లు చేస్తూ వారిని బెదిరించి డబ్బులు ఫోన్ పే ల ద్వారా తీసుకున్నారని తెలిపారు గత నెల 28న కోవెలకుంట్ల కు చెందిన కర్నాటి ప్రతాప్ రెడ్డి అనే వ్యక్తి వద్ద నుండి 30 వేల రూపాయలు తీసుకున్నారని ఈయన చాటింగ్ చేసి ఫోన్ నెంబరు పెట్టడం వల్ల చంద్రశేఖరు సందీప్ కుమార్ ఆయనకు ఫోన్ చేసి నేను తెలంగాణ రాష్ట్రం గద్వాలకు చెందిన ఎస్ఐనని మీరు ఒక మహిళతో చాటింగ్ చేయడం వల్ల భర్త ఆమెను తీవ్రంగా కొట్టాడని ఆమె ఆసుపత్రిలో ఉందని మీ మీద కేసు నమోదు అయిందని కేసు మాఫీ కావాలంటే నాలుగు లక్షల రూపాయలు ఇవ్వాలని బెదిరించాడని సందీప్ మహిళ భర్త కండక్టర్ లా మాట్లాడాడని అందుకుగాను 30 వేల రూపాయలు ఆయనతో తీసుకున్నారని తెలిపారు. ఇదే కాకుండా ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల్లో చాలామందిని మోసం చేసి 15 లక్షల రూపాయల వరకు బ్యాంక్ అకౌంట్ ఫోన్ పే ల ద్వారా తీసుకున్నారని తెలిపారు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని విచారణ చేయగా నిందితులు పట్టుబడినట్లు ఆయన వివరించారు కార్యక్రమంలో సిఐ హనుమంత నాయక్ ఎస్ఐ మల్లికార్జున రెడ్డి పాల్గొన్నారు.

## విశ్వనగర్ ప్రజల చిరకాల వాంఛ నెరవేరబోతోంది

**3 కోట్ల రూపాయలతో నూతన బ్రిడ్జి మంజూరు :నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్**





నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 4 ( నంది పత్రిక ). నంద్యాల పట్టణంలోని శ్రీరామ్ థియేటర్ పక్కన గల విశ్వనగర్ వెళ్లే దారిలో 3 కోట్ల రూపాయల వ్యయంతో నూతన బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. ఈ సందర్భంగా బుధవారం నంద్యాల తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ విశ్వనగర్ ప్రాంతాన్ని సందర్శించారు. 17వ వార్డు విశ్వనగర్ టీడీపీ ఇన్‌ఛార్జ్ రామ్ మద్దయ్య ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు, పార్టీ కార్యకర్తలు ఫిరోజ్ గారికి భారీ పూలమాలలతో ఘన స్వాగతం పలికి, ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో విశ్వనగర్ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు, ప్రభుత్వంతో మాట్లాడి బ్రిడ్జి నిర్మాణానికి రూ. 3 కోట్లు మంజూరు చేయించడం జరిగిందన్నారు . గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులకు ఇక తెరపడనుందని. ప్రజల ప్రతి సమస్యను గుర్తించి, వాటిని యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తామని తెలిపారు. నంద్యాల నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో విశ్వనగర్ ప్రజలు పాల్గొన్నారు. తమ సమస్యను గుర్తించి నిధులు మంజూరు చేయించినందుకు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## డాక్టర్ గా సత్యవతమ్మ వైద్య సేవలు చిరస్మనీయం




ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 4 నంది పత్రిక డాక్టర్ సత్యవతమ్మ గైనకాలజిస్ట్ గా ప్రజలకు చేసిన సేవలు చిరస్మనీయమని ఆమె చనిపోయి నేటికీ సంవత్సరమైనా ఇప్పటికే ఆమెను జ్ఞాపకం చేసుకోవడం డాక్టర్ గా చేసిన వైద్య సేవలే కారణమని రెవరెండ్ జయకుమార్ బాబు పేర్కొన్నారు. బుధవారం నాడు ఆళ్లగడ్డ పట్టణం టీబీ రోడ్డు లోని వారి స్వగృహంలో డాక్టర్ సత్యవతమ్మ సంవత్సరిక జ్ఞాపక కూటము కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు ఈ సందర్భంగా రెవరెండ్ జయకుమార్ బాబు ప్రార్థన కూటమిలో పాల్గొని మాట్లాడుతూ ఆళ్లగడ్డ మొట్టమొదటి ఎమ్మెల్యేగా డాక్టర్ ఎం జె శామ్యూల్ చిన్న కోడలుగా డాక్టర్ ఎం జె జయ జయకర్ సతీమణిగా ప్రఖ్యాత డాక్టర్గా ఆళ్లగడ్డ బనగానపల్లె డోన్ ఆదోని పరిసర ప్రాంతాలలో డాక్టర్ గా డిప్యూటీ గైనకాలజిస్ట్ గా విశేష సేవలు డాక్టర్ సత్యవతమ్మ అందించారని డాక్టర్ గా పదవీ విరమణ అయిన తరువాత కూడా ఆళ్లగడ్డ పట్టణంలోని. వారి స్వగృహములోని వైద్యశాలలో దాదాపు 20 సంవత్సరాలనుండి ప్రజలకు వైద్య సేవలు అదించారని తెలిపారు ఆళ్లగడ్డ ప్రాంత పక్కల ప్రజల అందరికి డాక్టర్ సత్యవతమ్మ సూపరిచితులు సంవత్సరిక కూటమికి వచ్చిన బంధువులు ప్రజలు శ్రేయోభిలాషులు వారి సేవలను హస్తవాసి ఎంతో మంచిదని వారు గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సత్యవతమ్మ కుమారులు అనిల్ ,ప్రశాంత్ వారి సతీమణులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో కొత్త విద్యుత్ కనెక్షన్ల జారీలో మార్పులు

తెలంగాణలో విద్యుత్ కొత్త కనెక్షన్ల జారీలో రేపటి నుంచి భారీ మార్పులు చోటు చేసుకోనున్నాయి. రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి ఇందుకోసం కొత్త మార్గదర్శకాలను జారీ చేసింది. గతంలో స్తంభాలు, లైన్స్ కోసం వినియోగదారుల నుంచి దూరాన్ని బట్టి ఒక్కో విధంగా ఫీజు వసూలు చేసేవారు. రేపటి నుంచి ఫిక్స్ ఛార్జీలు ఉండనున్నాయి. గృహ విద్యుత్ కనెక్షన్లకు 1 కిలో వాట్ వరకు రూ.500 వరకు వసూలు చేస్తారు. 1 కిలో వాట్ నుంచి 5 కేవీ వరకు రూ.500 వసూలు చేస్తారు. ఆపై ప్రతి అదనపు కిలో వాట్‌కు రూ.600 చొప్పున వసూలు చేస్తారు. 5 కిలో వాట్ల నుంచి 20 కిలో వాట్ల వరకు రూ.2,900 వసూలు చేస్తారు. అక్కడ్నించి ప్రతి అదనపు కిలో వాట్‌కు రూ.1,500 చొప్పున వసూలు చేస్తారు. 20 కిలో వాట్లు ఆ పైన.. రూ.10,000 వసూలు చేయనున్నారు. వాణిజ్య కనెక్షన్లు అయితే 1 కిలో వాట్ వరకు రూ.1,000 వసూలు చేస్తారు.

# బ్యాంకర్లు వివిధ పథకాల కింద లబ్ధిదారులకు విరివిగా రుణాలను మంజూరు చేయాలి..






**ఆర్థిక అక్షరాస్యతపై బ్యాంకర్లు ప్రజలలో విస్తృత అవగాహన కల్పించేలా కార్యక్రమాల నిర్వహించాలి..**

**చేనేత కార్మికులకు పెండింగ్ లో ఉన్న మార్జిన్ మనీ వెంటనే విడుదల చేయాలి..**

**విద్యార్థులకు విద్యా రుణాలు మంజూరు చేసి జిల్లా అభివృద్ధికి తోడ్పడాలి...**

**ప్రతి మంగళ, బుధవారాల్లో వ్యవసాయ అధికారులు నిర్వహించే పొలం పిలుస్తుంది కార్యక్రమంలో బ్యాంకర్లు విధిగా పాల్గొనాలి...**

**ఎస్ హెచ్ జి మహిళలకు గ్రూప్ లోన్స్ కాకుండా చిరు వ్యాపారాల ఏర్పాటుకు తప్పనిసరిగా వ్యక్తిగత రుణాలు మంజూరు చేయాలి...**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**

భీమవరం చీఫ్ బ్యూరో: ఫిబ్రవరి 4, నంది పత్రిక భీమవరం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశంలో నందు బుధవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా సంప్రదింపుల కమిటీ సమావేశం, జిల్లా స్థాయి సమీక్ష సమావేశం లీడ్ బ్యాంక్, ఆర్బిఐ, నాబార్డ్ ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ బ్యాంకర్లతో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ బ్యాంకర్లు సి సి ఆర్ సి కార్డ్స్, పీఎం స్వనిధి, విద్య, ఎస్ హెచ్ జి, ముద్ర, తదితర రుణాలను జాప్యం లేకుండా లబ్ధిదారులకు మంజూరు చేయాలన్నారు. నేత కార్మికులు 81 మందికి మంజూరు చేయాల్సిన మార్జిన్ మనీని వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వం చేనేత కార్మికుల ప్రయోజనాలపై ప్రత్యేక దృష్టి సారించింది అన్నారు. పట్టణ ప్రాంతంలోని ఎస్ హెచ్ జి మహిళలకు గ్రూపు రుణాలతో పాటు, చిరు వ్యాపారాల స్థాపనకు అవసరమైన వ్యక్తిగత రుణాలను కూడా విరివిగా మంజూరు చేయాలన్నారు. కొన్ని బ్యాంకులు రుణాల లక్ష్యసాధన తక్కువగా ఉండటంతో అసహనం వ్యక్తం చేశారు. రుణాల మంజూరు విషయంలో పదేపదే సమావేశాల్లో చెబుతున్న బ్యాంకర్లు అనుకున్నంత చొరవ చూపడం లేదని, ఇటువంటి పరిస్థి రాబోయే సమావేశంలో కనిపించకూడదు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా ఎంతో చైతన్యవంతమైనదని, చదువుకునేవారిని కూడా ప్రోత్సహించాలని, ఇందుకు అవసరమైన విద్యా రుణాలను మంజూరు చేసి జిల్లా అభివృద్ధికి దోహదపడాలన్నారు. ప్రతి వారం మంగళ, బుధవారాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఉదయం, మధ్యాహ్నం రెండు గ్రామాలు చొప్పున పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని, అలా నాలుగు వారాలకు 16 గ్రామాల్లో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో వ్యవసాయ అధికారులతో పాటు బ్యాంకర్లు కూడా పాల్గొని వ్యవసాయ అనుబంధ రుణాలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. బ్యాంకర్లు ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలను తరచు నిర్వహించి పొదుపు చేయడం, తదితర అంశాలపై ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. 2025 – 26 వార్షిక రుణ ప్రణాళికను అనుసరించి డిసెంబర్ 31 నాటికి స్వల్పకాలిక ప్రొడక్షన్ రుణాలు రూ.6,778.86 కోట్లు (80.53 శాతం), వ్యవసాయ టర్మ్ లోన్స్ రూ.6,476.66 కోట్లు (134.94 శాతం), అగ్రికల్చర్ ఇన్ఫ్రా & అగ్రికల్చర్ యాన్సిలరీ రూ.2,212.9 (120.34) కోట్లు మొత్తం వ్యవసాయ రుణాల లక్ష్యం రూ.15,057 కోట్లకు గాను రూ.15,468.9 కోట్ల రుణాలను మంజూరు చేసి 102.73 శాతం లక్ష్యసాధన జరిగిందన్నారు. అలాగే ఎమ్ఎస్ఎంఇ అడ్వాన్సులు, ఎక్స్ పోర్ట్ రుణాలు కింద రూ.15,468.45 కోట్లు మంజూరు చేసి 71.06 లక్ష సాధన జరిగిందన్నారు. ఎడ్యుకేషన్, హౌసింగ్, తదితర ప్రాధాన్యత రంగాలకు రూ.439.16 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, లక్ష్యసాధన తక్కువగా ఉండటంతో బ్యాంకర్లను సున్నితంగా మందలించారు. ప్రాధాన్నేతర రంగాలకు రూ.29,608 కోట్లు రుణాలు మంజూరు లక్ష్యం గాక రూ.28,939.17 కోట్లు మంజూరు చేసి 97.73 లక్ష్యసాధన చేయడం జరిగిందని తెలిపారు. 2025-26 సంవత్సరాలకు కౌలుదారులకు సిసిఆర్సి కార్డ్స్ జారీ లక్ష్యం 1,05,000 కాగా సెప్టెంబర్ 30 నాటికి 72,237 కార్డులను జారీ చేయడం జరిగిందని తెలిపారు. వీరిలో 25,470 మందిక కౌలుదారులకు రూ.225.17 కోట్లు రుణాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. పశు కిసాన్ క్రెడిట్ కార్డ్ లు జారీ చేసిన వారిలో జనవరి నెలాఖరు నాటికి 2,124 మందికి రూ.7.58 కోట్ల రుణాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. పీఎం విశ్వకర్మ, పీఎం సూర్య ఘర్, అన్ క్లైమడ్ డిపాజిట్స్, పీఎం స్వనిధి, హౌసింగ్, పీఎంఈజీపి తదితర పథకాలు అమలు పై సమీక్షించారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బ్యాంకర్లు లబ్ధిదారులకు రుణాల మంజూరు లక్ష్యసాధనకు కృషి చేయాలి అన్నారు. ఏదైనా సమస్య ఉంటే జిల్లా అధికారులతో మాట్లాడి పరిష్కరించుకోవాలని, రుణాలు మంజూరు మాత్రం వేగవంతం చేయాలని సూచించారు. చివరిగా నాబార్డ్ విడుదల చేసిన పొటెన్షియల్ లింక్డ్ క్రెడిట్ ప్లాన్ 2026-27 ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ ఏ.నాగేంద్ర ప్రసాద్, ఆర్బిఐ లైజాన్ ఆఫీసర్ ఏ.రామకృష్ణ, నాబార్డ్ డీడీఎం సి. నిశాంత్ చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు...



# పది ఫలితాలలో జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలి.

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 4 నంది పత్రిక** భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో బుధవారం నిర్వహించిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో పదవ తరగతి పరీక్షల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలుపై నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్ష ఫలితాలలో జిల్లా రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. పదవ తరగతిలో విద్యార్థులు విజయం సాధిస్తేనే వారికి ఉన్నత భవిష్యత్తు ఉంటుందన్నారు. పాలిటెక్నిక్, ఐటిఐ, నర్సింగ్ తదితర కోర్సులు చేయాలన్న పదవ తరగతిలో తప్పక విజయం సాధించవలసి ఉందన్నారు. 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కచ్చితంగా అమలు చేయాలన్నారు. పాఠశాలలకు విద్యార్థులు సక్రమంగా హాజరయ్యేలా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పాఠశాలలలో విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారు తల్లిదండ్రులు గమనించాలన్నారు. కొంత మంది విద్యార్థులకు పరీక్షలు అంటే భయం ఉంటుందని అటువంటి వారికి మనోధైర్యాన్ని కల్పించి మానసికంగా పరీక్షలు వ్రాసేందుకు సన్నద్ధం చేయాలన్నారు. 10వ తరగతి పరీక్షలు సమీపంలో ఉన్నందున పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో ఇప్పటికీ 60 రోజులు గడిచిపోయాయన్నారు. జిల్లాలోని వివిధ మండలాల్లో పాఠశాలలో విద్యార్థులు ఎంతమంది ఉన్నారు, ఎంతమంది స్కూలుకు వస్తున్నారు, వారిలో ఎంతమంది రైజింగ్ స్టార్స్, షైనింగ్ స్టార్స్ ఉన్నారు, ఎంతమందికి ఎన్ని మార్కులు వస్తున్నాయి అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కలెక్టర్ పరిశీలన చేశారు. జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థుల పాఠశాలలకు హాజరు, సబ్జెక్టుల వారీగా ఏఏ విద్యార్థులు వెనకబడి ఉన్నారు, మండలాల వారి పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్షించారు. సబ్జెక్టుల వారీగా వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేకంగా సమయం కేటాయించి మంచి బోధన అందించాలన్నారు. ఇప్పటివరకు నిర్వహించిన పరీక్షలలో విద్యార్థుల ప్రగతి స్థాయిని సమీక్షించారు. పాఠశాలలలో ఉపాధ్యాయులు, ఇంటి వద్ద తల్లిదండ్రులు, విద్యార్థుల చదువుపై ప్రత్యేక దృష్టి పెడితే నూరు శాతం మంచి ఫలితాలు సాధించవచ్చు అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ



అధికారి ఇ.నారాయణ, డిప్యూటీ విద్యాశాఖ అధికారులు ఎన్.రమేష్, ఎం. మురళి సత్యనారాయణ, జిల్లాలోని మండల విద్యాశాఖ అధికారులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరాలని ఉద్దేశంతోనే ఏకీకృత కుటుంబ సర్వే : జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి



**భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 4 నంది పత్రిక** భీమవరం మున్సిపాలిటీ 37వ వార్డులో బుధవారం స్వర్ణ వార్డు సచివాలయం సిబ్బంది నిర్వహిస్తున్న ఏకీకృత కుటుంబ సర్వేను జిల్లా జాయింట్ కలెక్టర్, టి. రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి క్షేత్రస్థాయిలో ప్రజలు ఇళ్ల వద్దకు వెళ్లి నేరుగా కలుసుకుని మాట్లాడారు. కుటుంబ వివరాలను, ప్రభుత్వ పథకాల లబ్ధి, సమస్యలు, తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. సర్వే నిర్వహణలో పారదర్శకత ఉండేలా ప్రజలతో స్నేహపూర్వకంగా మాట్లాడుతూ వివరాలు సేకరించాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరాలన్న ఉద్దేశంతో ఏకీకృత కుటుంబ సర్వే చేపట్టినట్లు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, అన్నారు. ప్రజలు ఎలాంటి అనుమానాలు లేకుండా సర్వే సిబ్బందికి పూర్తి సమాచారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి కొంతమంది కుటుంబ వివరాలను స్వయంగా అడిగి తెలుసుకుని వారిని ఫోటో తీసి లాగిన్ లో పొందుపరిచారు. ఏకీకృత కుటుంబ సర్వే వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంలో వార్డులో పారిశుధ్యం నిర్వహణ ఎలా జరుగుతుంది, ప్రతిరోజు ఉదయం శానిటేషన్ సిబ్బంది వచ్చి డ్రైన్లు క్లీన్ చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. డ్రైన్ లోనికి చెత్త రాకుండా జల్లెడలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశించారు. ఈ సందర్భంలో మున్సిపల్ కమిషనర్ ఎం.రాంచంద్రారెడ్డి, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ ఏ.రాంబాబు, మున్సిపల్, స్వర్ణ వార్డు సచివాలయం సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## నాటుసారా తయారీ వృత్తి నుండి బయటకు వచ్చిన వారికి 'మార్పు' కార్యక్రమం ద్వారా ప్రత్యామ్నాయ ఉపాధి

### నవోదయం-2లో మార్పు కార్యక్రమంపై అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి



**ఏలూరు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి,4 : నంది పత్రిక** జిల్లాలో నాటుసారా తయారీ నుండి బయటకు వచ్చిన కుటుంబాలకు 'మార్పు' కార్యక్రమం ద్వారా నవోదయం-2 కి 'మార్పు' కార్యక్రమం ద్వారా ప్రత్యామ్నాయ ఉపాధితో జిల్లా యంత్రాంగం అందించిన గౌరవప్రదమైన జీవితంను సద్వినియోగం చేసుకునేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లో బుధవారం నవోదయం-2 లో 'మార్పు' కార్యక్రమం ద్వారా ప్రత్యామ్నాయ ఉపాధి కార్యక్రమాల అమలుపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు జిల్లాను నాటుసారా రహిత జిల్లాగా రూపొందించేందుకు నాటుసారా తయారీదారులను ఆ వృత్తి నుండి బయటకు తీసుకువచ్చి వారికి ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించామన్నారు. "మార్పు" మొదటి దశలో 40 కుటుంబాలకు 31. 40 లక్షల రూపాయలు అందించామని, రెండవ విడతలో 26 కుటుంబాలకు 19 లక్షల రూపాయలు అందించి, కిరాణా, కోళ్ల పెంపకం, గొర్రెల పెంపకం వంటి యూనిట్లు ఏర్పాటుచేయించి వారికి ఆర్థిక భద్రత కల్పించి, వారి కాళ్లపై వారు నిలబడే విధంగా పునరావాస చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లా యంత్రాంగం తీసుకున్న చర్యలు, చేయూతతో జిల్లాలో ఎక్కడా కూడా అక్రమ మద్యం, నాటు సారా తయారీదార్లు వాటి జోలికి వెళ్లకుండా గౌరప్రదమైన జీవితం సాగిస్తున్నారన్నారు. సమస్య మూల కారణాన్ని తొలగించేందుకు, సమస్య మళ్ళీ తలెత్తకుండా ఉండేలా జిల్లా యంత్రాంగం తీసుకుని చర్యలతో సత్ఫలితాలను సాధించామని కలెక్టర్ చెప్పారు. నాటుసారా తయారీ నుండి బయటకు వచ్చిన కుటుంబాలు మళ్లీ నాటుసారా తయారీ చేపడితే వారి రుణాలను రద్దు చేయడంతోపాటు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు నిలిపివేస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రత్యామ్నాయ ఉపాధి పొందిన కుటుంబాలతో తాము మళ్ళీ నాటుసారా తయారీ చేపట్టబోమని, ప్రభుత్వం అందించిన సహకారంతో గౌరవప్రదంగా జీవిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా నాటుసారా తయారీ మానివేసి, ప్రత్యామ్నాయ ఉపాధి పొందేందుకు అంగీకరించిన 26 కుటుంబాలకు 19 లక్షల రూపాయలు రుణాలను జిల్లా కె. వెట్రిసెల్వి, ఏలూరు, చింతలపూడి ఎమ్మెల్యే లు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), సొంగా రోషన్ కుమార్ లు అందించారు. కార్యక్రమంలో ఎక్సయిజ్ శాఖ డిప్యూటీ సూపరింటెండెంట్ బి. శ్రీలత, అసిస్టెంట్ కమిషనర్ ప్రభు కుమార్, ఎక్సయిజ్ సూపరింటెండెంట్ ఆవులయ్య, డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మి, ప్రభృతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యామ్నాయ ఉపాధి పొందిన వారు తాము పొందిన రుణాలతో ఏర్పాటుచేసుకున్న యూనిట్లు ద్వారా అభివృద్ధి సాధించిన వివరాలు , తమ పిల్లలకు విద్య, గౌరవప్రదమైన జీవితం గురించి తెలియజేసారు

## వ్యవసాయ, అనుబంధ శాఖల అభివృద్ధికి అదనపు నిధులు కేటాయించండి

### - ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌తో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు భేటీ



**అమరావతి, చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 4: నంది పత్రిక** 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్ వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో, ముందస్తుగా బడ్జెట్ కూర్పుపై రాష్ట్ర వ్యవసాయ మరియు పశుసంవర్ధక శాఖ మంత్రి శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారు, ఆర్థిక శాఖ మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్ గారితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో రైతన్నలకు బలమైన అండగా నిలిచేలా వ్యవసాయ, అనుబంధ శాఖల అభివృద్ధికి, అలాగే రాష్ట్రంలో పాడి పరిశ్రమను మరింత ప్రోత్సహించే దిశగా వ్యవసాయ మరియు పశుసంవర్ధక శాఖలకు అవసరమైన నిధుల కేటాయింపులపై సుదీర్ఘంగా చర్చించారు. రైతుల ఆదాయం పెంపు, వ్యవసాయ ఉత్పాదకత వృద్ధి, ఆధునిక సాంకేతికత అమలు, పశుసంవర్ధక రంగ విస్తరణ వంటి అంశాలకు బడ్జెట్‌లో ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆర్థిక మంత్రికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వ్యవసాయ, అనుబంధ శాఖల పరిధిలో ముఖ్యమైన కార్యాలయ భవనాలు, మౌలిక వసతుల నిర్మాణం, కొనసాగుతున్న మరియు ప్రతిపాదిత ప్రాజెక్టుల అమలుకు అదనపు నిధులు అవసరమని వివరించారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల కోసం అదనపు బడ్జెట్ కేటాయింపులు చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు కోరారు. ఈ విజ్ఞప్తిపై ఆర్థిక మంత్రి శ్రీ పయ్యావుల కేశవ్ గారు సానుకూలంగా స్పందిస్తూ, రైతు సంక్షేమం, వ్యవసాయ, పశుసంవర్ధక రంగాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యత ఇస్తుందని భరోసా ఇచ్చారు. రాబోయే బడ్జెట్‌లో ఈ రంగాలకు తగిన నిధులు కేటాయించే దిశగా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## కుటుంబ సర్వే ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత కల్పించి, అర్హులైనవారికి ప్రయోజనాలు చేరేలా చేస్తుంది

### జిల్లా ప్రజలందరూ సర్వే ని పూర్తి చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 4 నంది పత్రిక** భీమవరం పట్టణం 37వ వార్డు రజికపేటలో స్వర్ణ వార్డ్ సిబ్బంది నిర్వహిస్తున్న ఏకీకృత కుటుంబ సర్వేను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఒక రోజులో ఎన్ని చేయగలుగుతున్నారు, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని సిబ్బంది ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ ఒక కుటుంబానికి సంబంధించిన ఏకీకృత కుటుంబ సర్వే డేటాను యాప్ లో స్వయంగా ఫోటోతో సహా, అప్లోడ్ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఏకీకృత కుటుంబ సర్వే అంటే రాష్ట్రవ్యాప్తంగా ప్రతి కుటుంబం యొక్క ఆర్థిక, సామాజిక, విద్యా, ఉద్యోగ వివరాలను సేకరించే కార్యక్రమం అన్నారు. తద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత కల్పించి, అర్హులైనవారికి ప్రయోజనాలు చేరేలా చేయడం జరుగుతుందన్నారు. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయం సిబ్బంది ఇంటింటికీ వచ్చి ఆధార్ ఆధారంగా 38 రకాల వివరాలు సేకరిస్తారని , ఇందుకు ప్రజలు సహకరించాలన్నారు. వీటిలో పేరు, పుట్టిన తేదీ, మొబైల్, నివాస కాలం, విద్యార్హత వంటి వ్యక్తిగత వివరాలు, ఉద్యోగ & ఆదాయం వివరాలు, ఇల్లు స్థితి, గృహోపకరణాలు వివరాలను సేకరించడం జరుగుతుందన్నారు. ఒకవేళ సచివాలయ సిబ్బంది రాకపోతే స్థానిక అధికారులను సంప్రదించండి. అధికారిక యాప్ ద్వారా నమోదు చేయించుకోవాలని సూచించారు. అర్హులైనవారికి పథకాలు సులభంగా చేరేలా డేటా నవీకరణ జరుగుతుందని రేషన్ కార్డు లేదా సాంకేతిక సమస్యల వల్ల లభించని పథకాలు ఇకపై అందుతాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంలో భీమవరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, సహాయ కమిషనర్ ఎ.రాంబాబు, మేనేజర్ నాగేశ్వరరావు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, సచివాలయ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ఎన్‌హెచ్‌ఆర్‌సీని ఆశ్రయించిన వైసీపీ

ఆంధ్రప్రదేశ్‌లో తమ పార్టీ నేతల ఇళ్లపై జరిగిన దాడులు, ఒక దళిత కార్యకర్త హత్య ఘటనలపై వైసీపీ జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సీ)ని ఆశ్రయించింది. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా విఫలమయ్యాయని, మానవ హక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ సమగ్ర విచారణ జరపాలని కోరింది. బుధవారం నాడు ఢిల్లీలో వైసీపీ బృందం ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఛైర్‌పర్సన్ జస్టిస్ వి. రామసుబ్రమణియన్‌ను కలిసి ఫిర్యాదు అందజేసింది. మాజీ మంత్రులు అంబటి రాంబాబు, జోగి రమేశ్ ఇళ్లపై జరిగిన దాడులతో పాటు, దళిత కార్యకర్త హత్యకు సంబంధించిన వివరాలను కమిషన్‌కు సమర్పించింది.

## ఏకీకృత కుటుంబ సర్వేలో పాల్గొనడం ద్వారా అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలను పొందవచ్చు

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.



**భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 4 నంది పత్రిక** భీమవరం మండలం చినఅమిరం 1వ సచివాలయం వద్ద బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామంలో సర్వే ఏ విధంగా జరుగుచున్నది క్షేత్రస్థాయిలో పరిశీలించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గ్రామంలో ఉదయగిరి నాగసత్యవాణి లబ్ధిదారుని ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కరెంట్ బిల్లు, గ్యాస్ బుక్ తదితర వివరాలను స్వయంగా మొబైల్ అప్లికేషన్ యాప్ లో అప్లోడ్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేలో ఏమైనా సమస్యలు ఉంటే ఎంపీడీవోకు తెలియజేయాలన్నారు. సర్వేలో అన్ని వివరాలు సక్రమంగా నమోదు చేసి సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధించిన సిబ్బందిని ఆదేశించారు. సర్వే పూర్తి చేసుకోవడం ద్వారా అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలను పొందవచ్చని, ప్రతి ఒక్కరు సర్వేను పూర్తి చేసుకోవాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ రాజా నాగేశ్వరరావు, వెల్ఫేర్ అసిస్టెంట్ రాము, తదితర సిబ్బంది ఉన్నారు.

## పరిశ్రమలను ప్రమాదరహితంగా నిర్వహించేందుకు నిబంధనల మేరకు మాక్ డ్రిల్స్ నిర్వహించి కార్మికులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలి ..

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి




**భీమవరం చీప్ బ్యూరో ఫిబ్రవరి 4 నంది పత్రిక** జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన జిల్లా క్రైసిస్ గ్రూప్ సమావేశంను గ్రూప్ సభ్యులు, పరిశ్రమల ప్రతినిధులులతో గూగుల్ మీట్ ద్వారా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో ప్రమాదకర కెమికల్స్ కలిగిన పరిశ్రమలు మూడు ఉన్నాయని వాటిలో తణుకు ది ఆంధ్ర షుగర్స్ లిమిటెడ్, తణుకు జయలక్ష్మి ఫెర్టిలైజర్స్ నిర్వహణలో ఉన్నాయని, భీమవరం డెల్టా పేపర్ మిల్స్ లిమిటెడ్ మూసి వేయబడిందన్నారు. అలాగే 34 పరిశ్రమలు సాధారణ ప్రమాదాన్ని కలిగి ఉన్నాయని తెలిపారు. వీటిలో అమోనియం కెమికల్స్ ఫ్యాక్టరీ ప్రాంతం నుండి 1.5 కిలోమీటర్ల పరిధి దాటి విస్తరిస్తే జిల్లా యంత్రాంగం సంబంధిత అధికారులైన వైద్య ఆరోగ్యశాఖ, అగ్నిమాపక శాఖ, రెవిన్యూ, పోలీస్ తదితర వర్గాలను వినియోగించి ప్రమాదాన్ని నిరోధించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పరిశ్రమల ద్వారా ఏ విధమైన ప్రమాదాలు సంభవించలేదని, భవిష్యత్తులో కూడా పరిశ్రమల నిర్వహణ నిబంధనలను కచ్చితంగా పాటించి ప్రమాద రహిత జిల్లాగా ఉండేలా అధికారులు కృషి చేయాలి అన్నారు. జిల్లాలో ఉన్న 54 ప్రమాదకర పరిశ్రమలు ఆన్ సైట్ ఎమర్జెన్సీ ప్లాన్ ను సమర్పించాల్సి ఉందని, వీటిలో 49 పరిశ్రమలు ఆన్ సైట్ ఎమర్జెన్సీ ప్లాన్ ను సమర్పించడం జరిగిందన్నారు. మిగతా ఐదు పరిశ్రమలు పనిచేయడం లేదన్నారు. తనిఖీల్లో 43 పరిశ్రమల్లో గుర్తించిన లోపాలను సంబంధిత యాజమాన్యాలకు తెలియజేయడం జరిగిందన్నారు, వాటిలో 28 ఫ్యాక్టరీల యజమాన్యం లోపాలను సరిచేసి నివేదికను అందజేయడం జరిగిందని తెలిపారు. మిగిలిన పరిశ్రమలు వెంటనే నివేదికలు అందజేయాలని ఆదేశించారు. ప్రమాదకరమైన పరిశ్రమల్లో మాక్ డ్రిల్ ను నిర్వహించి కార్మికులకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఫ్యాక్టరీలలో ప్రమాదాలను నివారించేందుకు అనుగుణంగా ప్రణాళికలను సిద్ధం చేసేలా డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, భీమవరం ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారులతో ఒక కమిటీని నియమించడం జరిగిందన్నారు. భారీ ప్రమాదాలు జరిగిన సందర్భంలో ఎదుర్కొనేందుకు పరిశ్రమల చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలలో ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ ఆర్ డి ఎఫ్ బృందాలు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే పరిశ్రమల లోపల రక్షణ చర్యల ప్రణాళిక తో పాటు, పరిశ్రమల పరిసర ప్రాంతాల్లో తీసుకోవలసిన రక్షణ చర్యల ప్రణాళికను కూడా సిద్ధం చేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జూమ్ కాన్ఫరెన్స్ లో విజయవాడ నుండి డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె.శ్రీనివాసరావు పాల్గొనగా, జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, భీమవరం ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ జి.స్వాతి పాల్గొన్నారు.

## ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరాలని ఉద్దేశంతోనే ఏకీకృత కుటుంబ సర్వే చేపట్టినట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు



**భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 4 నంది పత్రిక** భీమవరం మున్సిపాలిటీ 37వ వార్డులో బుధవారం స్వర్ణ వార్డు సచివాలయం సిబ్బంది నిర్వహిస్తున్న ఏకీకృత కుటుంబ సర్వేను జిల్లా జాయింట్ కలెక్టర్, టి. రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి క్షేత్రస్థాయిలో ప్రజలు ఇళ్ల వద్దకు వెళ్లి నేరుగా కలుసుకుని మాట్లాడారు. కుటుంబ వివరాలను, ప్రభుత్వ పథకాల లబ్ధి, సమస్యలు, తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. సర్వే నిర్వహణలో పారదర్శకత ఉండేలా ప్రజలతో స్నేహపూర్వకంగా మాట్లాడుతూ వివరాలు సేకరించాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరాలన్న ఉద్దేశంతో ఏకీకృత కుటుంబ సర్వే చేపట్టినట్లు జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, అన్నారు. ప్రజలు ఎలాంటి అనుమానాలు లేకుండా సర్వే సిబ్బందికి పూర్తి సమాచారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి కొంతమంది కుటుంబ వివరాలను స్వయంగా అడిగి తెలుసుకుని వారిని ఫోటో తీసి లాగిన్ లో పొందుపరిచారు. ఏకీకృత కుటుంబ సర్వే వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంలో వార్డులో పారిశుధ్యం నిర్వహణ ఎలా జరుగుతుంది, ప్రతిరోజు ఉదయం శానిటేషన్ సిబ్బంది వచ్చి డ్రైన్లు క్లీన్ చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. డ్రైన్ లోనికి చెత్త రాకుండా జల్లెడలు ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్ ఆదేశించారు.ఈ సందర్భంలో మున్సిపల్ కమిషనర్ ఎం.రాంచంద్రారెడ్డి, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ ఏ.రాంబాబు, మున్సిపల్, స్వర్ణ వార్డు సచివాలయం సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## యాగంటిలో మరుగుదొడ్ల నిర్వహణకు వేలం



**బనగానపల్లె ఫిబ్రవరి 4నందిపత్రిక** మండలంలోని యాగంటిలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానము నందు బుధవారం మరుగు దొడ్ల నిర్వహణ బహిరంగ వేలం పాట నిర్వహించారు. పర్యవేక్షణ అధికారి హరి చంద్రారెడ్డి కార్య నిర్వహణ అధికారి డి పాండురంగారెడ్డి చైర్మన్ బండి మౌళీశ్వర రెడ్డి ల సమక్షంలో బహిరంగ వేలంపాట నిర్వహించారు. వేలంపాటలో మరుగుదొడ్ల నిర్వహణ లైసెన్సు హక్కు కొరకు కటికవానికుంట గ్రామంనకు చెందిన కే ఎర్రన్న రు 1405000 లకు హక్కులు దక్కించుకున్నారు. 01-03-2026 నుండి 10-03- 2027 వరకు హక్కులు కలిగి వుంటాయని ఈఓ పాండు రంగా రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆలయ అర్చకులు మహేష్ శర్మ రామశేఖర్ శ్రీరాములు సురేష్ గోపి సిబ్బంది రమేష్ బాబు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మహానందీశ్వర స్వామివారి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు తరలిరండి ఈవో శ్రీనివాస్ రెడ్డి








## ఈనెల 13వ తేదీ నుంచి 18 వ తేదీ వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

## భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ఏర్పాట్లు

## భక్తులకు క్యూలైన్లలో తాగునీరు,మజ్జిగ పంపిణీ

**మహానంది ఫిబ్రవరి 04 (నంది పత్రిక):-** మహానంది పుణ్యక్షేత్రంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఈవో ఎన్.శ్రీనివాస రెడ్డి తెలిపారు.బుధవారం దేవస్థానం కార్యాలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాల ఆహ్వాన,గోడ పత్రికలను విడుదల చేశారు.అనంతరం విలేకరుల సమావేశంలో ఈవో మాట్లాడుతూ.. ఈనెల 11వ తేదీన శ్రీ కామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వర స్వామి వారు నంద్యాలలో ఉన్న బ్రహ్మనందీశ్వర స్వామి అమ్మవార్లను ఉత్సవాలకు ఆహ్వానించేందుకు వెలుతారన్నారు. 12న తిరిగి మహానందికి చేరుకుంటారన్నారు. 13వ తేదీన సాయంత్రం 6 గంటలకు యాగశాల ప్రవేశం, సకల దేవతల ఆహ్వానం కోసం ద్వజారోహణం , మయూర వాహనం పై గ్రామోత్సవం ఉంటుందన్నారు.14న ఉదయం సూర్యప్రభ వాహనం, సాయంత్రం సింహ వాహనంపై గ్రామోత్సవం ఉంటుందన్నారు. 15న మహాశివరాత్రి జాగరణ సందర్భంగా రాత్రి 10:00 నుంచి లింగోద్భావ కాలంలో మహా రుద్రాభిషేకం, తెల్లవారుజామున 3 గంటలకు స్వామి అమ్మవార్లకు కళ్యాణ మహోత్సవం ఘనంగా నిర్వహిస్తామన్నారు. 16న ఉదయం నుంచి దీక్ష హోమాలు రాత్రి పుష్ప పల్లకి సేవ, 17న మధ్యాహ్నం 3గంటల నుంచి వైభవంగా రథోత్సవం జరుగుతుందన్నారు. 18న ధ్వజ అవరోహణం, శివ దీక్ష విరమణ, మహా పూర్ణాహుతి, రాత్రి తెప్పోత్సవం వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.భక్తులకు క్యూలైన్లలో తాగునీరు, మజ్జిగ పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మహాశివరాత్రి పర్వదినం రోజు లింగోద్భవం సమయంలో స్వామివారి రూ.100 టికెట్ తో నిరంతర దర్శనం ఉంటుందన్నారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో మధు,పర్యవేక్షకులు శశిధర రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగమల్లయ్య,వేదపండితులు రవిశంకర్ అవధాని,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ముడి పొగాకు ఉత్పత్తులపై సున్నా ఎక్సైజ్ సుంకం హర్షణీయం

## - పొగాకు రైతులకు, చిరు వ్యాపారులకు పెద్ద ఊరట

## - మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 4: నంది పత్రిక** బ్రాండ్ లేని ముడి పొగాకు ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకాన్ని సున్నా శాతానికి తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన గెజిట్ నిర్ణయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వాగతిస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని పొగాకు రైతులు, చిరువ్యాపారులకు ప్రత్యక్షంగా లాభం చేకూరుస్తుందని పేర్కొన్నారు. పొగాకు నూ కోడ్ 2401 కిందకు వచ్చే, రీటైల్ విక్రయాల కోసం ప్యాక్ చేయని అన్ బ్రాండెడ్ ముడి పొగాకుపై ఇకపై ఎలాంటి ఎక్సైజ్ డ్యూటీ వర్తించదని తెలిపారు. గతంలో అస్పష్టమైన నిబంధనల వల్ల రైతులు, వ్యాపారులు ఎదుర్కొన్న ఇబ్బందులు ఈ గెజిట్తో తొలగిపోతాయని చెప్పారు. అయితే బ్రాండెడ్గా ప్యాక్ చేసిన పొగాకు ఉత్పత్తులపై 18 శాతం ఎక్సైజ్ సుంకం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో పన్నుల విషయంలో స్పష్టత, పారదర్శకత పెరుగుతాయని, రైతులకు మెరుగైన ధర లభించే అవకాశం ఉందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఈ మార్పులతో ముడి పొగాకు సరఫరా వ్యవస్థకు ఉపశమనం లభిస్తుందని, ప్రభుత్వ ఆదాయానికి ఎలాంటి భంగం కలగదని మంత్రి స్పష్టం చేశారు. గతంలో ప్యాకింగ్, రీటైల్ విక్రయాలపై పన్ను వర్తింపుపై ఉన్న సందేహాలు ప్రస్తుత గెజిట్తో పూర్తిగా తొలగిపోయాయని మంత్రి తెలిపారు. బల్క్ ముడి పొగాకుపై ఎలాంటి పన్ను లేకపోవడం వల్ల రైతులకు నేరుగా లాభం చేకూరుతుందని, మెరుగైన ధర లభించే అవకాశం ఉందన్నారు. అలాగే బ్రాండెడ్ ఉత్పత్తుల పేరుతో జరిగే దుర్వినియోగానికి ఈ కొత్త మార్గదర్శకాలు అడ్డుకట్ట వేస్తాయని మంత్రి పేర్కొన్నారు.

# బయో మైనింగ్ త్వరితగతిన పూర్తి చేయాలి







## స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్

## ఏప్రిల్‌లో డబ్లూఈపి నిర్మాణం మొదలవ్వాలి

**కర్నూలు నంది పత్రిక....** కర్నూలు శివారులోని గార్గేయపురం డంప్‌యార్డులో బయో మైనింగ్ ప్రక్రియను మార్చి చివరి నాటికి ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేయాలని రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ సంబంధిత గుత్తేదారులను ఆదేశించారు. బుధవారం ఆయన నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్‌తో కలిసి గార్గేయపురం డంప్‌యార్డులో వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయనున్న ప్రదేశంలో జరుగుతున్న బయో మైనింగ్ పనులను పరిశీలించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ అతిథి గృహంలో మున్సిపల్, ప్రజారోగ్య, జెడ్పీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. గార్గేయపురం డంప్‌యార్డులో ఎంఆర్ఎఫ్ (మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ) నిర్మాణానికి సంబంధించిన ఒప్పంద ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. జోహరపురం డంప్‌యార్డులో బయో మైనింగ్ పనులను కూడా వేగవంతం చేయాలని సూచించారు. నగరంలోని ప్రైవేట్ సెప్టిక్ ట్యాంకుల వివరాలను తప్పనిసరిగా మున్సిపల్ కార్యాలయంలో నమోదు చేసుకొని, వాహనాలకు జీపీఎస్ పరికరాలు అమర్చాలని, సెప్టిక్ ట్యాంకుల నుంచి సేకరించే మలిన అవశేషాలను మురుగు శుద్ధి కేంద్రం ద్వారానే శుద్ధి చేయాలని స్పష్టం చేశారు. 'నమస్తే' కార్యక్రమం ద్వారా చెత్త సేకరణలో నిమగ్నమైన వ్యర్థ సేకరించేవారిని గుర్తించి, వారికి ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఐఈసి కార్యకలాపాలు, నిర్మాణ–కూల్చివేత వ్యర్థాల నిర్వహణ విధానాల అమలుపై పట్టాభి ఆరా తీశారు.ఈ సందర్భంగా పట్టాభి మాట్లాడుతూ.. ఉమ్మడి కర్నూలు జిల్లాతో పాటు అనంతపురం జిల్లాల్లో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను శాస్త్రీయంగా వినియోగించి విద్యుత్ ఉత్పత్తి చేయడానికి వ్యర్థాల నుంచి విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ప్రజా–ప్రైవేటు భాగస్వామ్య పద్ధతిలో సుమారు రూ.300 కోట్ల వ్యయంతో రెండేళ్లలో నిర్మించనున్నట్లు తెలిపారు. దీని ద్వారా చెత్త నిల్వలు తగ్గడంతో పాటు పర్యావరణ కాలుష్యం నియంత్రణ, స్వచ్ఛమైన శక్తి ఉత్పత్తి, స్థానిక ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ కేంద్రం ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని సిద్ధం చేయడానికి గార్గేయపురం డంప్‌యార్డులో బయో మైనింగ్ ప్రక్రియను మార్చి చివరి నాటికి పూర్తి చేస్తామన్నారు. ప్రతిరోజూ సుమారు 100 టన్నుల చెత్తలో ప్లాస్టిక్, కాగితం, లోహం, గాజు వంటి పునర్వినియోగ పదార్థాలను వేరు చేసి మళ్లీ వినియోగానికి పంపే పదార్థాల పునర్వినియోగ వేర్పాటు కేంద్రాన్ని (ఎంఆర్ఎఫ్) ఆరు నెలల్లో పూర్తి చేస్తామని తెలిపారు. దీని వల్ల చెత్త పరిమాణం గణనీయంగా తగ్గి, వనరుల సంరక్షణతో పాటు నగర పరిశుభ్రత మెరుగుపడుతుందని అన్నారు.కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ నార్సపు రెడ్డి, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య ఈఈ గుర్రప్ప యాదవ్, కార్యదర్శి నాగరాజు, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, డీఈఈలు పవన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ చదువుకుంటేనే సామాజికంగా, ఆర్థికంగా వారి యొక్క కుటుంబాలు అభివృద్ధి చెందుతాయి.

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం (కాళ్ళ) చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 4 నంది పత్రిక** కాళ్ల మండలం పెద్దఅమిరం సచివాలయం నందు నిర్వహిస్తున్న ఉల్లాస్ అక్షరాంధ్ర అక్షరాస్యతా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా సందర్శించారు. విద్యను అభ్యసిస్తున్న మహిళలతో సమావేశమై రోజు వస్తున్నారా, ఇప్పటివరకు ఎంతవరకు నేర్చుకున్నారు, చదువుకోవడం ఆనందంగా ఉందా, మీకు చదువు వస్తుందని ధైర్యం కదిలిందా ఇలా పలు ప్రశ్నలను అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. వారు నేర్చుకున్నవి స్వయంగా వారితో చదివించారు. వారు రాసినవి సరిదిద్దారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉల్లాస్ అక్షరాంధ్ర అక్షరాస్యతా కార్యక్రమాన్ని చదువు రాని వారి కోసం ఏర్పాటు చేసిందని, వారి దిన చర్యలు ముగించుకున్న తర్వాత రాత్రి వేళల్లో చదువుకోడానికి అవకాశం కల్పించిందన్నారు. దీనికోసం ప్రత్యేకంగా రూపొందించిన పుస్తకాలను కూడా అభ్యాసకులకు అందించడం జరుగుతుందని, దీని ద్వారా రాయడం, రాయడం చాలా సులువుగా వస్తాయన్నారు. ఒక్క వారం రోజుల్లోనే కొన్ని మాటలు చదవడం, రాయడం కూడా వస్తుందని, అందించిన టెస్ట్ బుక్స్ పూర్తయ్యే వరకు నేర్చుకుంటే సొంతంగా చదవడం, వ్రాయడం, ఇంట్లో ఉన్న పిల్లలకు కూడా మీ ద్వారా చదివించడానికి వీలవుతుందన్నారు. సంతకం నేర్చిన మహిళ ఆర్థికంగా ప్రగతి సాధిస్తుందని, కుటుంబ వ్యవహారాలను కూడా చక్కదిద్దుకోగలుగుతారని ఈ సందర్భంగా తెలిపారు. జిల్లాలోని డ్వాక్రా, మెప్మా గ్రూపు సభ్యుల, గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలు అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా అక్షరాస్యతలు కావాలన్నారు. ప్రత్యేకంగా ఈ కార్యక్రమం వారికే చెందింది కాదని చదువురాని ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. ఆన్లైన్ పాఠాలు బోధించడానికి స్థానిక పంచాయతీ కార్యదర్శిని టీవీ ఏర్పాటు చేయమని ఆదేశించారు. అందరూ క్రమం తప్పకుండా వచ్చి చదువు నేర్చుకోవాలని అభ్యాసకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వయోజన విద్యా జిల్లా నోడల్ అధికారి కే.వి.వి సత్యనారాయణ, డిఆర్డిఏ ఏపిఎం శ్రీనివాస్, సీసీలు, డ్వామా సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ పాల్గొన్నారు.

# రైతన్నలకు కూటమీ ప్రభుత్వం లో పెద్దపీట








## - పట్టాదారు పాస్ బుక్కు పంపిణి

## - ఎమ్మెల్యే గిత్త జయసూర్య

**కొత్తపల్లి – నంది పత్రిక :** రైతన్నలకు కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేసిందని ఎమ్మెల్యే గిత్త జయ సూర్య అన్నారు మండలంలోని శివపురం గ్రామంలో టిడిపి మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్, సర్పంచ్ చంద్రశేఖర యాదవ్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి మనభూమి మన హక్కు కార్యక్రమంలో నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య పాల్గొని శివపురం గ్రామలోని 445 మంది రైతులకి రాజముద్రతో పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులందరూ సంతోషంగా ఉండాలని సదుద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత ప్రభుత్వం ఏవైతే తప్పులు చేసిందో వాటిని తొలగించి రాజముద్రతో ఉన్న పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని తెలిపారు తప్పులుంటే రికార్డులు ప్రకారం సరిచేసి అందిస్తామన్నారు అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా గువ్వలకుంట్ల గ్రామానికి చెందిన, (1) మల్లెల పుల్లమ్మకు 117252,(2) ఎదురుపాడు గ్రామానికి చెందిన, బోయ శేషమ్మ 68818,(3) శివపురానికి గ్రామానికి చెందిన, రహీంబి 47617(4)సింగరాజు పల్లె గ్రామానికి చెందిన, చంద్ర కళావతమ్మకి 65000 రూపాయలు మంజూరైన చెక్కును లబ్ధిదారులకు మండల కూటమి నాయకులతో కలసి అందజేసారు

ఈ కార్యక్రమంలో తహసిల్దారు ఉమారాణి, జడ్పిటిసి సోమల సుధాకర్ రెడ్డి, టిడిపి క్లస్టర్ ఇంచార్జి నారపరెడ్డి, మాజీ మండలం కన్వీనర్ వెంకట్ రెడ్డి, సొసైటీ చైర్మన్ నాగేశ్వరావు యాదవ్, గుమ్మడ పురం సర్పంచ్ విజయ్ కుమార్, నాయకులు జానకి రాముడు, నారాయణ, ఆర్ ఎం పి రాము,చంటి, మన్సుర్, శివారెడ్డి, కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు పాల్గొనడం జరిగినది.





# క్యాన్సర్ పై విజయం స్క్రీనింగ్ తో సాధ్యం

## క్యాన్సర్ పై అవగాహన

**కోవెలకుంట్ల ఫిబ్రవరి4నందిపత్రిక** కోవెలకుంట్ల మండలంలోని భీమునిపాడు గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో భీమునిపాడు గ్రామం లో గల ఆయుష్ మన ఆరోగ్య మందిర్ సిబ్బంది కె.వేంకట భార్గవ్ (సి హెచ్ ఓ) బి నారాయణమ్మ( ఎం ఎఫ్ ఎస్ హెచ్ ఫిమేల్), ఆశ కార్యకర్తలులో కలిసి బుధవారం క్యాన్సర్ అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమం లో పాఠశాల హెడ్మాస్టర్ శివకుమార్ రాజు మరియు ఉపాధ్యాయులు ముందుగా క్యాన్సర్ పై విజయం స్క్రీనింగ్ తో సాధ్యం అంటూ కమ్యూనిటి హెల్త్ ఆఫీసర్ కె.వెంకటభార్గవ్ విద్యార్థుల కు ముందస్తు పరీక్ష క్యాన్సర్ నుండి ఎలారక్షించుకొవాలో అహగాహన కల్పించారు అనంతరం వారు మాట్లాడుతు ఆరోగ్య కరమైన ఆహారం తీసుకోండి మందుల అవసరం తగ్గించుకోండి ఆహరమే ఔషదం వంటగదియే ఔషదశాల ఆరోగ్య కరమైన జీవనశైలి క్యాన్సర్ రహిత జీవితానికి రహదారి వారు అన్నారు



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com